PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి :44 సంచిక : 193 | విజయవాడ, శుక్రవారం 14 ఫిబ్రవరి 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Friday 14 February 2025 | Rs

డబ్ల్యుపిఎల్‌కు వేళాయే..

- గుజరాత్ × బెంగళూరు మ్యాచ్‌తో ప్రారంభం
- ఆశా శోభన, పూజ వస్త్రాకర్ దూరం
- రాత్రి 7.30గం॥ల నుంచి

8

మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన

- కేంద్ర హోం శాఖ నోటిఫికేషన్ జారీ

న్యూఢిల్లీ : మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధిస్తున్నట్లు కేంద్రప్రభుత్వం గురువారం ప్రకటించింది. మణిపూర్ అసెంబ్లీని సస్పెండ్ చేస్తున్నట్లు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా ఆ రాష్ట్రంలో ప్రభుత్వ పాలన సాగే పరిస్థితులు కనిపించడం లేదని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అభిప్రాయపడ్డారని ఆ నోటిఫికేషన్ పేర్కొంది. అందువల్ల రాజ్యాంగంలోని 356వ అధికరణ కింద సంక్రమించిన అధికారాలు, అలాగే తనకు గల ఇతర అన్ని అధికారాలను వినియోగించుకుంటూ మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన అన్ని విధులను, గవర్నర్‌కు గల అధికారాలను అన్నింటినీ రాష్ట్రపతి స్వీకరిస్తున్నట్లు ఆ నోటిఫికేషన్ పేర్కొంది.

ఇరిగేషన్ శాఖపై మంత్రి నిమ్మల రామానాయుడుతో సమీక్షిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

పంట కాలువల నిర్వహణ ప్రయివేటుకు!

పోలవరం బనకచర్ల కార్పొరేషన్ • జలవనరుల సమీక్షలో సిఎం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో పంట కాలువల నిర్వహణను ప్రైవేటు సంస్థలకు అప్పగించే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది. జలవనరుల శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గురువారం రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఈ విషయం ముఖ్యమంత్రే ప్రస్తావించారు. పంట కాలువలను సక్రమంగా నిర్వహించడం కోసం, నీటి విడుదలలో అవసరమైన నియంత్రణను పాటించడం కోసం ప్రైవేటుకు కాలువలను అప్పగించే అంశాన్ని పరిశీలించాలని నిర్ణయించినట్లు తెలిసింది. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోలవరం - బనకచర్ల లింకు ప్రాజెక్టు కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సిఎం ఆదేశించారు.. కీలకమైన బనకచర్ల ప్రాజెక్టుకు కార్పొరేషన్ ఏర్పాటుపై అధికారులు నివేదిక సిద్ధం చేయాలని ఆదేశించారు. డిపిఆర్‌ను సమర్పించడంతోపాటు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం ద్వారానే కేంద్రం నుండి నిధులు రాబట్టుకునేందుకు అవకాశం ఉంటుందని, ఆ నిధులను ఎలా తీసుకోవాలనే అంశంపై పలు ఆలోచనలు ఉన్నట్లు సిఎం తెలిపారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో లక్ష్యం మేరకు పనులు జరగాల్సిందేనని, అనుమతులు ఉన్న ప్రాజెక్టుల్లో జాప్యాన్ని సహించేది లేదని అధికారులను ఆదేశించారు. పోలవరం ప్రాజెక్టులో రోజువారీ పనిపై లక్ష్యాలు పెట్టుకుని, వాటిని సాధించామా లేదా అన్నది చూసుకోవాలని అన్నారు. పని జరగకపోతే అధికారులు, కాంట్రాక్టర్లు ఇద్దరూ బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. డయాఫ్రం వాల్ 1,379 మీటర్లు నిర్మించాల్సి ఉండగా ప్రస్తుతం 35 మీటర్లు పూర్తి చేసినట్లు తెలిపారు. 2027 జూన్ నాటికి ప్రాజెక్టు పనులు పూర్తికాకపోతే డిసెంబర్ నాటికన్నా పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. ఎడమకాలువ ద్వారా విశాఖకు నీరు తీసుకెళ్లే ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పనులు కూడా పూర్తి చేయాలని పేర్కొన్నారు. చింతలపూడి ప్రాజెక్టుపై కోర్టు కేసులు పరిష్కరించి పనులుగాడిలో పెట్టాలని తెలిపారు. వెలిగొండ ప్రాజెక్టులో జాప్యంపై సిఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. 25 ఏళ్ల క్రితం అనుకున్న ప్రాజెక్టు ఇప్పటికీ పూర్తికాకపోవడం బాధాకరమని అన్నారు. త్వరలో ప్రాజెక్టును పరిశీలిస్తానని చెప్పారు.. రిజర్వాయర్లలో నీటి నిల్వతోపాటు భూగర్భ జలాలు పెంపునకు అన్ని విభాగాలు కలిసి పనిచేయాల్సి ఉందని తెలిపారు. దీనికోసం పంచాయతీరాజ్, ఫారెస్టు, ఇరిగేషన్, వ్యవసాయచ మున్సిపల్ శాఖ మంత్రులతో కమిటీ ఏర్పాటు చేస్తామని తెలిపారు. గ్రౌండ్‌వాటర్, పచ్చదనం పెంపుపై కమిటీ కసరత్తుచేసి సూచనలు చేస్తుందని పేర్కొన్నారు. సమీక్షలో మంత్రి నిమ్మల రామానాయుడు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

వక్ఫ్ బిల్లు ఏకపక్షం

ఇప్పుడు వక్ఫ్.. తదుపరి గురుద్వార, చర్చిలు, ఆలయాల ఆస్తులు టార్గెట్
కేంద్రం తీరుపై ప్రతిపక్షాల ఆగ్రహం • నిరసనల మధ్యే జెపిసి నివేదికకు ఆమోదం
రాజ్యసభలో విపక్షాల వాకౌట్

ఇప్పుడు వక్ఫ్ ఆస్తులను లాక్కుంటున్నారని, ఆ తరువాత గురుద్వారాలు, చర్చిలు, ఆలయాల ఆస్తులను లాక్కుని తమ మిత్రులకు కట్టబెడతారని ప్రతిపక్షాలు కేంద్రప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశాయి. ప్రతిపక్ష సభ్యుల ఆందోళనల మధ్యే వక్ఫ్ సవరణ బిల్లుపై నివేదికకు పార్లమెంట్ ఉభయ సభల్లో ఆమోదం లభించింది. మూజువాణి ఓటుతో స్పీకర్ ఆమోదించారు. అది జెపిసి నివేదిక కాదని, బిజెపి, దాని మిత్రపక్షాల నివేదిక అని ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. లోక్‌సభను స్పీకర్ ఓం బిర్లా గురువారం ప్రారంభిస్తూ ప్రశ్నోత్తరాలు నిర్వహించేందుకు ప్రయత్నించారు. వక్ఫ్ బిల్లుపై జెపిసి నివేదికను జాబితా చేయడంపై ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి. సభలో తీవ్ర గందరగోళం నెలకొనడంతో సభను మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన సభలో ప్రతిపక్షాల ఆందోళనల మధ్యే, 'వక్ఫ్ సవరణ బిల్లు-2024'పై సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జెపిసి)

'వక్ఫ్ సవరణ బిల్లు'పై జెపిసి నివేదికకు వ్యతిరేకంగా స్పీకర్ పోడియం వద్ద ఆందోళన చేస్తున్న ప్రతిపక్ష సభ్యులు

రూపొందించిన నివేదికను జెపిసి ఛైర్మన్ జగదంబికా పాల్ ప్రవేశపెట్టారు. దీంతో ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి. తమ అసమ్మతిని నివేదికలో జత చేయలేదని, ప్రతిపక్ష సభ్యుల సూచనలేవీ నివేదికలో పేర్కొనకుండా, బిజెపి దాని మిత్రపక్షాల సూచనలే నివేదికలో పొందుపరిచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అది వాస్తవమైన నివేదిక కాదని, బిజెపి, దాని మిత్రపక్షాల నివేదిక అవుతుందని విమర్శించారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా జోక్యం చేసుకుని ప్రతిపక్ష సభ్యుల అసమ్మతి నోట్లను నివేదికకు జత చేయడంపై తమ పార్టీకి అభ్యంతరం లేదని ప్రకటించారు. దీంతో స్పీకర్ ఓం బిర్లా ప్రతిపక్ష సభ్యులిచ్చిన అసమ్మతి నోట్లను జెపిసి నివేదికకు జత చేయాలని సూచించారు. అనంతరం మిగతా 2లో

లోక్‌సభలో కొత్త ఐటి బిల్లు

సెలెక్ట్ కమిటీకి సిఫార్సు

ఆదాయ పన్ను 2025 బిల్లును కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఆ బిల్లును హౌజ్ కమిటీకి సిఫారసు చేయాలని ఆమె స్పీకర్ ఓం బిర్లాను కోరారు. కొత్త ఆదాయ పన్ను బిల్లును ప్రతిపక్షాలు వ్యతిరేకించాయి. మూజువాణి ఓటుతో బిల్లు తీర్మానాన్ని ఆమోదించారు. సెలెక్ట్ కమిటీకి ఆదాయ పన్ను ముసాయిదా తీర్మానాన్ని రిఫర్ చేయాలని మంత్రి సీతారామన్ కోరారు. వచ్చే సెషన్ తొలి రోజున ఆ సెలెక్ట్ కమిటీ కొత్త బిల్లుపై తమ నివేదికను ఇవ్వనున్నది. చాలా సరళమైన రీతిలో పన్ను బిల్లు రూపొందించినట్లు మంత్రి వెల్లడించారు. కొత్త ఆదాయపు పన్ను బిల్లు మునుపటి బిల్లు కంటే చాలా క్లిష్టంగా ఉందని కాంగ్రెస్ ఎంపి మనీష్ తివారీ అన్నారు.

అంగన్‌వాడీల దేశవ్యాప్త ఆందోళన

- మే మొదటివారంలో సార్వత్రిక సమ్మె
- ఎఐఎఫ్‌ఎడబ్ల్యుహెచ్ కన్వెన్షన్ పిలుపు

7

మూడు ఎమ్మెల్సీ స్థానాలకు 70 మంది పోటీ

- ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ
- 27న పోలింగ్, మార్చి 3న కౌంటింగ్

2

'ఉపాధి' సమస్యలపై 12న మహాధర్నా

- పెండింగ్ బకాయిలు విడుదల చేయాలి
- ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు

2

కలిసి పనిచేద్దాం

- అమెరికా నుంచి ప్రధాని మోడీ పోస్ట్
- జాతీయ భద్రతా సలహాదారు వాల్జ్‌తో భేటీ
- నిఘా సహకారం పెంపుపై చర్చలు



అమెరికా భద్రతా సలహాదారు మైఖేల్ వాల్జ్‌తో సమావేశమైన ప్రధాని మోడీ

వాషింగ్టన్ : అమెరికా జాతీయ భద్రతా సలహాదారు మైఖేల్ వాల్జ్, ఇంటెలిజెన్స్ డైరెక్టర్ తులసి గబ్బార్డ్‌తో ప్రధాని నరేంద్రమోడీ సమావేశమయ్యారు. ఫ్రాన్స్‌లో రెండు రోజుల పర్యటన ముగించుకుని గురువారం ఆయన అమెరికా చేరుకున్నారు. ఈ పర్యటనలో ఆయన అధ్యక్షుడు ట్రంప్‌తో పాటూ ఎలాన్ మస్క్, వివేక్ రామస్వామిలతో సహా పలువురు నేతలతో భేటీ అయ్యే అవకాశముంది. వరుస ద్వైపాక్షిక సమావేశాల్లో భాగంగా మైఖేల్ వాల్జ్, తులసి గబ్బార్డ్‌తో మోడీ విడివిడిగా సమావేశమయ్యారు. ఇరు దేశాల మధ్య గల వివిధ అంశాలపై చర్చించారు. ముఖ్యంగా ఇరు దేశాల మధ్య తీవ్రవాద నిరోధక కార్యకలాపాల్లో నిఘా సహకారాన్ని మరింత పెంచాల్సిన అంశంపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించారు. సైబర్ భద్రతతో సహా ముంచుకువస్తున్న పలు ముప్పులను ఎదుర్కొనడంలో కూడా సహకారం వుండాలని పేర్కొన్నారు. అమెరికా అత్యున్నత నిఘా అధికారిగా బాధ్యతలు చేపట్టిన హిందూ అమెరికన్ తులసి గబ్బార్డ్‌ను మోడీ ఈ సందర్భంగా అభినందించారు. ఈ మేరకు మోడీ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఇరు దేశాల ప్రజల ప్రయోజనాల కోసం కలిసి పనిచేయాలని కోరారు. అమెరికా అధ్యక్షుడి అతిథి గృహమైన బ్లెయర్ హౌస్‌లో బస చేసిన మోడీ భారత కాలమానం ప్రకారం శుక్రవారం తెల్లవారుజామున 2 గంటలకు అధ్యక్షుడు ట్రంప్‌తో భేటీ అవుతున్నారు. అనంతరం ఇరువురు నేతలు కలిసి సంయుక్త పత్రికా సమావేశంలో పాల్గొంటారని వైట్‌హౌస్ ఒక ప్రకటనలో తెలిపింది.

మనుషులెవ్వరికీ బర్డ్ ఫ్లూ సోకలేదు

- ఏలూరు జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి - ఏలూరు

ఏలూరు జిల్లాలో మనుషులెవ్వరికీ బర్డ్‌ఫ్లూ సోకలేదని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. ఇప్పటి వరకు మనుషులకు బర్డ్ ఫ్లూ వచ్చిన దాఖలాలు లేవన్నారు. అసత్య ప్రచారాలతో ప్రజల్లో అలజడి సృష్టించొద్దని కోరారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లో బర్డ్ ఫ్లూ సంబంధిత అంశాలపై జిల్లాలో తీసుకున్న చర్యలను ఆమె మీడియాకు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఉంగుటూరు మండలం బాదంపూడిలో ఓ పౌల్ట్రీలో కోళ్లు చనిపోతున్నాయని ఫిర్యాదు అందగానే పశుసంవర్ధకశాఖ అధికారులను అప్రమత్తం చేసి మృతి చెందిన కోళ్ల నమూనాలను ల్యాబ్‌కు పంపించినట్లు తెలిపారు. బుధవారం సాయంత్రం బర్డ్ ఫ్లూ పాజిటివ్‌గా నివేదిక వచ్చిందన్నారు. పౌల్ట్రీ ఫారం నుంచి కిలోమీటరు మేర ఇన్ఫెక్టెడ్ జోన్‌గా ప్రకటించామని, పది కిలోమీటర్ల వరకు సర్విలెన్స్ జోన్‌గా పరిగణిస్తున్నామని వివరించారు. ఇన్ఫెక్టెడ్ జోన్‌లోని కోళ్లఫారాల్లోని కోళ్లను పూర్తిగా కల్లింగ్ చేసి ఖననం చేయాలని ఆదేశించినట్లు తెలిపారు.

సెట్ల షెడ్యూల్ ప్రకటన

ప్రజాశక్తి -అమరావతి బ్యూరో

రానున్న విద్యాసంవత్సరం (2025-26)లో వివిధ కోర్సులకు నిర్వహించే ఉమ్మడి ప్రవేశ పరీక్షల (కామన్ ఎంట్రన్స్ టెస్ట్ -సెట్) షెడ్యూల్‌ను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గురువారం సాయంత్రం ఈ షెడ్యూల్‌ను సామాజిక మాధ్యంమ ఎక్స్‌లో షేర్ చేశారు. వివరాలు

సెట్ పేరు	తేది	విశ్వవిద్యాలయం
ఎపి ఇఎపిసెట్ (ఇంజినీరింగ్)	మే21నుండి 27 వరకు	జెఎన్‌టియు, కాకినాడ
ఎపి ఇఎపిసెట్ (అగ్రికల్చర్, ఫార్మా)	మే 19, 20	జెఎన్‌టియు ,కాకినాడ
ఎపి ఐ సెట్	మే 7	ఆంధ్రా యూనివర్శిటీ
ఎపి ఆర్‌సెట్	మే 2నుండి 5 వరకు	ఎస్.వి యూనివర్శిటీ
ఎపి ఇ సెట్	మే 6	జెఎన్‌టియు, అనంతపురం
ఎపి లా సెట్	మే 25	శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం
ఎపి పిజి ఇ సెట్	జూన్ 5నుండి 7 వరకు	ఆంధ్రా యూనివర్శిటీ
ఎపి ఎడ్‌సెట్	జూన్ 8	ఆచార్య నాగార్జున యూనివర్శిటీ
ఎపి పిజి సెట్	జూన్ 9నుండి 13 వరకు	ఎస్‌వి యూనివర్శిటీ
ఎపి పిఇసెట్	జూన్ 25	ఆచార్య నాగార్జున యూనివర్శిటీ

విశాఖ 'నారాయణ'లోవిద్యార్థి ఆత్మహత్య

- నిరసన తెలుపుతున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకుల అరెస్టు, విడుదల

6

వల్లభనేని వంశీ అరెస్టు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్, గన్నవరం

కృష్ణా జిల్లా గన్నవరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు వల్లభనేని వంశీమోహన్ అరెస్టుయ్యారు. విజయవాడ పటమట పోలీసులు గురువారం హైదరాబాద్‌లో రాయదుర్గంలోని మైహోం భుజాలో ఆయనను అరెస్ట్ చేశారు. అనంతరం రోడ్డు మార్గం ద్వారా విజయవాడకు తీసుకొచ్చారు. కిడ్నాప్, దాడి, ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసులకు సంబంధించి బిఎన్‌ఎస్ సెక్షన్లు 140(1), 308, 351(3), రెడ్‌విత్ 3(5) కింద వంశీపై కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో కృష్ణా జిల్లావ్యాప్తంగా, విజయవాడలోనూ పోలీసులు 144 సెక్షన్ విధించారు. పోలీసు యాక్ట్ 30 అమలు చేస్తున్నట్టు తెలిపారు. ర్యాలీలు, నిరసనలపై నిషేధం విధించారు. టిడిపి గన్నవరం కార్యాలయం కంప్యూటర్ ఆపరేటర్ సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేసి బెదిరించినట్లు వంశీపై ఆరోపణలున్నాయి. టిడిపి కార్యాలయంపై దాడి కేసులో ఫిర్యాదుదారుడిగా ఉన్న సత్యవర్ధన్.. ఇటీవల విజయవాడలోని ఎస్‌సి, ఎస్‌టి కేసుల ప్రత్యేక న్యాయస్థానంలో హాజరై తనకు ఈ కేసుతో సంబంధం లేదని అఫిడవిట్ సమర్పించారు. అయితే ఆ తర్వాత టిడిపి కార్యాలయంపై దాడి కేసులో మాజీ ఎమ్మెల్యే వంశీ తనను బెదిరించి తప్పుడు వాంగ్మూలం

హైదరాబాద్‌లో వంశీని అరెస్టు చేస్తున్న పోలీసులు

ఇప్పించారని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో విజయవాడ అదనపు డిసిపి కృష్ణ, ఆయన సిబ్బంది హైదరాబాద్ చేరుకుని వంశీని అరెస్ట్ చేశారు. మరోవైపు వంశీని అరెస్ట్ చేస్తున్నట్లు ఆయన భార్యకు పోలీసులు నోటీసులు ఇచ్చారు.

ఎందుకు అరెస్ట్ చేశారో చెప్పడం లేదు : వంశీ భార్య

తన భర్తను ఎందుకు అరెస్ట్ చేశారో పోలీసులు చెప్పడం లేదని వంశీ భార్య పంకజశ్రీ అన్నారు. నందిగామ మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావుతో కలిసి వంశీ భార్య కృష్ణలంక పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. అయితే పోలీసులు ఆమెను అనుమతించలేదు. దీంతో వంశీ భార్య, పోలీసులకు మధ్య వాగ్వివాదం జరిగింది. చివరికి వంశీ భార్యను మాత్రమే స్టేషన్‌లోకి పంపారు.

అరెస్టును బూతద్దంలో చూడొద్దు : అచ్చెన్నాయుడు 2 డిజిపి తీరు సరికాదు : అంబటి

ఆసియా కుబేరుల్లో అంబానీ కుటుంబం టాప్

ముంబయి : ఆసియాలోనే అత్యంత కుబేరుల్లో ముకేష్ అంబానీ కుటుంబం టాప్‌లో ఉంది. అగ్రశ్రేణి 20 మంది కుబేరుల్లో భారత్‌కు చెందిన ఆరు కుటుంబాలు ఈ జాబితాలో చోటు సంపాదించుకున్నాయని బ్లూమ్‌బర్గ్ ఓ రిపోర్ట్‌లో తెలిపింది. ఈ జాబితాలో మిస్త్రీ, జిందాల్, బిర్లా, బజాజ్, హిందుజా కుటుంబాలు ఉన్నాయి. అంబానీ ఫ్యామిలీ సంపద ఏకంగా 90.5 బిలియన్ డాలర్లు (రూ.7.86 లక్షల కోట్లు)గా ఉంది. రెండో స్థానంలో థాయ్‌లాండ్‌కు చెందిన చీరావనోంట్ కుటుంబం రూ.3.70 లక్షల కోట్లుగా నమోదయ్యింది. కాగా.. అంబానీ కుటుంబ సంపదలో దాదాపు ఇది సగం కంటే తక్కువ. ఈ జాబితాలో నాలుగు, ఏడు, తొమ్మిదవ స్థానాల్లో భారత్ నుంచి మిస్త్రీ కుటుంబం, జిందాల్ ఫ్యామిలీ, బిర్లా కుటుంబాలు ఉన్నాయి. బజాజ్, హిందుజా కుటుంబాలు వరుసగా 14, 19వ స్థానాలను దక్కించుకున్నాయి.

ఒకరు చనిపోతేనే మరొకరికి..

- దయాలసిస్ కోసం ఎదురుచూపులు
- పిహెచ్‌సిలకు మందుల సరఫరాలో కోతలు
- దయనీయ స్థితిలో కిడ్నీ వ్యాధి బాధితులు

సోంపేట సిహెచ్‌సిలో డయాలసిస్ చేయించుకుంటున్న రోగులు

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి, కవిటి, సోంపేట

'ఏడాది కాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాను. నెల రోజుల కిందట డయాలసిస్ చేయించుకోవాల్సి రావడంతో కవిటి సిహెచ్‌సికి వెళ్లాను. బెడ్‌లు ఖాళీ లేవని చెప్పారు. ఇప్పటికే డయాలసిస్ మొదలైన వారికే చికిత్సను కొనసాగిస్తామని చెప్పారు. వారికి పూర్తయితేనే కొత్తవారికి డయాలసిస్ చేస్తామన్నారు. అత్యవసరమైనా ఏమీ చేయలేమని, చికిత్స పొందుతున్న వారి సంఖ్య తగ్గితేనే కొత్తవారికి అవకాశం లభిస్తుందన్నారు. దీంతో పలాసలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఒక ట్రిప్పు కోసం రూ.నాలుగు వేలు ఇచ్చి రెండు నెలల పాటు చేయించుకున్నాను. రాగోలులోని జెమ్స్‌లో ఉచితంగా డయాలసిస్ చేస్తుండడంతో వారానికి రెండుసార్లు వెళ్లి వస్తున్నాను. ఇదీ కవిటి మండలం మధ్యపుట్టుగకు చెందిన కొరికాన తిరుపతి వ్యథ.

'నాకు ఆరు నెలల కిందట కిడ్నీ వ్యాధి సోకింది. రెండు నెలలుగా డయాలసిస్ చేయించుకోవాల్సిన అవసరం వచ్చింది. కవిటి డయాలసిస్ సెంటర్‌కు వెళ్లి బెడ్ కోసం అడిగాను. ఖాళీ అయితే చెప్తామన్నారు. ఎప్పుడు ఖాళీ అవుతుందో చెప్పలేమన్నారు. తప్పనిసరై పలాసలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేయించుకుంటున్నాను. ఒకసారి డయాలసిస్ కోసం రూ.నాలుగు వేలు తీసుకుంటున్నారు. డయాలసిస్, మందులు, ప్రయాణ ఖర్చులతో కలిపి నెలకు రూ.60 వేల వరకు ఖర్చవుతోంది. ప్రయాణంలో కొన్నిసార్లు ఆరోగ్యం పూర్తిగా సహకరించడం లేదు.' ఇదీ లొద్దపుట్టుగకు చెందిన జి.గోవిందరెడ్డి దయనీయ పరిస్థితి.

ఉద్దానంలో ఈ ఇద్దరిదే కాదు. వందలాది మంది డయాలసిస్ రోగుల పరిస్థితి ఇలానే ఉంది. ముఖ్యంగా కవిటి, సోంపేట సిహెచ్‌సి పరిధిలో పరిస్థితి మరింత దయనీయంగా మారింది. వెయిటింగ్ లిస్టులో 15 నుండి 20 మంది వరకు రోగులు ఉంటున్నారు. దీంతో వీరందరికి డయాలసిస్ చేయడం అసాధ్యంగా మారుతోంది. డాక్టర్లు నేరుగా చెప్పకపోయినప్పటికీ చికిత్స పొందుతున్న వారిలో ఎవరో ఒకరు మిగతా 7లో

టూరిజంలో 20 శాతం వృద్ధి

- టెంట్ సిటీలుగా గండికోట, సూర్యలంక
- ఎపి హ్యాపి అని పర్యాటకులు భావించాలి
- సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పర్యాటక శాఖ 2025-26 మధ్య 20 శాతం వృద్ధిరేటును సాధించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధికి ఉన్న అన్ని అవకాశాలను ఉపయోగించుకుని పర్యాటకలను ఆకట్టుకునేలా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు.పర్యాటక శాఖపై సచివాలయంలో గురువారం ఆయన సమీక్ష నిర్వహించారు. రాష్ట్రానికి వచ్చే పర్యాటకులు ఎపి హ్యాపీ అనుకునేలా ఉండాలని సిఎం ఆదేశించారు. గండికోట, సూర్యలంక, లంబసింగిని టెంట్ సిటీలుగా అభివృద్ధి చేయాలని సూచించారు. ఈ ప్రక్రియ 90 రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. రోప్‌వేల నిర్మాణానికి కూడా అవకాశాన్ని బట్టి పిపిపి విధానంలో ఏర్పాటు చేయాలని సూచించారు. గండికోటతో పాటు కడప దర్గా, ఒంటిమిట్ట రామాలయం, సోమశిల ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేయాలని చెప్పారు. శ్రీశైలం డ్యాం, అటవీ, దేవాలయం అన్ని ఒకేచోట పర్యాటకంగా మరింత అభివృద్ధి చెందడానికి శ్రీశైలానికి కలిసొచ్చిన అంశమని పేర్కొన్నారు. ఎకో టూరిజానికి మరిన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. పర్యాటక శాఖకు సంబంధించి ఎంత విలువ చేసే ఆస్తులున్నాయో అంచనా వేయాలని, రెవెన్యూ ఎక్కువగా వస్తున్నా చోట ప్రోత్సాహకాలు మరింత పెంచాలని చెప్పారు. పర్యాటకంలో పెట్టుబడులు పెట్టేవారికి ఇచ్చే ప్రోత్సాహకాలను ఎస్క్రో అకౌంట్ ద్వారా వెంటనే మంజూరు చేయాలని తెలిపారు. రాష్ట్రంలోని పలు గ్రామాల్లో ఉన్న సాంప్రదాయక ఇళ్లను ఆధునీకరణ చేయాలని చెప్పారు. టూరిజం హోటళ్లలో అందించే ఆహారం విషయంలోనూ మార్పులు తీసుకురావాలని తెలిపారు. మంచి ఆహారం లభిస్తుందనే భావం పర్యాటకుల్లో కలిగించాలని చెప్పారు.

యూనివర్సిటీల్లో ఈవెంట్స్

రాష్ట్రంలో పర్యాటకులను ఆకట్టుకునేందుకు ఏర్పాటు చేసిన క్యాలెండర్‌ను అధికారులు సిఎంకు వివరించారు. ఇందులో భాగంగా 12 మెగా, 2 కీ ఇంటర్నేషనల్ ఈవెంట్లు నిర్వహించనున్నట్లు తెలిపారు. మెగా, కీ ఈవెంట్లను యూనివర్సిటీల్లో నిర్వహించాలని చంద్రబాబు సూచించారు. విశాఖ, అమరావతి, తిరుపతి శిల్పారామాల్లో ఏడాదిపాటు కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. నంది అవార్డుల ప్రదానంపైనా కసరత్తు చేయాలని సూచించారు.వీటితో పాటు ఎంటర్‌టైన్‌మెంట్‌కు సంబంధించిన క్యాలెండర్ కూడా రూపొందించాలని చెప్పారు. తిరుపతి, విశాఖపట్నంలో జూ పార్కులు ఉన్నట్లు ఇప్పటికీ చాలామందికి తెలియడం లేదని, వీటిపై ప్రచారం కల్పించి సందర్శకులను పెంచాలని సూచించారు. వాటర్ ఫాల్స్‌లను గుర్తించి ప్రచారం కల్పించాలని చెప్పారు. విశాఖ, రాజమండ్రి, అమరావతి, శ్రీశైలం, తిరుపతిని పర్యాటకంలో యాంకర్ హబ్‌లుగా అభివృద్ధి చేయాలని చెప్పారు. కోనసీమలో హౌస్‌బోట్స్ ప్రవేశపెట్టడంతో పాటు విశాఖబీచ్‌ను మరింత అభివృద్ధి చేయాలని ఆదేశించారు. వీటన్నింటికీ మూడు నెలల్లోనే యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సూచించారు.

మరో నాలుగు నెలల్లో ఎపి హ్యాపి స్టేట్ అని పర్యాటకులు అనుకునే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. పర్యాటకులను ఆకట్టుకునేందుకు 2025-26 ఏడాదికి సంబంధించి పర్యాటక కార్యక్రమాల క్యాలెండర్‌ను రూపొందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇటీవల నిర్వహించిన ఫ్లెమింగో ఫెస్టివల్ బుక్‌ను ఈ సందర్భంగా సిఎం విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖమంత్రి కందుల దుర్గేష్, పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ నూకసాని బాలాజీ, పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్, ఎండి అమ్రపాలి, పురావస్తు శాఖ ముఖ్యకార్యదర్శి జి వాణిమోహన్, పర్యాటక శాఖ ఎండి అమ్రపాలి తదితరులు పాల్గొన్నారు.

ఎలక్ట్రానిక్స్, జౌళి రంగాల అభివృద్ధికి తైవాన్ సహకారం

- మంత్రి లోకేష్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఎలక్ట్రానిక్స్, జౌళి, ఫుట్ వేర్ రంగాల అభివృద్ధికి తైవాన్ తన సహకారాన్ని అందించాలని ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కోరారు. ఉండవల్లి నివాసంలో తైపేయి ఎకనామిక్ అండ్ కల్చరల్ సెంటర్ ఇన్ చైన్నై డైరెక్టర్ జనరల్ రిచర్డ్ చెన్‌తో నారా లోకేష్ గురువారం చర్చలు జరిపారు. ఈ సమావేశంలో ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్, ఫుట్ వేర్ రంగాల అభివృద్ధికి తైవాన్ తీసుకువచ్చిన పాలసీలు, తీసుకున్న చర్యల గురించి మంత్రి లోకేష్‌కు తైవాన్ ప్రతినిధుల బృందం వివరించింది. రాష్ట్రంలో ఈ రంగాల అభివృద్ధికి తీసుకొచ్చిన పాలసీలను లోకేష్ వివరించారు.

మనోజ్ఞను అభినందించిన లోకేష్

జెఇఇ మెయిన్‌లో నూటిని నూరు శాతం మార్కులు సాధించిన గుత్తికొండ మనోజ్ఞను మంత్రి లోకేష్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉత్తమ ఫలితంతో రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచావని, మరిన్ని విజయాలు సాధించాలని ఆకాక్షించారు. ఏ అవసరం ఉన్నా అన్నగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మెకానికల్, ఇంజనీరింగ్, ప్రతి బిడ్డ విషయంలో అమ్మ పాత్ర ముఖ్యమైందని ఆమె తల్లిని సత్కరించారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.
అభిప్రాయాలు పంపదలిస్తే..
స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

కల్తీ నెయ్యి కేసులో పోలీసుల కస్టడీకి నిందితులు

ప్రజాశక్తి - తిరుమల

శ్రీవారి లడ్డూలో కల్తీ నెయ్యి కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. నిందితులను పోలీసు కస్టడీకి ఇస్తూ తిరుపతి రెండో అదనపు మున్సిఫ్ కోర్టు అనుమతించింది. ఈ కేసులో మరింత విచారణ కోసం నిందితులను ఐదు రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని సిట్ పోలీసుల అభ్యర్థన మేరకు ధర్మాసనం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. దీంతో ఈనెల 14 నుంచి 18 వరకు వారిని పోలీసులు విచారించనున్నారు. అలిపిరి వద్ద ఉన్న సిట్ కార్యాలయంలో శుక్రవారం నుంచి విచారణ ప్రారంభం కానుంది.

జర్నలిస్ట్‌పై దాడి కేసు

- మోహన్ బాబుకు ముందస్తు బెయిల్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

జర్నలిస్ట్‌పై దాడి కేసులో సినీ నటుడు మోహన్‌బాబుకు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ఈ కేసులో మోహన్ బాబుకు ముందస్తు బెయిల్‌ను మంజూరు చేసింది. ముందస్తు బెయిలు కోసం మోహన్ బాబు దాఖలు చేసిన పిటిషన్‌ను గతేడాది డిసెంబర్ 23న హైకోర్టు తిరస్కరించింది. దీంతో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ మోహన్ బాబు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. మోహన్ బాబు పిటిషన్‌ను గురువారం జస్టిస్ సుధాంశు దులియా, జస్టిస్ అహ్సానుద్దీన్ అమానుల్లాతో కూడిన ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా మోహన్ బాబు తరపు న్యాయవాది వాదనల వినిపిస్తూ జర్నలిస్టుకు క్షమాపణ చెప్పారని, ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారని తెలిపారు. అలాగే జర్నలిస్టుకు పరిహారం ఇస్తానని బహిరంగంగా లేఖ రాశారని పేర్కొన్నారు. దీంతో ధర్మాసనం మోహన్ బాబుకు ముందస్తు బెయిల్‌ను ఇచ్చింది. అలాగే విచారణకు ఆయన సహకరించాలని సూచించింది. కాగా, ఈ కేసులో సుప్రీంకోర్టు ఇప్పటికే, జనవరి 9న మోహన్‌బాబుపై ఎటువంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది.

'ఉపాధి' సమస్యలపై 12న మహాధర్నా

- పెండింగ్ బకాయిలు విడుదల చేయాలి
- ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు

సదస్సులో మాట్లాడుతున్న ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి -పత్తికొండ (కర్నూలు జిల్లా)

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని, ఈ నేపథ్యంలో ప్రభుత్వాల వైఖరికి నిరసనగా మార్చి 12న చేపట్టనున్న మహాధర్నా జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. 'గ్రామాలలో వలసలు అరికట్టాలి- ఉపాధి హామీ పనులు కల్పించాలని' అనే అంశంపై కర్నూలు జిల్లా పత్తికొండలోని శిరిడి సాయిబాబా ప్రాంగణంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరశేఖర్ అధ్యక్షతన ఉపాధి కార్మికులతో గురువారం సదస్సు నిర్వహించారు. ఈ సదర్భంగా వి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టం నిర్వీర్యంలో భాగంగా ఏటా బడ్జెట్‌లో కోత పెడుతూ షరతులతో కూడిన చట్టాన్ని తీసుకొస్తున్నారని తెలిపారు. ఉపాధి హామీ చట్టం కోసం బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అడిగిన వారందరికీ పని కల్పించాలని, పని చేసిన వారికి పే స్లిప్పులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పని అడిగితే ఉపాధి కార్మికులను భయపెడుతున్నారని ఆరోపించారు. పొట్టకూటి కోసం ఉపాధి కార్మికులు ఉన్న ఊరిని వదిలి సుదూర ప్రాంతాలకు వలసలు వెళుతూ ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. 50 ఏళ్ల పోరాటంతో ఉపాధి హామీ చట్టాన్ని సాధించుకున్నామని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. పత్తికొండ రెవెన్యూ డివిజన్ పరిధిలోని గ్రామీణ ప్రాంతాల్లో అనేక మంది పనుల కోసం పట్టణాలకు వలసలు వెళ్తున్నారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతి కుటుంబానికి రెండు వందల పని దినాలు కల్పించి, రోజుకు రూ.500 కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కెవి.నారాయణ మాట్లాడారు. అనంతరం సభ ప్రాంగణం నుండి ఆర్‌డిఒ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ధర్నా నిర్వహించారు. వి వెంకటేశ్వర్లు, కెవి.నారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, ఉపాధి కార్మికులు కలిసి ఆర్‌డిఒ కార్యాలయ సూపరింటెండెంట్‌కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.

ఉడికించిన మాంసాహారం, గుడ్లు తినొచ్చు

- బర్డ్ ఫ్లూపై ఆందోళన వద్దు
- మంత్రి అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉమ్మడి పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాల్లో బయో సెక్యూరిటీ జోన్లుగా ప్రకటించిన ప్రాంతాలు మినహా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల వాళ్లు ఉడికించిన మాంసాహారాన్ని, గుడ్లను నిరభ్యంతరంగా తినవచ్చు అని రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ మంత్రి కె అచ్చెన్నాయుడు తెలిపారు. బర్డ్ ఫ్లూపై ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన పేర్కొన్నారు. దీనిని నియంత్రించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని తెలిపారు. సచివాలయంలోని పబ్లిసిటీ సెల్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బర్డ్ ఫ్లూ అంశంపై కేంద్ర బృందాలు రాష్ట్రానికి వచ్చాయని పేర్కొన్నారు. ఏలూరు జిల్లా ఉంగుటూరులో ఒకరికి వ్యాధి సోకినట్లు మీడియాలో తప్పుడు వార్తలు ప్రసారం చేశారని, ఇలా చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాల్లోని 5 కోళ్ల ఫారాల్లోని కోళ్లకు ఈ వ్యాధి సోకినట్లు గుర్తించామని, ఆ ప్రాంతాలను బయో సెక్యూరిటీ జోన్లుగా ప్రకటించామన్నారు. అధికారులు, సిబ్బందితో ఈ జోన్లలో పూర్తి స్థాయి పర్యవేక్షణకు ఆదేశించామన్నారు. వ్యాధి పూర్తిగా నియంత్రణలో ఉందని స్పష్టం చేశారు. పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ దామోదరనాయుడు మాట్లాడుతూ...సైబీరియన్ వలస పక్షుల కారణంగానే రాష్ట్రంలోకి బర్డ్‌ఫ్లూ ప్రవేశించిందన్నారు. వ్యాధి సోకిన కోళ్ల ఫారాల్లోని 14 వేల కోళ్లను ఇప్పటికే చంపి శాస్త్రీయ పద్ధతిలో ఖననం చేయడం జరిగిందన్నారు. 340 గుడ్లను నాశనం చేసినట్లు, మరో 1.40 లక్షల కోళ్లను డిస్పోజ్ చేసే ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. బర్డ్‌ఫ్లూ సోకిన కోళ్లకు ఎన్యూమరేషన్ నిర్వహించి రైతులకు నష్టపరిహారం చెల్లించనున్నట్లు తెలిపారు. పశువులకు ఈ వ్యాధి సోకే అవకాశం లేదని ఆందోళన చెంచాల్సిన అవసరం లేదన్నారు.

కోళ్ల ఫారాల యజమానులకు అవగాహన కల్పించాలి : సిఎస్

బర్డ్ ఫ్లూపై సోకకుండా తీసుకోవాల్సిన కోళ్ల ఫారాల యజమానులకు అవగాహన కల్పించాలని సిఎస్ విజయానంద్ అధికారులను ఆదేశించారు. ఈ అంశంపై సచివాలయంలోని తన కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌ను గురువారం నిర్వహించారు. ఈ వ్యాధి విషయంలో ప్రోటోకాల్ తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్లకు సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.టి కృష్ణబాబు మాట్లాడుతూ... ఎవిఎన్ ఇన్ఫ్లూఎంజా (బర్డ్ ఫ్లూ) రాష్ట్రంలో మనుషులకు సోకినట్లు సమాచారం లేదన్నారు. అత్యంత అరుదుగా మనుషులకు సోకే అవకాశం ఉందన్నారు. గత ఐదేళ్లలో మహారాష్ట్ర, హర్యానా, పశ్చిమ బెంగాల్ వంటి 5 రాష్ట్రాల్లో కేవలం 4 కేసులు మాత్రమే నమోదయ్యాని చెప్పారు.

వివక్షతను ప్రోత్సహించేలా స్విమ్స్ చర్య : కెవిపిఎస్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

తిరుపతిలోని స్విమ్స్ మెడికల్ కాలేజీ యాజమాన్యం చర్య కుల, మత వివక్షతను ప్రోత్సహించేదిగా ఉందని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) రాష్ట్ర కమిటీ పేర్కొంది. కాలేజీలో నాలుగు రేడియాలజిస్టుల పోస్టుల భర్తీకి ప్రకటన చేయడం హర్షణీయమైనప్పటికీ, హిందూ మతానికి చెందిన అభ్యర్థులు మాత్రమే అర్హులని పేర్కొనడం రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేసింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఓ. నల్లప్ప, ఆండ్ర మాల్యాద్రి గురువారం ప్రకటన విడుదల చేశారు. ఇది ఓ వైపు కుల వివక్షతను చూపుతుందని చెప్పారు. దళితులను గుళ్లలోకి రానివ్వని కారణంగా మతం మారారని, అయినా ఎక్కువ మంది దళితులు హిందువులుగా ఉంటూనే కుల వివక్షతను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మతాన్ని బట్టి వివక్షత చూపడం చట్ట విరుద్ధమని, అప్రజాస్వామికమని తెలిపారు. టిటిడి ఆధ్వర్యంలో నడిచే విద్య, వైద్య సంస్థలు ప్రభుత్వ నియమ నిబంధనలకు, రాజ్యాంగ వ్యవస్థకు లోబడి పని చేస్తాయని, అవి కూడా లౌకిక సంస్థలేనని చెప్పారు. ఇప్పటి వరకూ లేని నిబంధనలు ఉన్నట్లుండి ముందుకు తేవడంలో రాష్ట్ర ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న బిజెపి, ఆర్‌ఎస్ఎస్ పాత్ర కనిపిస్తుందన్నారు. మతం పేరుతో సాగుతున్న ఈ వివక్ష పూరిత నిబంధనలను రద్దు చేయాలని కోరారు.

ధర్మాసనం వ్యాఖ్యలు బాధాకరం

సంక్షేమ పథకాల వల్ల పేదలు సోమరిపోతులుగా మారుతున్నారని సుప్రీం కోర్టు న్యాయమూర్తులు చేసిన వ్యాఖ్యలు అత్యంత బాధాకరమని కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఓ.నల్లప్ప, ఆండ్ర మాల్యాద్రి పేర్కొన్నారు. ఢిల్లీలో ఇల్లు లేని పేదలకు ఆశ్రయం కల్పించాలటూ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ దాఖలు చేసిన ప్రజాహిత వ్యాజ్యంపై విచారణ సందర్భంగా న్యాయమూర్తుల ధర్మాసనం ఇటువంటి వ్యాఖ్యలు చేసిందన్నారు. దేశంలో కోట్లాది మంది పనులు, ఉపాధి అవకాశాలు లేక సుదూర ప్రాంతాలకు వలసలు పోతున్నారని తెలిపారు. ధర్మాసనం ఈ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని కోరారు.

ప్రోత్సాహంతోనే క్రీడల్లో సత్ఫాలితాలు

శాప్ ఛైర్మన్ రవినాయుడు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

క్రీడాకారులకు మెరుగైన వసతులు కల్పించి వారిని ప్రోత్సాహిస్తే క్రీడల్లో సత్ఫలితాలు సాధించవచ్చనిఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ(శాప్)ఛైర్మన్ రవినాయుడు అన్నారుముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉద్దేశ్యం కూడా ఇదేనని చెప్పారు. రాష్ట్రానికి చెందిన అంతర్జాతీయ టెన్నికాయిట్ క్రీడాకారులు పి రామారావు, వి వినయ్‌కుమార్, ఆర్ మౌనికలు ఎపి టెన్నికాయిట్ అసోసియేషన్ అధ్యక్షులు వైడి రామారావుతో కలిసి గురువారం రవినాయుడును విజయవాడలో కలిశారు.. క్రీడాకారులన సత్కరించి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని రవి తెలిపారు. అంతర్జాతీయ టెన్నికాయిట్ ఛాంపియన్‌షిప్‌లో సాధించిన పతకాలు, విజయాల గురించి ఛైర్మన్‌కు వివరించారు. పారా స్పోర్ట్స్ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు వై సత్తిబాబు, ఎపి పారా స్పోర్ట్స్ అసోసియేషన్ కార్యదర్శి రామస్వామి కూడా రవినాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. క్రీడాకారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేదిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు.

జస్టిస్ గవాయ్ తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి

- ఉభయ వ్యవసాయ కార్మిక సంఘాలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉచితం అనుచితమని, వ్యవసాయ కార్మికులు, పేదలపై విషం చిమ్ముతూ సంక్షేమ పథకాల వల్ల వ్యవసాయ కార్మికులు సోమర్లుగా మారుతున్నారంటూ సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ చేసిన వ్యాఖ్యలను ఉభయ వ్యవసాయ కార్మిక సంఘాలు తీవ్రంగా ఖండించాయి. ఈ వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని ఎఐఎడబ్ల్యూయు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దడాల సుబ్బారావు, వి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు వి శివనాగమణి, బికెఎంయు గౌరవ అధ్యక్షులు జల్లివిల్సన్, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోటేశ్వరరావు, ఆవుల శేఖర్ గురువారం ఉమ్మడిగా ఒక ప్రకటన విడుదల చేశారు. ఢిల్లీలో ఇల్లులేని పేద ప్రజలకు ఆశ్రయం కల్పించాలంటూ సుప్రీంకోర్టు న్యాయవాది ప్రశాంత్ భూషణ్ దాఖలు చేసిన ప్రజాహిత వ్యాఖ్యలపై విచారణ సందర్భంగా జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ ఏజి మాసిహ్‌తో కూడిన ధర్మాసనం పలు తీవ్రమైన,అభ్యంతరకరమైన, పేదలపై విషం కక్కే విధంగా మాట్లాడడం దుర్గార్మని పేర్కొన్నారు. దేశంలో పాలక ప్రభుత్వాలు, లక్షల కోట్ల ప్రజాధనాన్ని కార్పొరేట్, పెట్టుబడిదార్లకు కట్టబెడుతున్న విషయం న్యాయమూర్తుల దృష్టికి రాకపోవడం విచారకరమని తెలిపారు. లక్షల కోట్లు ప్రజల సొమ్ము కాజేస్తున్న కార్పొరేట్ పెట్టుబడిదారులను సపోర్టుచేసే విధంగా పేదలకిస్తున్న సంక్షేమం, సబ్సిడీలను వ్యతిరేకించడం దుర్మార్గమని పేర్కొన్నారు. దేశంలో నిరుద్యోగం పెరుగుతున్న నేపథ్యంలో గ్రామీణ ఉపాధిహామీ చట్టం పేదలకు కొంత ఊరట కలిగించిందని వివరించారు. అటువంటి ఉపాధిహామీ ఉసురు తీసేవిధంగా వ్యాఖ్యలు చేశారని తెలిపారు. కార్పొరేట్ పెట్టుబడిదారులకు ఊతమిచ్చేలా న్యాయమూర్తుల వ్యాఖ్యాలు ఉన్నాయని, ఎల్అండ్‌టి ఛైర్మన్ సుబ్రహ్మణ్యం ఈ వ్యాఖ్యలకు మద్దతు తెలిపారని వివరించారు. దేశ ఉన్నత న్యాయస్థానానికి ఇలాంటి వ్యాఖ్యలు మాయని మచ్చ అని పేర్కొన్నారు. దురాహంకార మాటలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

స్టీల్‌ప్లాంట్‌ను పరిరక్షించుకుందాం

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

ప్రజాశక్తి -ఉక్కునగరం (విశాఖపట్నం)



విశాఖ ఉక్కును రక్షించుకుందామని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు స్పష్టం చేశారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారంనాటికి 1463వ రోజుకు చేరాయి. దీక్షలో యుఎస్ఇ, డిఐటియు, జెఎంఎస్, విఎస్ఎంఎస్, విఎస్ఇయు, విఎస్‌పియు యూనియన్లకు చెందిన కార్మికులు కూర్చున్నారు. ఈ సందర్భంగా యుఎస్ఇ యూనియన్ నాయకులు పరంధామయ్య మాట్లాడుతూ.. రాజ్యాంగ హక్కులను తుంగలో తొక్కుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల వల్ల స్టీల్ ప్లాంట్ కార్మికులు ఆర్థికంగా, మానసికంగా తీవ్ర వేదనకు గురవుతున్నారని తెలిపారు. విలువైన విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ఉత్పత్తికి తగ్గ సామర్థ్యంతో నడపకపోవడంతో తీవ్ర నష్టాల వైపు వెళుతుందన్నారు. స్టీల్‌ప్లాంట్‌ను లాభాల వైపు నడిపించగలిగే అవకాశాలు ఉన్నప్పటికీ నిర్వీర్యం చేయడమే ప్రధాన లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించడం దుర్మార్గమన్నారు. వీటన్నింటికీ కార్మికులు పోరాటాలతోనే సమాధానం చెబుతారని హెచ్చరించారు.

మూడు ఎమ్మెల్సీ స్థానాలకు 70 మంది పోటీ

- ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ
- 27న పోలింగ్, మార్చి 3న కౌంటింగ్

ప్రజాశక్తి - యంత్రాంగం

మూడు ఎమ్మెల్సీ స్థానాలకు మొత్తం 70 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. గురువారంతో నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ముగిసింది. రెండు పట్టభద్రుల, ఒక ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి ఫిబ్రవరి 27న పోలింగ్ నిర్వహించనున్నారు. మార్చి మూడున కౌంటింగ్ చేపట్టనున్నారు.

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి పది మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. నామినేషన్లు వేసిన పదిమందిలో ఏ ఒక్కరూ ఉపసంహరించుకోలేదు. దీంతో అభ్యర్థులందరూ పోటీలో ఉన్నారు. పోటీ చేస్తున్న అభ్యర్థులు యుటిఎఫ్ బలపరిచిన పిడిఎఫ్ అభ్యర్థి కోరెడ్ల విజయగౌరి, సిట్టింగ్ ఎమ్మెల్సీ పాకాలపాటి రఘువర్మ, పిఆర్‌టియు బలపరిచిన అభ్యర్థి, మాజీ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులునాయుడు, బహుజన సమాజ్ పార్టీ బలపరిచిన పెదపెంకి శివప్రసాద్‌తోపాటు కోసూరు రాధాకృష్ణ, సత్తలూరి శ్రీరంగ పద్మావతి, నూకల సూర్యప్రకాష్, రాయల సత్యనారాయణ, పోతల దుర్గారావు, సుంకర శ్రీనివాసరావు పోటీలో ఉన్నారు.

తూర్పు, పశ్చిమగోదావరి జిల్లా పట్టభద్రుల శాసనమండలి స్థానానికి 35 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. ఈ స్థానానికి మొత్తం 54 మంది నామినేషన్లు దాఖలు చేయగా 11 నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. మిగిలిన 43 నామినేషన్లలో ఎనిమిది మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. పిడిఎఫ్ అభ్యర్థి దిడ్ల వీర రాఘవులు, టిడిపి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం, మాజీ ఎంపి హర్షకుమార్ కుమారుడు జివి.సుందర్ తదితరులు బరిలో ఉన్నారు. ఉమ్మడి కృష్ణా-గుంటూరు పట్టభద్రుల స్థానానికి మొత్తం 30 మంది అభ్యర్థులు నామినేషన్ వేయగా ఐదుగురు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. మొత్తం 25 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. కె.ఎస్.లక్ష్మణరావు, ఆలపాటి రాజేంద్రప్రసాద్, లగడపాటి వేణుగోపాల్, జూపూడి శ్యాప్రసాద్ తదితరులు పోటీలో ఉన్నారు.

టిడిపిలో చేరిన ఆళ్ల నాని

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మాజీమంత్రి, వైసిపి నేత ఆళ్ల కాళీకృష్ణశ్రీనివాస్(నాని) టిడిపిలో చేరారు. టిడిపి అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలో గురువారం ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. టిడిపి కండువా కప్పి ఆళ్ల నానిని చంద్రబాబు ఉండవల్లిలోని తన నివాసంలో పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, ఏలూరు జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, మంత్రి కొలుసు పార్థసారథి,ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, సీనియర్ నేత సుజయ్ కృష్ణ రంగారావు తదితరులు పాల్గొన్నారు.

డిజిపి తీరు సరికాదు

- రాజకీయ కక్షలకు పోలీసు యంత్రాంగం దుర్వినియోగం
- వైసిపి నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర డిజిపి హరీష్‌కుమార్ గుప్తా చట్టాలను పరిరక్షించే పనిచేయాలని, రాజకీయ కక్షలకు పోలీసు యంత్రాంగం సహకరిస్తుంటే ఉపేక్షించడం దుర్మార్గమని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి అంబటి రాంబాబు విమర్శించారు. వల్లభనేని వంశీ, దెందులూరు మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరిపై తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని వినతిపత్రం ఇచ్చేందుకు వైసిపి ప్రతినిధి బృందం గడికోట శ్రీకాంత్‌రెడ్డి, ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, మొండితోక అరుణ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు తదితరులు గురువారం డిజిపి కార్యాలయానికి వెళ్లారు. అరగంట అనంతరం డిజిపి వెళ్లిపోయారని పేషీ అధికారులు వారికి సమాచారం ఇచ్చారు. తరువాత స్థాయి అధికారికి వినతిపత్రం ఇస్తామని చెప్పినా సమాధానం ఇవ్వలేదన్నారు. దీనిపై అంబటి రాంబాబు మాట్లాడుతూ వైసిపి నాయకులు డిజిపిని కలిసేందుకు ప్రయత్నించిన సందర్భంగా ఆయన వ్యవహరించిన తీరు దారుణంగా ఉందని తెలిపారు. గన్నవరం టిడిపి కార్యాలయంపై దాడి కేసులో ఫిర్యాదుదారుడు సత్యవర్ధన్ తనకు సంబంధం లేదని, సాక్షిగా సంతకం తీసుకుని కోర్టులో అఫిడవిట్ సైతం సమర్పించారని అంబటి తెలిపారు. దీంతో ఎస్‌సి అయిన సత్యవర్ధన్‌ను పోలీసులు బెదిరించి 'వంశీ కిడ్నాప్ చేశాడ'ని చెప్పించి తప్పుడు కేసులు కింద వంశీని అరెస్టు చేయించారని ఆరోపించారు. అనేక తప్పుడు కేసుల నుండి వంశీ బెయిల్ కూడా తెచ్చుకున్నారని పేర్కొన్నారు. బుధవారం దెందులూరులో ఓ వివాహానికి హాజరైన దెందులూరు మాజీ ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి కారు డ్రైవర్‌పై చింతమనేని ప్రభాకర్ అసభ్యపదజాలంతో దూషించారని, పైగా అబ్బయ్యచౌదరిపైనే పోలీసులకు ఫిర్యాదు చేశారని తెలిపారు. రాష్ట్రంలో టిడిపి నేతలు చెప్పిందే వేదంలా పోలీసులు వ్యహరిస్తున్నారని ఆరోపించారు.

పోలీసులను పావుగా వాడుతున్నారు : విష్ణు, జూపూడి

వైసిపి నాయకులు వంశీపై పెట్టిన కేసులు వెనక్కు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, జూపూడి ప్రభాకరరావు డిమాండు చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం పోలీసులను పావుగా వాడుకుంటోందని తెలిపారు. తీవ్ర సెక్షన్లతో కేసులు నమోదు చేసి వేకువజామునే అరెస్టు చేశారని పేర్కొన్నారు. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోందని వైసిపి అధికార ప్రతినిధి వేల్పుల రవికుమార్ పేర్కొన్నారు. వంశీపై ప్రభుత్వం రాజకీయ కక్షసాధింపులకు దిగుతోందని అన్నారు.

వంశీ అరెస్టును బూతద్దంలో చూడొద్దు

- మంత్రి అచ్చెన్నాయుడు

ప్రజాశకి-అమరావతి బ్యూరో

వంశీ అరెస్టును బూతద్దంలో చూడాల్సిన పని లేదని వ్యవసాయ శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు అన్నారు. సచివాలయంలో గురువారం మీడియాతో మాట్లాడుతూ... కక్షపూరితంగా అరెస్టులు చేయాలనుకుంటే 8 నెలల వరకూ ఆగాల్సిన పని లేదన్నారు. గన్నవరం టిడిపి కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌తో అప్పట్లో దాడిపై ఫిర్యాదు చేయించామని, అయితే అతను కేసు వెనక్కి తీసుకున్నట్లు కొద్ది రోజుల కిందట తెలిసిందని, దీనికి కారణం బెదిరింపులకు పాల్పడటమేనని తాను అప్పుడే ఊహించినట్లు చెప్పారు. ఇప్పుడు వారి కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారని ఈ క్రమంలోనే వంశీ అరెస్ట్ జరిగి ఉంటుందన్నారు.

వైసిపి నాయకుల అక్రమాలపై విచారణ: మంత్రి కొల్లు

వైసిపి నాయకులు చేసిన అక్రమాలపైనే విచారణ జరుగుతుందని రాష్ట్ర ఎక్సైజ్ శాఖమంత్రి కొల్లురవీంద్ర అన్నారు. గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, ఆర్టీసి ఛైర్మన్ కొనకళ్ల నారాయణతో కలిసి టిడిపి కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అధికారంతో విర్రవీగితే ఏం జరుగుతుందన్న దానికి వంశీ అరెస్ట్ నిదర్శనమని తెలిపారు. వైసిపి అధినేత వైఎస్ జగన్‌కు రౌడీలంటే ఇష్టం కావడంతో వంశీని పార్టీలో చేర్చుకున్నారని యార్లగడ్డ వెంకట్రావు విమర్శించారు. అరెస్టు తరువాత కూడా నాటకాలకు తెరలేపారని పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. వంశీ పాపాల పుట్టబద్దలైందని మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మరో సమావేశంలో అన్నారు. వంశీ పెద్ద అరాచక శక్తి అని టిడిపి పొలిట్ బ్యూరోసభ్యులు వర్ల రామయ్య విమర్శించారు. వంశీ, అతని అనచరులు తన ఇంటిపై దాడి చేశారని, ఆ సంఘటనపై కూడా పోలీసులు చర్యలు తీసుకోవాలని టిడిపి రాష్ట్రనిర్వాహక కార్యదర్శి నాదెండ్ల బ్రహం కోరారు.

ఆప్కాస్ రద్దు చేస్తే ఉద్యమం

కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జెఎసి చైర్మన్ ఎవి నాగేశ్వరరావు

గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో మాట్లాడుతున్న ఎవి.నాగేశ్వరరావు

ప్రజాశక్తి-గుంటూరు

అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల కార్పొరేషన్‌ను రద్దు చేస్తే ఆందోళన తప్పదని ఏపి ప్రభుత్వ కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ టీచర్స్, వర్కర్స్ జెఎసి చైర్మన్ ఎవి.నాగేశ్వరరావు అన్నారు. గుంటూరు ప్రభుత్వ వైద్యశాల ప్రాంగణంలో పారా మెడికల్ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వి.రమేష్‌బాబుతో కలిసి ఆయన గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల రాష్ట్ర క్యాబినెట్‌లో ఆప్కాస్‌ను రద్దు చేసి, పాత విధానంలో ఏజెన్సీలకు అప్పగిస్తున్నట్లు తెలిసిందని, ఈ నిర్ణయం దుర్మార్గమైందని తెలిపారు. రాష్ట్రంలోని 2.5 లక్షల మంది ఉద్యోగులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. గతంలో ఏజెన్సీల నిర్వహణలో ఉద్యోగులకు సకాలంలో వేతనాలు అందేవి కావని, పిఎఫ్ డబ్బులు జమ చేయకుండా కోట్ల రూపాయలు దిగమింగారని, ప్రతి ఏటా రెన్యువల్ కోసం కమీషన్లు ఇచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. అటువంటి విధానాన్ని ప్రభుత్వం మళ్లీ తేవాలని ప్రయత్నించడం సరికాదన్నారు. ఆప్కాస్‌కు ఒక్క శాతం కమీషన్ చెల్లిస్తుంటే, ఏజెన్సీలకు 4 శాతం చెల్లించాలని, దీని వల్ల ప్రభుత్వానికి ఏడాదికి రూ.1500 కోట్ల భారం పడుతోందని చెప్పారు. ప్రభుత్వం సంస్కరణలు తీసుకురావాలనుకుంటే అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, లేదా కాంట్రాక్ట్ విధానంలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఆప్కాస్ రద్దు చేస్తే లక్ష మంది ఉద్యోగులు ఆందోళన చేస్తారని హెచ్చరించారు. మార్చి 6న అధికారులకు వినతి పత్రాలు అందజేస్తామని, అప్పటికీ ప్రభుత్వం నిర్ణయం ఉపసంహరించుకోకపోతే ప్రత్యక్ష ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

లబ్ధిదారులతో మాట్లాడుతున్న మంత్రి ఫరూక్

నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేస్తాం

- రాష్ట్ర మంత్రి ఫరూక్

ప్రజాశక్తి-నంద్యాల అర్బన్

అర్హులైన లబ్ధిదారులకు తప్పకుండా న్యాయం చేస్తామని రాష్ట్ర న్యాయ శాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ హామీ ఇచ్చారు. నంద్యాల జిల్లా కేంద్ర సమీపంలోని కానాల గ్రామానికి చెందిన జగనన్న కాలనీ లబ్ధిదారులు గురువారం మంత్రి కార్యాలయం ముందు బైఠాయించి నిరసన తెలిపారు. దీంతో ఆ ప్రాంతమంతా ఉద్రిక్తంగా మారింది. పోలీసులు జోక్యం చేసుకొని ఇక్కడి నుంచి వెళ్లిపోవాలని చెప్పినా లబ్ధిదారులు వినిపించుకోలేదు. చివరకు లబ్ధిదారుల వద్దకు మంత్రి ఫరూక్ వచ్చి వారి సమస్యలను విన్నారు. గతంలో వైసిపి ప్రభుత్వం తమకు కేటాయించిన ఇళ్ల స్థలాలను ఇతరులకు కేటాయిస్తున్నారని, ఈ స్థలాల్లోకి రావద్దంటూ రెవెన్యూ అధికారులు పోలీసులతో భయభ్రాంతులకు గురి చేయిస్తున్నారని మంత్రికి తమ సమస్యను విన్నవించుకున్నారు. కాగా ప్రజలను అన్ని విధాలుగా ఆదుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. జగనన్న కాలనీ, ఇందిరమ్మ కాలనీలలో అర్హులైన లబ్ధిదారులకు తప్పకుండా స్థలాన్ని కేటాయించి, ఇల్లు కూడా నిర్మిస్తామని చెప్పారు. సోషల్ మీడియాలో వస్తున్న అవాస్తవాలను నమ్మవద్దని ప్రజలకు సూచించారు.

బంధన్ ఎంఎఫ్ నుంచి నిఫ్టీ నెక్ట్స్ 50 ఫండ్

న్యూఢిల్లీ : బంధన్ మ్యూచువల్ ఫండ్ కొత్తగా నిఫ్టీ నెక్ట్స్ 50 ఇండెక్స్ ఫండ్‌ను విడుదల చేసినట్లు తెలిపింది. ఇందులోని నిధులను నిఫ్టీ టాప్ 100 స్టాక్స్‌లో పెట్టుబడిగా పెట్టనుంది. ఈ ఎన్ఎఫ్‌ఓను ఫిబ్రవరి 13న తెరిచినట్లు.. 25న ముగించనున్నట్లు వెల్లడించింది. ఈ ఫండ్‌ను నిమిష్ సేత్ నిర్వహించనున్నారని పేర్కొంది. కనీస పెట్టుబడి రూ.1000గా నిర్ణయించింది. ఆ తర్వాత ఎంతమొత్తమయిన పెట్టవచ్చు. సిప్‌లో మాత్రం రూ.100 నుంచి అవకాశం కల్పించింది.

HDFC BANK
We understand your world

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్

[illegible]

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌కు తాకట్టు పెట్టిన సెక్యూరిటీల విక్రయానికి సంబంధించిన విక్రయ సమాచారం మరియు అవిశ్వాస నోటీసు.

[illegible] రికవరీ చేయడానికి 21 ఫిబ్రవరి, 2025న లేదా ఆ తర్వాత సెక్యూరిటీలను విక్రయించాలని/డిస్పోజ్ చేయాలని నిర్ణయించింది. రుణగ్రహీతలు మార్జిన్ అవసరంలో మరింత లోపాన్ని సృష్టించడానికి స్టాక్ మార్కెట్‌లో అస్థిరత కారణంగా ఎప్పుడైనా తాకట్టు పెట్టిన సెక్యూరిటీల విలువ మరింత పడిపోతే, ఈ విషయంలో తదుపరి నోటీసు లేకుండా బ్యాంకు తన అభీష్టానుసారం తాకట్టు పెట్టిన సెక్యూరిటీని క్యాలెండర్ రోజు ఒకటి (1) లోపు విక్రయిస్తుంది. రుణగ్రహీతలు ఏదైనా మిగిలిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడానికి, తాకట్టు పెట్టిన సెక్యూరిటీలను విక్రయించడం ద్వారా వచ్చిన మొత్తాన్ని సర్దుబాటు చేసిన తర్వాత బ్యాంకుకు బాధ్యత వహిస్తారు.

క్ర సం.	లోన్ అకౌంట్ నెం.	రుణగ్రహీతల పేరు	10 ఫిబ్రవరి, 2025 నాటికి బకాయి మొత్తం	విక్రయ నోటీసు తేదీ
1	XXXX4032	లక్ష్మీ వెంకటరమణ వారణాసి	33,945.32	11-ఫిబ్రవరి-2025
2	XXXX1709	పఠాన్ ముర్తుజా ఖాన్	1,15,173.50	11-ఫిబ్రవరి-2025
3	XXXX1981	జెట్టి కల్పన	2,56,933.21	11-ఫిబ్రవరి-2025
4	XXXX0538	సందీప్ కుమార్	53,482.00	11-ఫిబ్రవరి-2025
5	XXXX7930	కె నాగ కృష్ణ సత్య శ్రీనివాస్ ప్రసాద్	9,78,445.34	11-ఫిబ్రవరి-2025
6	XXXX3598	త్రినాథ్ సిగడమ్	9,67,646.00	11-ఫిబ్రవరి-2025
7	XXXX9570	ఎం దేవకృపా కనికరమ్మ	2,74,971.64	11-ఫిబ్రవరి-2025
8	XXXX2257	వెంకట్రావమ్మ గుంటుపల్లి	20,16,954.55	11-ఫిబ్రవరి-2025
9	XXXX0823	వట్టివెల్ల రంగబాబు	9,89,787.18	11-ఫిబ్రవరి-2025
10	XXXX7993	అలవాల బ్రహ్మారెడ్డి	82,041.00	11-ఫిబ్రవరి-2025
11	XXXX5479	మల్లెడి కనకలక్ష్మి	9,85,213.17	11-ఫిబ్రవరి-2025
12	XXXX7836	లక్ష్మీ కిరణ్మయి	2,124.11	11-ఫిబ్రవరి-2025
13	XXXX8310	శీలం రాజు	1,45,989.39	11-ఫిబ్రవరి-2025
14	XXXX3062	పెటేటి వెంకట రజని	8,08,720.00	11-ఫిబ్రవరి-2025
15	XXXX9621	ముడదల కృష్ణ మూర్తి	70,715.00	11-ఫిబ్రవరి-2025
16	XXXX7099	నియోటియా అంకిత్	93,858.00	11-ఫిబ్రవరి-2025
17	XXXX9490	పద్మనాభుని హరి	47,646.82	11-ఫిబ్రవరి-2025
18	XXXX1432	సూరిపోగుల ఉసేనప్ప	42,253.82	11-ఫిబ్రవరి-2025
19	XXXX6952	పాటి పుల్లమా	85,785.82	11-ఫిబ్రవరి-2025
20	XXXX2701	వెలువర్తి సత్యనారాయణమూర్తి	3,04,419.06	11-ఫిబ్రవరి-2025
21	XXXX3155	గాజులపల్లి బ్రహ్మయ్య ఆచారి	41,657.82	11-ఫిబ్రవరి-2025

తేది : 14.02.2025
ప్రదేశం : ఆంధ్రప్రదేశ్
సం/-
హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

కనీస వేతనాలు చెల్లించాలి

ఓఎన్‌జిసి కాంట్రాక్టు కార్మికుల ధర్నా

తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్

ఓఎన్‌జిసి కెజి బేసిన్‌లో పని చేస్తున్న కాంట్రాక్టు డ్రైవర్లకు కనీస వేతనాలు, ఫెయిర్ వేజ్ పాలసీ అమలు చేయాలని, అక్రమంగా తొలగించిన కార్మిక నాయకులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రాజమండ్రి అసెట్ కార్యాలయం వద్ద కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. ధర్నానుద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి.అరుణ్ మాట్లాడుతూ... ఓఎన్‌జిసి బేస్ కాంప్లెక్స్‌లో పని చేస్తున్న కాంట్రాక్టు డ్రైవర్ల కష్టాన్ని కాంట్రాక్టర్లు, ఒక యూనియన్ నాయకుడు దోచుకుంటున్నారని ఆరోపించారు.

ఓఎన్‌జిసి కెజి బేసిన్ రాజమండ్రి అసెట్‌లో 350 మందికిపైగా డ్రైవర్లు కాంట్రాక్టు వర్కర్లుగా పని చేస్తున్నారని తెలిపారు. యాజమాన్యంతో కాంట్రాక్టర్లు కుదుర్చుకున్న ఒప్పందంలోని నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారన్నారు. రెండేళ్ల క్రితం వరకూ నెలకు రూ.22 వేల నుంచి రూ.25 వేలు వేతనం అందుకునేవారని, కొత్త కాంట్రాక్టర్ వచ్చిన తరువాత రెండేళ్లుగా నెలకు రూ.14 వేలు మాత్రమే చెల్లిస్తున్నారని తెలిపారు. 2021లో కుదిరిన అగ్రిమెంట్ ప్రకారం కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన కనీస వేతనం రూ.27,248 ఇవ్వాల్సిఉంది. కానీ రూ.14 వేలు మాత్రమే చెల్లిస్తున్నారని తెలిపారు. నిబంధనల ప్రకారం వేతనాలు ఇవ్వాలని అడిగినందుకు నలుగురిని అక్రమంగా తొలగించారన్నారు. ఇంత దోపిడీ జరుగుతున్నా ఓఎన్‌జిసి అధికారులు పట్టనట్లు వ్యవహరించడం సరికాదన్నారు.

ఎమ్మెల్సీ ఐవి సంఘీభావం

కాంట్రాక్టు డ్రైవర్ల ధర్నాకు పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు హాజరై సంఘీభావం తెలిపారు. ఓఎన్‌జిసి వంటి కేంద్ర ప్రభుత్వ సంస్థల్లోనూ చట్టాలు, నిబంధనలు అమలు కాకపోవడం దారుణమన్నారు. కాంట్రాక్టరు తీరును ప్రశ్నించిన కార్మికులను తొలగించడం అన్యాయమన్నారు. తక్షణమే వారిని విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే పేపరు మిల్లు కార్మికులు, హార్లిక్స్ ఫ్యాక్టరీ కార్మికులు మద్దతు తెలిపారు. ధర్నాలో సిఐటియు, కెవిపిఎస్, హాస్పిటల్స్ యూనియన్, డివైఎఫ్ఐ నాయకులు పాల్గొని మద్దతు తెలిపారు..

రాజమండ్రి అసెట్ కార్యాలయం గేటు వద్ద ధర్నా నిర్వహిస్తున్న కార్మికులు

జలప్రవేశం చేసిన అశ్వ

'అశ్వ' జల ప్రవేశం

ప్రజాశక్తి -ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

విశాఖపట్నం నేవల్ డాక్‌యార్డులో మూడో 25టీ బొల్లార్డ్ పుల్ (బిపి) టగ్ అశ్వ బుధవారం జలప్రవేశం చేసింది. ఈ సందర్భంగా రియల్ అడ్మిరల్ కె శ్రీనివాసన్ మాట్లాడుతూ కోల్‌కత్తాలోని మెసర్స్ టిటాగర్ రైల్ సిస్టమ్స్ లిమిటెడ్ (టిఆర్ఎస్ఎల్)తో 2021 నవంబర్ 12న కుదుర్చుకున్న ఒప్పందంలో భాగంగా ఈ టగ్‌ను అందించారని తెలిపారు. నేవల్ రూల్స్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఇండియన్ రిజిస్టర్ ఆఫ్ షిప్పింగ్ (ఐఆర్ఎస్)కు అనుగుణంగా ఈ టగ్‌లను దేశీయంగా రూపొందించారని వివరించారు. పరిమిత జలాల్లో బెర్టింగ్, అన్ బెర్టింగ్, విన్యాసాల సమయంలో నావికాదళ నౌకలు, జలాంతర్గాములకు సహాయం అందించడానికి భారత నావికాదళం ఉపయోగించే టగ్‌లను షిప్‌యార్డ్ విజయవంతంగా డెలివరీ చేసిందని పేర్కొన్నారు. యాంకరేజ్ వద్ద ఉన్న నౌకలకు ఈ టగ్ అగ్నిమాపక మద్దతును కూడా అందిస్తుందని తెలిపారు.

సనాతనం ముసుగులో రాజకీయం

- టిటిడి మాజీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి

ప్రజాశక్తి - తిరుపతి సిటీ

శ్రీవారి లడ్డూలో కల్తీ నెయ్యి కలిసిందని సిబిఐ తన రిమాండ్ రిపోర్టులో ఎక్కడా పేర్కొనలేదని, సనాతన ముసుగులో రాజకీయం చేసి, ప్రత్యర్థుల పార్టీలను నాశనం చేయాలని టిడిపి కూటమి ప్రభుత్వం చూస్తోందని టిటిడి మాజీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి విమర్శించారు. ఇది తమపై నింద కాదని, శ్రీవారిపై నింద మోపడమేనన్నారు. గురువారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. సనాతన ధర్మానికి విఘాతం కలిగితే తాను ముందుంటానని చెప్పిన పవన్ ఇప్పుడు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు.

తిరుమల పవిత్రతకు భంగం కలిగిందని ఆనాడు వైఎస్ఆర్ ప్రభుత్వంపై ఆరోపణలు చేశారని, ఇప్పుడు ముంతాజ్ హోటల్‌కు సిఎం చంద్రబాబు అనుమతులు ఎలా ఇచ్చారని, వాటిని రద్దు చేయాలన్నారు. సనాతనం ముసుగులో దేవాలయ పవిత్రతను దిగజార్చుతున్నారని పవన్‌కల్యాణ్‌పై మండిపడ్డారు. గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్టును ఖండించారు.

సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యాఖ్యలు విచారకరం

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పేద ప్రజలకు రాజకీయ పార్టీలు ప్రకటించే ఉచితాలను వ్యతిరేకిస్తూ, వారిని పరాన్న జీవులుగా పేర్కొంటూ సుప్రీకోర్టు ధర్మాసనం వ్యాఖ్యలు చేయడం పట్ల సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ విచారం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజల ఆదాయాన్ని కొల్లగొట్టి, వేల కోట్లు బ్యాంకులకు ఎగనామం పెట్టి విదేశాలకు పారిపోయిన అసలైన సోమరిపోతుల గురించి ఏనాడైనా కోర్టులు మాట్లాడం జరిగిందా అని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వాలు, కార్పొరేట్ శక్తులకు రుణాలు మాఫీ చేస్తున్నప్పుడు తప్పుబట్టారా, దేశ ప్రగతికి నష్టం కలిగించే నిజమైన సోమరిపోతులను వదిలేసి పేద ప్రజలపై చేసిన వ్యాఖ్యలు ఫ్యూడల్ భావాలతో చేసినవిగా గోచరిస్తుందని తెలిపారు.

వెలువడినవి

నెల్లూరు జిల్లా కమ్యూనిస్టు ఉద్యమం
అమరవీరులు
పోరాట యోధులు
రూ. 300/-

ఉద్యమపథంలో నేను
జక్కావెంకయ్య
రూ. 120/-

ఉద్యమాల శిఖరం
ఉద్దరాజు రామం
రూ. 250/-

ప్రజా గానం
సామాజిక ఉద్యమ గీతాలు
రూ. 125/-

ప్రతులకు
ప్రజాశక్తి బుక్‌హౌస్
డోరు నెం.27-1-54, కారల్‌మార్క్స్‌రోడ్, విజయవాడ - 2
ఫోన్ : 9490099061, 9490099057

బ్రాంచీలు
విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, కర్నూలు
visit : www.psbh.in

kotak

కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : 27 బికెసి, సి 27, జి బ్లాక్, బాంద్ర కుర్ల కాంప్లెక్స్, బాంద్ర (ఈ), ముంబయి-400051
కార్పొరేట్ కార్యాలయం : కొటక్ ఇన్ఫినిటి, బిల్డింగ్ నెం.21, ఇన్ఫినిటి పార్క్, జనరల్ ఏ.కే వైద్య మార్గ్, మలాడ్ (ఈ), ముంబాయి-400097 www.kotak.com

వేలం-నోటీసు

క్రింద పేర్కొన్న ప్రకారం, దిగువ తెలిపిన రుణగ్రహీత/లు బంగారు ఆభరణాలు/వస్తువులను సెక్యూరిటీగా పెట్టి బంగారు రుణ సదుపాయం పొంది ఉన్నారు. బాకీ మొత్తాలు మరియు వాయిదాలను తిరిగి చెల్లించడంలో రుణగ్రహీత/లు విఫలమైనారు మరియు బాకీ మొత్తాలు తిరిగి చెల్లించుటకు రుణగ్రహీతలను పిలుస్తూ నోటీసులను జారీ చేయడమైనది. అయినప్పటికి, రుణగ్రహీత/లు బాకీ మొత్తాలను తిరిగి చెల్లించుట/క్లియర్ చేసుకోవడంలో విఫలమైనందున బ్యాంకు పేరునా తాకట్టుగా ఉన్న బంగారు ఆభరణాలను బ్యాంకు స్వాధీనపరుచుకొని వేలం వేస్తుంది.

దిగువ పేర్కొన్న బంగారు ఆభరణాల వేలం తేది/తర్వాత ఇక్కడ నిర్వహించబడుతుంది :-
తేది : 24-ఫిబ్రవరి-2025 సమయం : ఉ.11.00 గం.లకు, ప్రదేశం : సంబంధిత శాఖ ఆవరణలు

ఎపిపిఎల్ఎపిపిసి	పార్టీ పేరు	రాష్ట్రం	ఉప ప్రదేశం	శాఖ పేరు	స్థూల బరువు	వేలం తేది
GLN3549840	జి జయశ్రీ	ఆం.ప్ర	విజయవాడ	రామచంద్రాపురం	286.00	24-02-2025 తేదిన/తరువాత
GLN3578737	పాలమరశెట్టి నరేంద్రబాబు	ఆం.ప్ర	విజయవాడ	రాంనగర్	156.20	24-02-2025 తేదిన/తరువాత
GLN3476952	ఈశంపల్లి శివకృష్ణ	ఆం.ప్ర	విజయవాడ	సత్యనారాయణపురం	152.00	24-02-2025 తేదిన/తరువాత
GLN3563855	సరిపిల్లి తవిటి నాయుడు	ఆం.ప్ర	విజయవాడ	గాజువాక	126.70	24-02-2025 తేదిన/తరువాత
GLN3499892	పలుగుళ్ల మాధవి	ఆం.ప్ర	విజయవాడ	గిద్దలూరు	113.40	24-02-2025 తేదిన/తరువాత
GLN3449252	బొల్లె సాయి కృష్ణ	ఆం.ప్ర	విజయవాడ	మెయిన్ రోడ్డు	104.70	24-02-2025 తేదిన/తరువాత
GLN3249104	సీతారామయ్య ఎ	ఆం.ప్ర	విజయవాడ	సత్యనారాయణపురం	110.80	24-02-2025 తేదిన/తరువాత
GLN3187446	నున్న కోటేశ్వరమ్మ	ఆం.ప్ర	విజయవాడ	గిద్దలూరు	99.60	24-02-2025 తేదిన/తరువాత
GLN3303362	ఆకుల రాజేశ్వరి	ఆం.ప్ర	విజయవాడ	సత్యనారాయణపురం	84.10	24-02-2025 తేదిన/తరువాత
GLN3181397	మమతా సాహు	ఆం.ప్ర	విజయవాడ	రాంనగర్	87.30	24-02-2025 తేదిన/తరువాత
GLN3578399	సత్యనారాయణ సోడసాని	ఆం.ప్ర	విజయవాడ	కాకినాడ	82.20	24-02-2025 తేదిన/తరువాత
GLN3311528	షకీర్ అలీ వి	ఆం.ప్ర	విజయవాడ	పుంగనూరు	76.10	24-02-2025 తేదిన/తరువాత
GLN3361521	ఇందుకూరి అరుణా భవాని	ఆం.ప్ర	విజయవాడ	రాంనగర్	48.60	24-02-2025 తేదిన/తరువాత
GLN3549537	సజ్జ లక్ష్మీనారాయణ	ఆం.ప్ర	విజయవాడ	తెనాలి	42.70	24-02-2025 తేదిన/తరువాత
GLN3556407	షేక్ ఇర్ఫాన్	ఆం.ప్ర	విజయవాడ	నరసరరావుపేట	48.20	24-02-2025 తేదిన/తరువాత
GLN3330199	అజ్జుగల్ల రవి	ఆం.ప్ర	విజయవాడ	మెయిన్ రోడ్డు	39.30	24-02-2025 తేదిన/తరువాత
GLN3554240	మట్టపల్లి శివయ్య	ఆం.ప్ర	విజయవాడ	నరసరరావుపేట	36.10	24-02-2025 తేదిన/తరువాత
GLN3576330	సయ్యద్ అన్వర్ నవాజ్	ఆం.ప్ర	విజయవాడ	సత్యనారాయణపురం	34.70	24-02-2025 తేదిన/తరువాత
GLN3515481	షేక్ దీనా వాలి	ఆం.ప్ర	విజయవాడ	మార్కాపురం	35.10	24-02-2025 తేదిన/తరువాత
GLN3357708	సజ్జ లక్ష్మీనారాయణ	ఆం.ప్ర	విజయవాడ	తెనాలి	34.90	24-02-2025 తేదిన/తరువాత
GLN3565857	యలమంచిలి అప్పారావు	ఆం.ప్ర	విజయవాడ	తాడేపల్లిగూడెం	33.00	24-02-2025 తేదిన/తరువాత
GLN3341357	పలిశెట్టి వంశీ	ఆం.ప్ర	విజయవాడ	కె టి రోడ్డు	31.10	24-02-2025 తేదిన/తరువాత
GLN3359319	షేక్ జిలానీ	ఆం.ప్ర	విజయవాడ	నరసరరావుపేట	38.10	24-02-2025 తేదిన/తరువాత
GLN3307665	కొప్పినేని శిరీష	ఆం.ప్ర	విజయవాడ	సత్యనారాయణపురం	28.70	24-02-2025 తేదిన/తరువాత
GLN3344418	పలిశెట్టి వంశీ	ఆం.ప్ర	విజయవాడ	కె టి రోడ్డు	27.50	24-02-2025 తేదిన/తరువాత
GLN2649462	గణప లక్ష్మణరావు	ఆం.ప్ర	విజయవాడ	వెంకోజిపాలెం	39.80	24-02-2025 తేదిన/తరువాత
GLN3551290	పసుపులేటి వెంకటేష్	ఆం.ప్ర	విజయవాడ	తెనాలి	25.80	24-02-2025 తేదిన/తరువాత
GLN3551610	దూదేకుల కార్తీక్	ఆం.ప్ర	విజయవాడ	మార్కాపురం	29.60	24-02-2025 తేదిన/తరువాత
GLN3414187	బత్తల రమణయ్య	ఆం.ప్ర	విజయవాడ	పోరుమామిళ్ల	22.64	24-02-2025 తేదిన/తరువాత
GLN3452900	ఎస్ నజీర్ అహ్మద్	ఆం.ప్ర	విజయవాడ	కర్నూలు	22.80	24-02-2025 తేదిన/తరువాత
GLN3307052	షేక్ అస్లాం	ఆం.ప్ర	విజయవాడ	సత్యనారాయణపురం	25.60	24-02-2025 తేదిన/తరువాత
GLN3318186	ఎస్ కృష్ణ మోహన్	ఆం.ప్ర	విజయవాడ	గాయత్రినగర్	27.00	24-02-2025 తేదిన/తరువాత
GLN3097068	పాకనాటి ఏసురాజు	ఆం.ప్ర	విజయవాడ	తాడేపల్లిగూడెం	23.40	24-02-2025 తేదిన/తరువాత
GLN3520755	జొన్నల రాజేష్	ఆం.ప్ర	విజయవాడ	తాడేపల్లిగూడెం	32.00	24-02-2025 తేదిన/తరువాత
GLN3567974	ఇ సుబ్బరత్నమ్మ	ఆం.ప్ర	విజయవాడ	పుంగనూరు	19.90	24-02-2025 తేదిన/తరువాత
GLN3309430	కొంచాడ అక్కల నాయుడు	ఆం.ప్ర	విజయవాడ	సత్యనారాయణపురం	21.10	24-02-2025 తేదిన/తరువాత
GLN3571653	బోయ తిమ్మరాజు	ఆం.ప్ర	విజయవాడ	ఆదోని	18.50	24-02-2025 తేదిన/తరువాత
GLN3310270	సతీపిడకల మన్మధ రావు	ఆం.ప్ర	విజయవాడ	లలిత నగర్	19.02	24-02-2025 తేదిన/తరువాత
GLN3371206	రైనేష్ జైన్	ఆం.ప్ర	విజయవాడ	కాకినాడ1	17.20	24-02-2025 తేదిన/తరువాత
GLN3037322	అమదాల భార్గవ్	ఆం.ప్ర	విజయవాడ	సత్యనారాయణపురం	21.60	24-02-2025 తేదిన/తరువాత
GLN3352051	కనుగుల శ్రీనివాసులు	ఆం.ప్ర	విజయవాడ	ఒంగోలు	24.00	24-02-2025 తేదిన/తరువాత
GLN3037004	బర్రి జయతేజ	ఆం.ప్ర	విజయవాడ	ద్వారకా నగర్	19.80	24-02-2025 తేదిన/తరువాత
GLN3366169	సయ్యద్ అన్వర్ నవాజ్	ఆం.ప్ర	విజయవాడ	సత్యనారాయణపురం	15.60	24-02-2025 తేదిన/తరువాత
GLN3373491	బాయి శెట్టి దేవప్రసాద్	ఆం.ప్ర	విజయవాడ	తాడేపల్లిగూడెం	16.80	24-02-2025 తేదిన/తరువాత
GLN3345085	బత్తుల రాజేశ్వరి	ఆం.ప్ర	విజయవాడ	మార్కాపురం	16.50	24-02-2025 తేదిన/తరువాత
GLN3555666	షేక్ ఖలీల్	ఆం.ప్ర	విజయవాడ	నంద్యాల	14.70	24-02-2025 తేదిన/తరువాత
GLN3459569	గోగుల పద్మజ	ఆం.ప్ర	విజయవాడ	గాజువాక	11.50	24-02-2025 తేదిన/తరువాత
GLN3138410	రేగానా శివకుమార్	ఆం.ప్ర	విజయవాడ	గాజువాక	14.30	24-02-2025 తేదిన/తరువాత
GLN3009104	మండల భాను సంతోష్ కుమార్	ఆం.ప్ర	విజయవాడ	లలితా నగర్	13.61	24-02-2025 తేదిన/తరువాత
GLN3368064	నల్ల మహేష్	ఆం.ప్ర	విజయవాడ	ద్వారకా నగర్	10.20	24-02-2025 తేదిన/తరువాత
GLN3094070	గార్లపాటి జగన్నాధం	ఆం.ప్ర	విజయవాడ	నరసరరావుపేట	11.60	24-02-2025 తేదిన/తరువాత
GLN3553370	గువ్వల శ్రీనివాసులు	ఆం.ప్ర	విజయవాడ	కర్నూలు	10.00	24-02-2025 తేదిన/తరువాత
GLN3504343	వీర్ల వెంకట రమణ	ఆం.ప్ర	విజయవాడ	మార్కాపురం	10.40	24-02-2025 తేదిన/తరువాత
GLN3541559	దారింగ్ల ప్రియాంక	ఆం.ప్ర	విజయవాడ	కదిరి	8.00	24-02-2025 తేదిన/తరువాత
GLN3225906	అతికినశెట్టి శ్రీను కొండలరావు	ఆం.ప్ర	విజయవాడ	ద్వారకా నగర్	8.25	24-02-2025 తేదిన/తరువాత
GLN3543980	వల్లెల చెన్నా రెడ్డి	ఆం.ప్ర	విజయవాడ	మార్కాపురం	8.90	24-02-2025 తేదిన/తరువాత

వేలం తేదిన రెండు ప్రస్తుత ఫోటోగ్రాఫ్‌లతో పాటు వెరిఫికేషన్ కొరకు ఒరిజినల్‌తో పాటు సంతకం మరియు చిరునామా గల వారి ఫోటో-ఐడెంటిటీ కాపీని సమర్పించగలరని బిడ్డర్లను అభ్యర్థించడమైనది. బిడ్డర్లకు ఎటువంటి నోటీసు ఇవ్వకుండా వేలం ను రద్దు లేదా వేలం యొక్క ప్రదేశం/తేది/సమయం మార్చే హక్కు బ్యాంకుకు కలదు.
వేలం ప్రక్రియకు అయ్యే ఖర్చు ఖాతాదారు ఖాతాకు డెబిట్ అవుతుంది. బిడ్ మొత్తం ఖాతా మొత్తం చెల్లించుటలో తక్కువైనట్లయితే ఖాతాదారుని నుండి మిగిలిన మొత్తంను వసూలు చేసే హక్కు బ్యాంకుకు కలదు.
వేలం యొక్క నియమాలు మరియు నిబంధనల సంబంధించి ఏవైనా పూర్తి వివరాల కొరకు, మీరు అవసరమైతే దిగువ తెలిపిన వ్యక్తి/లను సంప్రదించగలరు.

కొటక్ మహింద్రా బ్యాంక్ లిమిటెడ్.
ఫోన్- 9110330228

నిస్సాన్ - హోండా విలీనం తెగతెంపులు

టోక్యో : జపాన్‌కు చెందిన దిగ్గజ ఆటోమొబైల్ కంపెనీలు హోండా మోటార్ కో, నిస్సాన్ మోటార్ కార్పొరేషన్ విలీనం నిలిచిపోయింది. తమ వ్యాపారాలను ఒక్కటిగా చేయాలన్న నిర్ణయాన్ని ఉపసంహరించుకుంటున్నట్లు ఇరు కంపెనీలు ఓ ప్రకటనలో స్పష్టం చేశాయి. విలీన చర్చలపై ఇక ముందుకు వెళ్లకూడదని నిర్ణయించుకున్నట్లు గురువారం ప్రకటించాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పోటీని ఎదుర్కొనేందుకు ఈ దిగ్గజ కంపెనీలు విలీనమై ఓ సంయుక్త భాగస్వామ్య కంపెనీని నెలకొల్పాలని భావించినట్లు గతేడాది డిసెంబర్‌లో తెలిపాయి. ఇందులో నిస్సాన్ అనుబంధ సంస్థ అయిన మిత్సుబిషి మోటార్స్ కార్పొరేషన్ కూడా విలీనం చేసి మూడు సంస్థలూ కలిసి చర్చలు ప్రారంభించగా.. ఆదిలోనే విరమించుకోవడం వాహన పరిశ్రమలో పెద్ద చర్చనీయాంశం అయ్యింది.

ఏడో రోజూ కన్నీళ్లే..

- మార్కెట్ల పతనం కొనసాగింపు

న్యూఢిల్లీ : దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా ఏడో రోజూ మదుపర్లకు కన్నీళ్లు మిగిల్చాయి. విదేశీ ఇన్వెస్టర్ల నిధుల ఉపసంహరణ, బ్యాంకింగ్‌తో పాటు ఐటి షేర్లలో అమ్మకాల ఒత్తిడి నెలకొనడంతో గురువారం సెన్సెక్స్, నిఫ్టీలు నష్టాలను చవి చూశాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 31 పాయింట్ల నష్టంతో 76,139కి పడిపోగా.. ఎన్ఎస్ఇ నిఫ్టీ 14 పాయింట్లు తగ్గి 23,031 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో సెన్సెక్స్ ఏకంగా 751 పాయింట్లు పెరిగి 76,765 గరిష్ట స్థాయిని తాకినప్పటికీ.. మధ్యాహ్నం తర్వాత అమ్మకాల ఒత్తిడి చోటు చేసుకుంది. సెన్సెక్స్-30లో అదానీ పోర్ట్స్, ఇన్ఫోసిస్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్), ఎస్‌బిఐ, నెస్లే, టైటన్ తదితర స్టాక్స్ అధికంగా నష్టపోగా.. సన్ ఫార్మా, టాటా స్టీల్, బజాజ్ ఫిన్ సర్వ్, కోటక్ మహీంద్రా బ్యాంక్, జొమాటో షేర్లు అధికంగా లాభపడిన వాటిలో ముందు వరుసలో ఉన్నాయి. ఇంతక్రితం సెషన్‌లో రూ.5,963 కోట్ల ఈక్విటీలను విదేశీ సంస్థాగత మదుపర్లు తరలించుకుపోయారు.

శ్రీలంకలోని విద్యుత్ ప్రాజెక్టులకు అదానీ గుడ్‌బై

- విచారణ దెబ్బతో ముందస్తు జాగ్రత్త..!

న్యూఢిల్లీ : శ్రీలంకలోని పవన విద్యుత్ ప్రాజెక్టుల నుంచి వైదొలుగుతున్నట్లు అదానీ గ్రూపు వెల్లడించింది. ఇటీవల ఆ దేశ ప్రభుత్వం ఆయా ప్రాజెక్టుల కేటాయింపునపై సమీక్షా చేస్తోన్న నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యగా అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. శ్రీలంకలోని రెండు పవన విద్యుత్ ప్రాజెక్టుల నుంచి తప్పుకోవాలని కంపెనీ బోర్డు నిర్ణయం మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. శ్రీలంక ప్రభుత్వం కోరుకుంటే భవిష్యత్తులో సహకారం అందించడానికి సిద్ధంగా ఉన్నామని వెల్లడించింది. పవన విద్యుత్ కేంద్రాల ఏర్పాటు, విద్యుత్ పంపిణీకి అదానీ గ్రీన్‌తో గతంలో శ్రీలంక ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. రెండు పవన విద్యుత్ ప్రాజెక్టుల విలువ దాదాపు రూ.8500 కోట్లుగా ఉంది. ఇందులో తీవ్ర అనినీతి జరిగిందని అక్కడ ఆందోళనలు చెలరేగాయి. అవినీతి ఆరోపణల నేపథ్యంలో అదానీ సంస్థతో విద్యుత్ కొనుగోలు ఒప్పందాన్ని అధికారికంగా రద్దు చేసుకున్నట్లు శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసానయకే సర్కార్ ఇటీవలే ప్రకటించింది. గౌతమ్ అదానీ పవర్ పర్చేజ్ అగ్రిమెంట్లకు గాను అధికారులకు లంచం ఇచ్చారనే ఆరోపణల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు శ్రీలంక ఇంధన మంత్రిత్వ శాఖ అధికారిక వర్గాలు 2024 డిసెంబరులో వెల్లడించాయి. దీంతో అదానీ గ్రూప్‌నకు ఊహించని భారీ ఎదురుదెబ్బ తగిలినట్లయ్యింది. 2024 మేలో వాయువ్య ప్రాంతంలో ఇప్పటికీ నిర్మించని అదానీ పవన విద్యుత్ కేంద్రం నుంచి కిలోవాట్‌కు 0.0826 డాలర్ల చొప్పున విద్యుత్తును కొనుగోలు చేయడానికి ఇదివరకు ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. కాగా.. అక్కడి నూతన దిసానయకే ప్రభుత్వం స్థానిక ప్రాజెక్టులపై దర్యాప్తు ప్రారంభించింది. ఇందులో భాగంగా మొత్తం అదానీ ప్రాజెక్టును సమీక్షించడానికి ఒక కమిటీని ఏర్పాటు చేసింది. అదానీ ప్రతిపాదన ఖర్చులో దాదాపు మూడింట రెండు వంతుల ధరకే చిన్న పునరుత్పాదన ఇంధన సంస్థలు విద్యుత్తును అందిస్తున్నాయి. దీంతో అదానీ ఒప్పందంపై ఆ దేశంలో తీవ్ర వ్యతిరేకత నెలకొంది. ఈ క్రమంలో శ్రీలంకలో అవినీతిని నిర్మూలించి, దేశాన్ని వృద్ధి పథంలో నడిపిస్తాననే హామీకి అనుగుణంగా అదానీ ప్రాజెక్టులపై సమీక్ష ప్రారంభించారు. లంచాలు ముట్టజెప్పి విద్యుత్ ఒప్పందాలు చేసుకుందని అదానీ గ్రూపునపై నవంబర్ 19న అమెరికాలో కేసు నమోదయిన విషయం తెలిసిందే. ఈ పరిణామాల క్రమంలో అదానీ గ్రూపు తాజా నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

వెలువడినవి

24వ మహాసభ రాజకీయ తీర్మానం ముసాయిదా
2025 జనవరి 17-19 తేదీల్లో కొల్‌కతాలో జరిగిన కేంద్ర కమిటీ ఆమోదించినది
రూ. 20/-

21 ఫిబ్రవరి 2025 రెడ్ బుక్స్ డే సందర్భంగా అధ్యయనానికి

రాజ్యం, విప్లవం
వి.ఐ.లెనిన్
రూ. 125/-

ప్రతులకు
ప్రజాశక్తి బుక్‌హౌస్
డోరు నెం.27-1-54, కారల్‌మార్క్స్‌రోడ్, విజయవాడ - 2
ఫోన్ : 9490099061, 9490099057

బ్రాంచీలు
విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు

సంపాదకీయం

అగ్రదేశాల కురచ బుద్ధి

తమ పనులు కచ్చితంగా, త్వరగా, నాణ్యంగా జరగటానికి అవసరమైన పనిముట్లను రూపొందించుకునే ప్రస్థానంలో మానవులు సాధించిన ప్రగతి అద్వితీయం. తొలినాళ్ల వేట ఉపాయాలు మొదలుకొని నేడు అత్యున్నత శాస్త్ర సాంకేతికత పరిజ్ఞానంగా చెప్పుకుంటున్న కృత్రిమ మేధ (ఎఐ) దాకా ఆవిష్కరణల పథం సాగుతూనే ఉంది. పనిముట్ల మీద ఎవరి ఆధిపత్యం ఉంటుందో – సమాజం మీద వాళ్ల పెత్తనమే చెల్లుబాటు అవుతుంది. అత్యంత వేగవంతమైన, ప్రభావశీలమైన కృత్రిమ మేధ మీద ఆజమాయిషీ, అదుపు, అందుకు అవసరమైన విలువల ప్రతిష్టాపన, సర్వజనీన శ్రేయస్సును కోరే విచక్షణ ఎలా ఉండాలి? ఏయే ప్రామాణికాలతో ఆ ప్రక్రియ సాగాలి? దేశాల మధ్య పరస్పర సహకారం, పారదర్శకత ఎలా ఉండాలి? ఇత్యాది కీలకమైన అంశాలపై చర్చించి, సమాధానాలు, పరిష్కారాలు చూపాల్సిన ఎఐ పారిస్ శిఖరాగ్ర సదస్సు పూర్తిస్థాయి ఫలితాలు ఇవ్వకుండానే ముగియటం నిరాశాజనకం. సదస్సు తీర్మానంపై భారత్, చైనా సహా 60 దేశాలు సంతకాలు చేసినప్పటికీ– అమెరికా, బ్రిటన్ దానికి దూరంగా ఉండడం వాటి పెత్తందారీ వైఖరికి నిదర్శనం. ఎఐ వంటి విస్తృత సాంకేతిక పరిజ్ఞానంపై తమ పట్టు సడలిపోకూడదన్న స్వార్థ బుద్ధికి సంకేతం.

విద్య, వైద్యం, పరిశోధన వంటి అనేక రంగాలను, శాస్త్ర సాంకేతిక అంగాలను విశేషంగా ప్రభావితం చేయగలిగిన కృత్రిమ మేధ అన్ని వైపులా పదునున్న కత్తి. వినియోగించేవారి ఉద్దేశాలను బట్టి ఫలితాలు, పర్యవసానాలూ ఉంటాయి. ప్రోది చేయబడిన సమాచారాన్ని ఎక్కడి నుంచైనా, ఎప్పుడైనా లూటీ చేయగలిగిన మతలబు ఇప్పుడున్న మెయిల్, వాట్సాప్, ఫేస్‌బుక్, ఆధార్ వంటి డేటా అనుసంధాన ప్రక్రియల్లో పుష్కలంగా ఉంది. గూగుల్ వంటి సెర్చి ఇంజన్లలో మన అన్వేషణ, గూగుల్ మ్యాపుల్లో మన సందర్శనల సమాచారం ఆధారంగా మన ఇష్టాయిష్టాలను, అలవాట్లను కార్పొరేట్ వాణిజ్య సంస్థలు సులభంగా గుప్పిట పట్టగలుగుతున్నాయి. తమ వ్యాపార ఉత్పత్తుల ప్రచారాన్ని మన మీద కుమ్మరించి, క్రమేణా వినియోగదారుల జాబితాలోకి బదలాయిస్తున్నాయి. ఇలాంటి సాంకేతిక వ్యవస్థ కన్నా అనేక వందల రెట్ల సామర్థ్యాన్ని, వేగాన్ని కలిగిన ఎఐ వేదికలు దుర్వినియోగం కావన్న గ్యారంటీ ఏముంది? వ్యక్తిగత గోప్యత, దేశ భద్రత, భిన్నాభిప్రాయాలకు అవకాశం కచ్చితంగా దొరుకుతుందన్న భరోసా ఏమిటి? ఎఐ పరిజ్ఞానం మీద కొన్ని దేశాలకో, సంస్థలకో గుత్తాధిపత్యం ఏర్పడితే తలెత్తే పరిణామాలకు ఎవరిది బాధ్యత? ఇలాంటి భయాందోళనలు, సందేహాలూ ముప్పిరిగొంటున్న సమయాన విస్తారమైన చర్చలూ, ప్రజాస్వామ్యబద్ధమైన నియమ నిబంధనలు చాలా అవసరం. వాటి మీద ప్రపంచ దేశాల ఏకీభావం చాలా ముఖ్యం. కానీ, సంతకానికి నిరాకరించటం ద్వారా అమెరికా, బ్రిటన్ దేశాలు ఐక్య కార్యాచరణకు అడ్డంకిగా మారాయి. ప్రపంచ ఉమ్మడి లక్ష్యాల నుంచి, తన బాధ్యత నుంచి వైదొలగిపోతూ అమెరికా ఈ వేదిక మీదా తన ఏకపక్ష వైఖరిని ప్రదర్శించటం ఆందోళనకరం.

కృత్రిమ మేధ ఆవిష్కరణకు, అభివృద్ధికి వేల కోట్ల రూపాయల పెట్టుబడి, ఏళ్ల తరబడిన కృషీ అవసరమని అమెరికా, బ్రిటన్ వంటి అగ్ర దేశాలూ, కార్పొరేట్ కంపెనీలూ ప్రపంచానికి బోధిస్తే– కొద్ది పెట్టుబడితోనే ఆ పనిని సాకారం చేయొచ్చని చైనా ఇటీవల చాటి చెప్పింది. డీప్‌సీక్ ఆవిష్కరణ ద్వారా సంచలనం కలిగించింది. మెయిల్ మొదలుకొని అన్ని రకాల డిజిటల్ వేదికలను సొంతంగా నిర్మించుకున్న చైనా తన సొంత ముద్రను కాపాడుకుంటోంది. సమాచార సేకరణ, అమ్మకం పెద్ద వ్యాపారంగా మారిన ప్రస్తుత కాలంలో– సొంత సమాచార వ్యవస్థల నిర్మాణం, నిర్వహణ, నియంత్రణలో మనమూ ముందడుగు వేయాలి. గతాన్ని, చరిత్రను వక్రీకరించే సాధనంగా టెక్నాలజీని వాడడమే గొప్పనుకునేలా మన పాలకులు యువతరాన్ని సంకుచిత కూపంలోకి నెడుతున్నారు. శాస్త్రీయ విద్యను, ఆధునిక దృక్పథాన్ని, ప్రజాస్వామిక వాతావరణాన్ని పెంపొందించటం ద్వారా మాత్రమే శాస్త్ర సాంకేతిక రంగాల్లో విజయాలు సాధించగలం. విచక్షణ, వివేచన, మానవీయతతో కూడిన సమున్నత, సమానత్వ భావనలతోనే కృత్రిమ మేధకు అర్థమూ పరమార్థమూ చేకూరతాయి. ఆ దిశగా పాలకులు ఆలోచించాలి.

మంచి మాట

కార్మిక వర్గం విజ్ఞానం, తెలివితేటలు గడించినప్పుడు మాత్రమే... వారు తమ స్వంత రాజకీయ, పారిశ్రామిక స్వాతంత్ర్య సమస్యను పరిష్కరించుకోగలుగుతారు.

- లీనా మార్రో లెవిస్, అమెరికా సోషలిస్టు పార్టీ నాయకురాలు.

గ్రీన్ ఎనర్జీ హబ్ ఎవరి కోసం?

రాయలసీమ నుంచి ఉత్తరాంధ్ర వరకు 1,200 కిలోమీటర్ల 'గ్రీన్ ఎనర్జీ కారిడార్' ఏర్పాటు చేయాలని చంద్రబాబు ప్రభుత్వం భావిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నెట్‌వర్క్‌కు మించి రాయలసీమలో విద్యుత్ ఉత్పత్తి అవుతున్నందున గ్రీన్ కారిడార్ తప్పనిసరి అని ప్రభుత్వం చెబుతున్నది. ఈ కారిడార్ కోసం రూ.17,000 కోట్లు అవసరమవుతుందని, ఇందులో 40 శాతం కేంద్రం సమకూర్చాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు పంపింది. రూ.పది వేల కోట్లు ఖర్చు చేసి గ్రీన్ కారిడార్ ఏర్పాటుకు సిద్ధపడుతున్న రాష్ట్ర ప్రభుత్వం రాయలసీమ ప్రధాన సాగు నీటి వనరుగా వున్న తుంగభద్ర డ్యామ్‌కు కొత్త గేట్లు అమర్చడానికి, హంద్రీ నీవా కాలువ వెడల్పు చేయడానికి మాత్రం డబ్బులు లేవంటుంది. పాలకుల దృష్టిలో అభివృద్ధి అంటే కార్పొరేట్ కంపెనీల అభివృద్ధి అనడానికి ఇంతకన్నా నిదర్శనం ఏం కావాలి?

లక్షల ఎకరాల భూమిని కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతున్నందుకు ఇక్కడ జరుగుతున్న విద్యుత్ ఉత్పత్తిలో రాయలసీమకు వాటా ఇచ్చి వినియోగదారులకు చౌకగా ఇస్తారా? వీటిలో వచ్చే ఉద్యోగాల సంఖ్య అతి తక్కువ. ఆ ఉద్యోగాలు కూడా ఇతర రాష్ట్రాల వారికి ఇస్తున్నారు. రైతుల చేతుల్లో వుండాల్సిన భూమి ఇలా కార్పొరేట్ కంపెనీల చేతుల్లోకి పోయిన తర్వాత ఈ ప్రాంతం ఎలా అభివృద్ధి జరుగుతుంది? భూమి, గాలి, నీరు, ఎండ, సహజ వనరులను దోచుకుని ఎక్కడో వున్న ముంబాయి, గుజరాత్ కంపెనీలు లాభపడుతూ...విద్యుత్ ఒప్పందాల పేరుతో రాష్ట్ర ప్రజలపై అదనపు భారాలు వేస్తున్న సత్యం కళ్ళ ముందు కనిపిస్తుంటే గ్రీన్ ఎనర్జీ ద్వారా రాయలసీమను అభివృద్ధి చేస్తామనడం వంచన కాదా?

విశ్లేషణ

వి. రాంభూపాల్

రాయలసీమను 'గ్రీన్ ఎనర్జీ హబ్'గా, 'హార్టికల్చర్ హబ్'గా మారుస్తానని ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి పదే పదే చెబుతున్నారు. ఈ ప్రాంతంలో పండే రకరకాల పళ్ళను అంతర్జాతీయ మార్కెట్‌కు తరలించి రాయలసీమ పేరు ప్రపంచవ్యాప్తంగా వినిపిస్తానంటున్నారు. శ్రీసత్యసాయి జిల్లాలోని చిత్రావతి ప్రాజెక్టు దగ్గర 600 మెగావాట్ల అదాని పంప్డ్ స్టోరేజి ప్రాజెక్టు నుండి 600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసి రాయలసీమ జిల్లాల మీదుగా 250 కి.మీల ప్రత్యేక ట్రాన్స్‌మిషన్ ద్వారా దేశవ్యాప్తంగా వెలుగులు నింపుతానంటున్నారు. గోదావరి జలాలను బనకచర్ల ద్వారా రాయలసీమకు తెచ్చి ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామంటున్నారు. గతంలో బిజెపి వారు రాయలసీమ డిక్లరేషన్ ద్వారా రతనాల సీమగా మారుస్తామన్నారు. అధికార వికేంద్రీకరణ చేసి రాయలసీమను అభివృద్ధిలో పరుగులెత్తిస్తానని జగన్‌మోహన్‌రెడ్డి చెప్పారు. రాష్ట్ర విభజన చట్టంలోని కడప ఉక్కు, బెంగళూరు–హైదరాబాద్ కారిడార్, కేంద్ర పరిశ్రమలు ఇలా ఒక్కటేమిటి ఈ ప్రాంత అభివృద్ధికి ఎన్నెన్ని మాటలు చెప్పారు! ఒక్క రాయలసీమకే కాదు. వెనుకబడిన ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు ఈ పార్టీల నేతలంతా పోటీలు పడి మాటల గారడీలు చేశారు. చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం కొత్తగా ఎత్తుకున్న రాయలసీమ గ్రీన్ ఎనర్జీ వల్ల రాయలసీమ ఏ రంగంలో అభివృద్ధి చెందుతుందో పాలకులు చెప్పాలి. 12 శాతం సాగుభూమికి మాత్రమే నీరందే అవకాశమున్న రాయలసీమ జిల్లాలకు సాగునీరు వస్తుందా? పారిశ్రామిక, సేవా రంగాల్లో అథమ స్థానాల్లో వున్న ఈ జిల్లాలు పై స్థానాలకు చేరుతాయా? నిరుద్యోగం తగ్గుతుందా? వలసలు, ఆత్మహత్యలు ఆగుతాయా? ప్రజల బ్రతుకులు ఎలా మారతాయో పాలకులు చెప్పాలి. ఈ నెలలో కర్నూలు జిల్లా కోసగి మండలం పల్లెపాడు గ్రామంలో 1,500 కుటుంబాలకుగాను 1,100 కుటుంబాలు వలసలు వెళ్లినట్లు, ఆదోని, కోడుమూరు, ఎమ్మిగనూరు మండలాల నుండి 3,400 కుటుంబాలు పిల్లలను చదువులు మాన్పించి, ముసలివారిని ఒంటరిగా ఇంటిదగ్గర వదిలి పని కోసం పొట్ట చేతబట్టుకుని సుమారు 500 కి.మీటర్లు వెళ్ళినట్లు ఈ నెల 12వ తేదీ ఆంధ్రజ్యోతి పత్రిక రాసింది. అనంతపురం జిల్లాలో రైతులు పండించిన మిరప, పప్పుశెనగ, జొన్న ధరలు గత మూడు వారాల్లో సగానికి సగం తగ్గిపోవడంతో ఐదుగురు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. శ్రీసత్యసాయి జిల్లా రేషన్‌కార్డు లబ్ధిదారుల్లో 25 శాతం మంది కర్ణాటక, కేరళ రాష్ట్రాలకు ఇప్పటికే వలసలు వెళ్ళారు. కడప, అన్నమయ్య జిల్లాల నుండి అరబ్ దేశాలకు వెళ్లే వారి సంఖ్య పెరుగుతూనే వుంది. ఈ గ్రీన్ ఎనర్జీ ఈ సమస్యలను పరిష్కరిస్తుందా?

గ్రీన్ ఎనర్జీ పేరుతో భూముల లూటీ

ఈ జిల్లాల్లో అతి తక్కువ వర్షం వల్ల వేడి ఎక్కువగా వుంటుంది. దానికి తోడు రాత్రి, పగలు గాలులు ఎక్కువగా వుంటాయి. అందువల్ల సోలార్, గాలిమరల విద్యుత్ ఉత్పత్తి గత పది సంవత్సరాల్లో భారీగా పెరిగింది. 2022–23 నాటికి డిస్కమ్ (డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్) పరిధిలో 3,755.26 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. అలాగే 3,693.55 మెగావాట్ల విద్యుత్ గాలిమరల ద్వారా ఉత్పత్తి జరుగుతుంది. గతంలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఒక్క 'ఇండోసోల్' కంపెనీకి సోలార్ విద్యుత్ తయారీ కోసం 17,633 ఎకరాలు కేటాయించింది. ఇందులో 12,198 ఎకరాలు ఎకరం 31 వేల రూపాయలతో రైతులతో లీజు ఒప్పందాలు చేసుకునే ఏర్పాటు చేసింది. 2023లో విశాఖపట్నంలో జరిగిన పారిశ్రామిక సదస్సులో అదాని, అంబానీ తదితరుల కంపెనీలతో 38 గిగావాట్ల రెన్యువబుల్ ఎనర్జీ ఒప్పందాలు చేసుకుంది. ఒక మెగావాట్ సోలార్ విద్యుత్ ఉత్పత్తికి కనీసం ఐదెకరాల భూమి కావాలి. అంటే ఒక గిగావాట్‌కు 5 వేల ఎకరాలు కావాలి. 38 గిగావాట్లకు అవసరమైన 1,90,000 ఎకరాల భూమిని (కర్నూలు జిల్లాలో 31,450 ఎకరాలు, అనంతపురం జిల్లాలో 29,983, కర్నూలు జిల్లాలో 29,549, ప్రకాశం జిల్లాలో 9,630 ఎకరాలు మొత్తం 1,00,612 ఎకరాలు) ఈ కంపెనీలకు ఇవ్వడానికి నాటి ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుంది. మొత్తంగా అదాని కంపెనీకి 75,000 ఎకరాలు, అంబానీ కంపెనీకి 46,555 ఎకరాల భూమిని ఇవ్వడానికి గత ప్రభుత్వం అంగీకరించింది, ఈ ప్రభుత్వం ఆ ఒప్పందాలను కొనసాగిస్తున్నది.

కర్నూలు జిల్లాలోని కొలిమిగుండ్ల, అనంతపురం జిల్లాలోని కళ్యాణదుర్గం, శ్రీసత్యసాయి జిల్లాలోని పుట్టపర్తి, కడప జిల్లాలోని బద్వేల్ ప్రాంతాల్లో నాలుగు 'పునరుత్పాదక ఇంధన కేంద్రాలు' ఏర్పాటు చేయాలని, అందుకు లక్ష ఎకరాల భూమిని గుర్తించినట్లు ఇంధన శాఖ అధికారులు కేంద్ర విద్యుత్ అథారిటీకి లేఖలు పంపారు. ఎవరి సొమ్ము ఎవరు ఎవరికి దానం చేస్తున్నారు. ఈ ప్రాంతంలో వర్షాభావం వల్ల పంటలు పండక పోవడాన్ని అవకాశంగా తీసుకుని చౌకగా సోలార్ కంపెనీలకు లక్షల ఎకరాల భూములు కట్టబెడుతున్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా ఇదే విధానం అమలవుతున్నది. తాజాగా ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం ఒక్క అనంతపురం జిల్లాలోనే ఏకంగా 1478 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి అంటే 7,390 ఎకరాలను సోలార్, విండ్ ప్రాజెక్టులకు ఇస్తున్నారు. ఈ ఒప్పందాలు ఒకే డైరెక్టర్లు వున్న మూడు కంపెనీలతో (అనంతపురం రెన్యువబుల్ ప్రైవేట్ లిమిటెడ్, ఆస్పిరి ప్రైవేట్ లిమిటెడ్, కడప రెన్యువబుల్ ప్రైవేట్ లిమిటెడ్‌లు) కావడం మరో వింత! ఇలా లక్షల ఎకరాల భూమిని కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతున్నందుకు ఇక్కడ జరుగుతున్న విద్యుత్ ఉత్పత్తిలో రాయలసీమకు వాటా ఇచ్చి వినియోగదారులకు చౌకగా ఇస్తారా? వీటిలో వచ్చే ఉద్యోగాల సంఖ్య అతి తక్కువ. ఆ ఉద్యోగాలు కూడా ఇతర రాష్ట్రాల వారికి ఇస్తున్నారు. రైతుల చేతుల్లో వుండాల్సిన భూమి ఇలా కార్పొరేట్ కంపెనీల చేతుల్లోకి పోయిన తర్వాత ఈ ప్రాంతం ఎలా అభివృద్ధి జరుగుతుంది? భూమి, గాలి, నీరు, ఎండ, సహజ వనరులను దోచుకుని ఎక్కడో వున్న ముంబాయి, గుజరాత్ కంపెనీలు లాభపడుతూ...విద్యుత్ ఒప్పందాల పేరుతో రాష్ట్ర ప్రజలపై అదనపు భారాలు వేస్తున్న సత్యం కళ్ళ ముందు కనిపిస్తుంటే గ్రీన్ ఎనర్జీ ద్వారా రాయలసీమను అభివృద్ధి చేస్తామనడం వంచన కాదా?

పేదలకు పంచేందుకు భూములు లేవా!

భూమి లేని నిరుపేదలకు, దళితులకు భూములు పంపిణీ చేయమంటే భూములు ఎక్కడున్నాయని పాలకులు, వారి అనుయాయులు ఎదురు ప్రశ్నలు వేస్తారు. కార్పొరేట్ కంపెనీలకు ఇవ్వడానికి ఎక్కడి నుండి వచ్చాయి? కౌలు రైతుల సంక్షేమానికి తోడ్పడే చట్టం చేయడానికి చేతులు రాని పాలకులు ఈ కంపెనీలకు మాత్రం మధ్యవర్తిత్వం చేసి, భరోసా ఇచ్చి భూములను లీజుకు ఇప్పిస్తున్నారు. అనంతపురం జిల్లాలో మొత్తం సాగు భూమిలో దళితుల దగ్గర వున్నది కేవలం 6.51 శాతం కాగా, గిరిజనుల దగ్గర వున్నది 2.2 శాతం భూమి మాత్రమే. దళిత, గిరిజనుల్లో అత్యధిక మంది భూమి లేని నిరుపేదలు. వృత్తుల మీద ఆధారపడిన వెనుకబడిన కులాల వారి పరిస్థితి కూడా ఇంతకంటే మెరుగ్గా లేదు. గ్రీన్ ఎనర్జీ పేరుతో ఇప్పటి వరకు ఇచ్చిన, ప్రస్తుతం ఇస్తున్న సుమారు మూడు లక్షల ఎకరాల భూమి లేని నిరుపేదలకు ఐదెకరాల చొప్పున పంచితే 60 వేల కుటుంబాలకు భూమి దక్కుతుంది. తద్వారా వలసలు ఆగుతాయి. రాయలసీమ అభివృద్ధి చెందుతుంది. ఇళ్ల స్థలాలు లేని పేదలు ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకుంటే శత్రుదేశాల మీద యుద్ధం చేసినట్లు వాటిని యంత్రాలతో తొలగించే గత, ప్రస్తుత ప్రభుత్వాలు టిడ్కో, జగనన్న ఇళ్ల పేర్లతో ప్రభుత్వ, శివాయి జమా భూములను స్వాధీనం చేసుకున్నాయే తప్ప ఇళ్ళను మాత్రం పూర్తి చేయలేదు. దళిత, గిరిజనుల చేతుల్లో వుండాల్సిన అసైన్డ్ భూములను అక్రమంగా, దౌర్జన్యంగా, ప్రలోభ పెట్టి స్వాధీనం చేసుకున్న పెత్తందారుల కోసం శాశ్వత భూ యాజమాన్య హక్కులు ఇవ్వడానికి గత వైసిపి ప్రభుత్వం ఫ్రీ హోల్డ్ భూముల చట్టం పేరుతో 2023 డిసెంబరు 19న జీవో నెం 596 విడుదల చేసి భూ చట్ట సవరణ చేసింది. ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని రాష్ట్రంలో 39,398.07 ఎకరాల అసైన్డ్ భూములను నెల రోజుల్లోనే రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఇందులో ఒక్క నంద్యాల జిల్లాలో 15,497 ఎకరాలు, కర్నూలులో 4,862, శ్రీసత్యసాయి జిల్లాలో 5,000 ఎకరాల భూమి రిజిస్టర్ అయ్యిందంటే గ్రామీణ పెత్తందారీ రాబందులు అసైన్డ్ భూమిని ఎలా అక్రమంగా అనుభవిస్తున్నారో అర్థమవుతుంది. అనంతపురం జిల్లాలో కేవలం ఒక్క నెలలో 26 వేల ఎకరాల అసైన్డ్ భూమిని ఫ్రీ హోల్డ్ భూమిగా మార్చుకోగలిగారు. ఈ విధానం మీద రంకెలు వేసి అధికారంలోకి వచ్చిన టిడిపి, జనసేన, బిజెపి ఇప్పుడు నిమ్మకు నీరెత్తినట్లు మౌనంగా వుంటున్నాయి. తిరుపతి లడ్డు కల్తీ గురించి, సోషల్ మీడియా పోస్టుల మీద, రాజకీయ హత్య కేసు మీద వున్న శ్రద్ధలో ఒకటో వంతు కూడా ఈ భూముల పరాయీకరణ మీద లేకపోవడం పాలకుల స్వభావానికి నిదర్శనం. ప్రభుత్వ మద్దతుతో ఒకవైపు కార్పొరేట్ కంపెనీలు, మరోవైపు గ్రామ పెత్తందారులు ఇలా భూములను స్వాధీనం చేసుకుంటుంటే రాయలసీమ ఎలా అభివృద్ధి అవుతుంది?

రాయలసీమ నుంచి ఉత్తరాంధ్ర వరకు 1,200 కిలోమీటర్ల 'గ్రీన్ ఎనర్జీ కారిడార్' ఏర్పాటు చేయాలని చంద్రబాబు ప్రభుత్వం భావిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నెట్‌వర్క్‌కు మించి రాయలసీమలో విద్యుత్ ఉత్పత్తి అవుతున్నందున గ్రీన్ కారిడార్ తప్పనిసరి అని ప్రభుత్వం చెబుతున్నది. ఈ కారిడార్ కోసం రూ.17,000 కోట్లు అవసరమవుతుందని, ఇందులో 40 శాతం కేంద్రం సమకూర్చాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు పంపింది. రూ.పది వేల కోట్లు ఖర్చు చేసి గ్రీన్ కారిడార్ ఏర్పాటుకు సిద్ధపడుతున్న రాష్ట్ర ప్రభుత్వం రాయలసీమ ప్రధాన సాగు నీటి వనరుగా వున్న తుంగభద్ర డ్యామ్‌కు కొత్త గేట్లు అమర్చడానికి, హంద్రీ నీవా కాలువ వెడల్పు చేయడానికి మాత్రం డబ్బులు లేవంటుంది. పాలకుల దృష్టిలో అభివృద్ధి అంటే కార్పొరేట్ కంపెనీల అభివృద్ధి అనడానికి ఇంతకన్నా నిదర్శనం ఏం కావాలి?

/ వ్యాసకర్త సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు /

గుళ్ళ చుట్టూ తిరగడానికయ్యే ఖర్చు సంగతో!

గుళ్ళ చుట్టూ తిరిగే కార్యక్రమం నా వ్యక్తిగతం అని నిన్న ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రకటించారు. సరే! మనది సెక్యులర్ దేశం. సెక్యులర్ దేశంలో దేవుడు, మతం వ్యక్తిగతంగానే ఉంచుకోవాలి. అధికారికంగా ప్రభుత్వ ధనం పైసా కూడా ఖర్చు పెట్టరాదు. గుళ్లకు వెళ్లాలనుకుంటే సెలవు పెట్టుకొని, సొంత డబ్బుతో వెళ్ళాలి. అది నిజమైన సెక్యులర్ విధానం. మరి నిజంగా పవన్ కల్యాణ్ చేసేది వ్యక్తిగతం అయినట్లైతే అయన చుట్టూ కాపలా ఉండే రక్షణ వ్యవస్థ సంగతేంటి? వారికి చార్జీలు, భోజనం ఎవరు పెట్టుకుంటారు? దీనిపైన కూడా ఆయన వివరణ ఇస్తే బాగుంటుంది. ఈ రోజు ప్రధాని మొదలుకొని గవర్నర్లు, ముఖ్యమంత్రులు, ఐఎఎస్‌లు, ఐపీఎస్‌లు, చివరికి న్యాయమూర్తులు సైతం సెలవు దొరికితే చాలు...సెలవు లేకపోయినా పని దినాలలో కూడా అధికారికంగా గుళ్ల చుట్టూ, దొంగబాబాల ఆశ్రమాల చుట్టూ తిరుగుతూ సెక్యులరిజం అన్న మాటకు విలువ లేకుండా చేస్తున్నారు. కోట్లాది రూపాయల ప్రజాధనం తగలేస్తున్నారు. దీనిమీద ఒక పెద్ద చర్చ జరగాలి. సరే సనాతనాన్ని రక్షిస్తానని శపథం చేశారుగదా! దాని సంగతి ఎమిటి? అన్ని కులాల వారి, అన్ని మతాల వారి ఓట్లతో ఎన్నికైన మీరు (పవన్ కల్యాణ్) ఒక మతానికి చెందిన సనాతన ధర్మాన్ని రక్షిస్తానని శపథం తియ్యటం సబబా!! రాజ్యాంగ వ్యతిరేకం కాదా! రాజ్యాంగబద్ధంగా, ప్రజా ప్రతినిధిగా ఎన్నికైన వ్యక్తి సనాతన ధర్మాన్ని రక్షిస్తాననడం, గుళ్ళ చుట్టూ తిరగడం రాజ్యాంగ ధిక్కారం అవుతుంది. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా దొంగబాబాలకు సన్మానం చెయ్యటం ఎమిటి? ఈ మధ్య గణపతి సచ్చితానందకు (అసలు పేరు సత్యనారాయణ), మాడుగుల నాగఫణి శర్మకు సన్మానం చేశారు. వారి పూర్వ చరిత్ర ఏమిటో తెలుసా! ఇలా చెయ్యడం వలన ఆయన హోదా తగ్గుతుంది. ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళ్తాయి. ఇకనైనా ప్రజా ప్రతినిధులు రాజ్యాంగ సూత్రాలకు అనుగుణంగా పని చెయ్యాలి. ఇలాంటి పనులు చేసేటపుడు పదవులకు శెలవు పెట్టుకొని సొంత డబ్బుతో చెయ్యండి.

- నార్నె వెంకట సుబ్బయ్య

ఉక్రెయిన్ పోరు ముగిసేనా !

అమెరికా అధినేత డోనాల్డ్ ట్రంప్ బుధవారం నాడు రష్యా అధ్యక్షుడు వ్లదిమిర్ పుతిన్‌తో గంటన్నరపాటు ఫోన్లో చర్చలు జరిపారు. ఉక్రెయిన్ పోరును ముగించేందుకు సంప్రదింపులు ప్రారంభించేందుకు ఇద్దరూ అంగీకరించారు. ఇద్దరు నేతలూ సౌదీ అరేబియాలో భేటీ అయ్యే ముందు ఇరు దేశాల ప్రతినిధి వర్గాలు చర్చలు జరుపుతాయి. ఇదీ బుధ, గురువారాల నాటి వార్తల సారం. మరోవైపున అంతకు ముందు రోజు ఉక్రెయిన్ నేత జెలెన్స్కీ ఏమన్నాడు! ఉక్రెయిన్ లేకుండా ఉక్రెయిన్ గురించి చర్చలు కుదరవు. మా భూభాగాలను తిరిగి ఇస్తే దానికి బదులుగా మేము ఆక్రమించుకున్న కురుస్క్ ప్రాంతాన్ని రష్యాకు అప్పగిస్తాం అన్నాడు. ససేమిరా అది కుదిరేది కాదని రష్యా స్పష్టం చేసింది. ఏ సంప్రదింపుల్లో అయినా ఐరోపా, ఉక్రెయిన్‌కు భాగస్వామ్యం ఉండాల్సిందే. ఉక్రెయిన్ భద్రతకు గట్టి హామీ కావాలంటూ బ్రిటన్, ఫ్రాన్సు, జర్మనీతో సహా ఏడు నాటో కూటమి దేశాలు ఒక సంయుక్త ప్రకటనలో స్పష్టం చేశాయి. ఇదీ తాజా పరిస్థితి. అనేక చిక్కుముడులు వున్నందున దీన్నుంచి ఎలా ముందుకు పోయేదీ తెరమీద చూడాల్సిందే తప్ప ఊహించి చెప్పలేము.



తాను అధికారానికి వచ్చిన ఇరవై నాలుగు గంటల్లోనే ఉక్రెయిన్ పోరును ముగిస్తా అని ట్రంప్ చెప్పిన సంగతి తెలిసిందే. అయితే అది అంత తేలిక కాదని, ఒక వేళ ముగియాలన్నా కొన్ని నెలలు పడుతుందని అతగాడి యంత్రాంగం చెప్పిన తరువాత తీరు మారింది. తమ ఆయుధాలు అమ్ముకోవటానికి, లాభాలను కొనసాగించటానికి ఉక్రెయిన్ పోరు కొనసాగాలని అమెరికా ఆయుధ పరిశ్రమ ఒత్తిడి తెస్తున్నది. నిజానికి ఉక్రెయిన్ పోరుతో నిమిత్తం లేకుండానే నాటో కూటమి దేశాలు జిడిపిలో రెండు శాతం మొత్తాలను ఖర్చు చేయాలని ఎప్పటి నుంచో అమెరికా ఒత్తిడి తెస్తున్నది. ఐరోపా రక్షణకు తామెందుకు మూల్యం చెల్లించాలని తొలిసారి అధికారానికి వచ్చినపుడే ట్రంప్ ప్రశ్నించాడు.

తాను అధికారానికి వచ్చిన ఇరవై నాలుగు గంటల్లోనే ఉక్రెయిన్ పోరును ముగిస్తా అని ట్రంప్ చెప్పిన సంగతి తెలిసిందే. అయితే అది అంత తేలిక కాదని, ఒక వేళ ముగియాలన్నా కొన్ని నెలలు పడుతుందని అతగాడి యంత్రాంగం చెప్పిన తరువాత తీరు మారింది. తమ ఆయుధాలు అమ్ముకోవటానికి, లాభాలను కొనసాగించటానికి ఉక్రెయిన్ పోరు కొనసాగాలని అమెరికా ఆయుధ పరిశ్రమ ఒత్తిడి తెస్తున్నది. నిజానికి ఉక్రెయిన్ పోరుతో నిమిత్తం లేకుండానే నాటో కూటమి దేశాలు జిడిపిలో రెండు శాతం మొత్తాలను ఖర్చు చేయాలని ఎప్పటి నుంచో అమెరికా ఒత్తిడి తెస్తున్నది. ఐరోపా రక్షణకు తామెందుకు మూల్యం చెల్లించాలని తొలిసారి అధికారానికి వచ్చినపుడే ట్రంప్ ప్రశ్నించాడు. ఇప్పుడు కనీసం ఐదు శాతం ఉండాలని చెబుతున్నాడు. అమెరికా 3.4 శాతం, బ్రిటన్ 2.3, రష్యాకు దగ్గరగా ఉన్న పోలాండ్, బాల్టిక్ దేశాలు నాలుగు శాతానికి అటూ ఇటూగా ఖర్చు చేస్తున్నాయి. ఇదంతా రష్యాను బూచిగా చూపుతున్న ఫలితమే. ప్రతిదాన్నీ డాలర్లలో కొలుచుకొనే ట్రంప్‌కు ఉక్రెయిన్ సంక్షోభాన్ని పరిష్కరిస్తే అమెరికన్లకు నష్టమే తప్ప లాభం ఉండదు. అందువలన పుతిన్‌తో చర్చలు జరిపినా నిజంగా పరిష్కారానికి ట్రంప్ ముందుకు వెళతాడా అన్నది సందేహమే. ఇజ్రాయిల్–హమాస్ మధ్య కుదిరిన ఒప్పందానికి విఘాతం కలిగించే విధంగా గాజా ప్రాంతం నుంచి పాలస్తీనియన్లు ఈజిప్టు, జోర్డాన్ వెళ్లి ఆ ప్రాంతాన్ని తమకు అప్పగించాలని ట్రంప్ కోరటం చూస్తున్నదే. ఒక వైపు 2014కు ముందు ఉన్న స్థితి గురించి ఉక్రెయిన్ పట్టుబడితే అది వాస్తవికతకు దూరం అని, కొన్ని ప్రాంతాలను వదులుకోక తప్పదనే సందేశాన్ని అమెరికా ఇస్తున్నది. మరోవైపు విలువైన ఖనిజ సంపదలున్న ప్రాంతాలను తమకు అప్పగిస్తే ఉక్రెయిన్‌కు సాయం చేస్తామని కూడా అది బేరం పెట్టింది. దీనికి ఐరోపాలోని ధనిక దేశాలు అంగీకరిస్తాయా అంటే లేదు అని వేరే చెప్పనవసరం లేదు.

చర్చలు జరపాలన్న ట్రంప్ ప్రతిపాదనను రష్యా వ్యతిరేకించదు. చర్చలు, పరిష్కారం తన ఎజెండా ప్రకారం జరగాలని అది కోరుకుంటున్నది. నాటోను తమ దిశగా విస్తరించకూడదు. ఉక్రెయిన్‌కు చోటు కల్పించకూడదన్న హామీ కావాలని అది తొలి నుంచీ డిమాండ్ చేస్తున్నది. దానికి తిరస్కరించిన కారణంగానే గతంలో తనలో భాగంగా ఉన్న క్రిమియా ప్రాంతాన్ని 2014లో ఉక్రెయిన్ నుంచి విలీనం చేసుకున్నది. తూర్పు, దక్షిణ ప్రాంతాలలో తలెత్తిన వేర్పాటువాదానికి మద్దతు ఇచ్చి ఇప్పటి వరకు దాదాపు 20 శాతం ప్రాంతాన్ని తమ అదుపులోకి తెచ్చుకుంది. దానితో పోలిస్తే జెలెన్స్కీ చెబుతున్న కురుస్కు ప్రాంతాన్ని అసలు పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరమే లేదు. దాన్నుంచి అది వెనక్కు తగ్గటం తప్ప తురుపు ముక్కగా వాడే పరిస్థితిలో లేదు. ట్రంప్, అతని అధికార గణం ఆలోచన ప్రకారం నాటోలో ఉక్రెయిన్ చేరకూడదు. నిజంగా అదే జరితే జెలెన్స్కీ రాజకీయంగా ఆత్మహత్యకు పాల్పడినట్లే. చర్చలు జరిగి ఒప్పందం అంటూ కుదిరితే అది కేవలం సైనిక చర్య నిలుపుదలకే పరిమితం అయితే ఐరోపా దేశాల పరువు పోవటం ఖాయం. ఈ మాత్రం దానికి మూడేళ్లు ఎందుకు ప్రతిఘటించినట్లు అని జనం కూడా ప్రశ్నిస్తారు. ఇంతకాలం జెలెన్స్కీ సేనలు రష్యన్లను ఎదుర్కొంటున్నాయంటే అవి ఇచ్చిన ఆయుధాలు, మద్దతే కారణం. ఉక్రెయిన్ సంక్షోభ పరిష్కార సమస్యలో అమెరికా–ఐరోపా దేశాల మధ్య మిత్ర వైరుధ్యం ఉన్నట్లు ఏడు దేశాల ప్రకటన సూచిస్తున్నది. పుతిన్‌తో చర్చల తరువాత జెలెన్స్కీ కూడా ట్రంప్‌తో మాట్లాడినప్పటికీ వివరంగా చర్చ జరిగినట్లు మాత్రమే చెప్పాడు తప్ప ఉత్సాహం కనపడలేదు. ఉక్రెయిన్ సంక్షోభం పరిష్కారం కావాలని అందరూ కోరుకుంటున్నారు. శాంతి చేకూరాలని కోరుకోవటమే కాదు, దానికి చిత్తశుద్ధితో చేతులు కలపటం కూడా ముఖ్యమే.

– ఫీచర్స్ అండ్ పాలిటిక్స్

జనవాక్యం

అనాగరికా...

అమెరికా అధ్యక్షుడి ఆలోచనలు, నిర్ణయాలు, చర్యలు అనాగరికంగా తయారవుతున్నాయి. అవి ఆ దేశాన్ని గొప్పగా మారుస్తాయో లేదో గానీ ఇతర దేశాలకు తలనొప్పిని తెస్తున్నాయి. రాజకీయ, ఆర్థిక, భౌగోళిక స్థితుల్ని తలకిందులు చేసేవిగా ఉన్నాయి. అక్రమంగా వచ్చిన వాళ్ళని ఆపడం, వెనక్కి పంపించడంలో ఎవరికీ ఆక్షేపణ, అభ్యంతరం ఉండనక్కర లేదు. కానీ వారిని గొలుసులతో బంధించి, అమానవీయంగా సైనిక విమానాల్లో తరలించడం ఒకింత అతి. తాము కఠినంగా ఉన్నాం అని చెప్పుకోడానికి ఇంత తీవ్రంగా వ్యవహరించ నక్కరలేదు. మన దేశం ఈ విషయమై అభ్యంతరం వెలిబుచ్చి, వారిని ఉన్నంతలో మర్యాదగా తీసుకురావడానికి కృషి చెయ్యాల్సింది. మానవ గౌరవం కాపాడడం కనీసపు హక్కు. నాగరిక చర్య కాబట్టి. ఇక రెండోది గాజా భూభాగాన్ని ఖాళీ చేసి అక్కడ నివాసముంటున్న పాలస్తానీయుల్ని వేరే చోటకు తరలిస్తాడట అమెరికా అధ్యక్షుడు. అలా చెయ్యడానికి అదేమైనా అమెరికా స్వంతమా? ఒక సార్వభౌమిక దేశం. ఇజ్రాయిల్ దాడిలో నష్టపోతూ, లక్షలాది మంది అన్యాయంగా నిరాశ్రయులైన దేశం. వీలైతే యుద్ధాన్ని ఆపి, అక్కడి ప్రజలకు స్వాంతన కలిగించాలి. అలా కాకుండా అక్కడున్న స్థానిక ప్రజలందరినీ కట్టగట్టి ఎక్కడికో పంపించేస్తాననడం దురహంకారం. ఇలాంటి చర్యల వల్ల, ఆలోచనల వల్లనే తీవ్రవాదం, ఫాసిజం లాంటివి పెరిగి ప్రపంచం నష్టపోతుంది. అన్ని దేశాలూ ముక్త కంఠంతో ఖండించాల్సిన వ్యాఖ్యలివి.

- డా.డి.వి.జి. శంకరరావు, మాజీ ఎంపీ, విజయనగరం.

BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL

Gr & 1st Floor, Door No.31-31-21, Sri Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

Goverment Of India

OA.No. 494 / 2024

BETWEEN:
Union Bank of India, (Erstwhile Andhra Bank), Rep by its Chief Manager, Benz Circle Branch, Vijayawada. .....Applicant
And
Mr Garne Vijay Kumar and Others. ....Defendants

SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEFS PRAYED FOR SHOULD NOT BE GRANTED

To,
D1) Mr. Garne Vijay Kumar, S/o G Venkata Koteswara Rao, D.No. 2-45, Sri Nagar, Gannavaram, Krishna District. **D2) Mrs Garne Anasuya,** W/o G.Venkata Koteswara Rao, D.No. 2-45, Sri Nagar, Gannavaram, Krishna District. **D3) Mrs Garne Vijaya Lakshmi,** D/o G Venkata Koteswara Rao, D.No. 2-45, Sri Nagar, Gannavaram, Krishna District.

Whereas the applicant has instituted an application under section 19 of the Recovery of debts due to banks and Financial Institutions Act, 1993 against you (Defendants 1&3) for recovery of sum of mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this Tribunal at **10.30 am** or at such time immediately thereafter according to the convenience of Tribunal on **21.03.2025** to answered the claim.

2. You are directed to collect the annexure on your appearance before the Tribunal.
3. If you intended to file any documents you may file the same with a list along with the written statement.
4. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a pleader/ Advocate duly instructed.
5. Take notice that in default of your appearance on the day mentioned herein before the proceedings will be heard and determine in your absence.

Given under my hand and Seal of the Tribunal on this the **12th day of February, 2025** At Visakhapatnam.

Signature of the Officer Authorized
Debts Recovery Tribunal, Visakhapatnam.

BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL

Gr & 1st Floor, Door No.31-31-21, Sri Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

Goverment Of India

OA.No. 493 / 2024

BETWEEN:
Union Bank of India, (Erstwhile Andhra Bank), Rep by its Chief Manager, Benz Circle Branch, Vijayawada. .....Applicant
And
Mrs Devarapalli Gnansri, W/o Devarapalli Vidyasagar and Another. ....Defendants

SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEFS PRAYED FOR SHOULD NOT BE GRANTED

To,
D1) Mrs Devarapalli Gnanasri, W/o Devarapalli Vidyasagar, Flat No. SA-1, Sravya Block, Sri Ram's Golden Nest, Chinnaoutpalli (V) , Atkuru Mandal, Krishna District. **D2) Mr. Devarapalli Vidyasagar,** S/o Y Sivaramaiah, Flat No.SA-1, Sravya Block, Sri Ram's Golden Nest, Chinnaoutpalli (V), Atkuru Mandal, Krishna District.

Whereas the applicant has instituted an application under section 19 of the Recovery of debts due to banks and Financial Institutions Act, 1993 against you (Defendants 1&2) for recovery of sum of mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this Tribunal at **10.30 am** or at such time immediately thereafter according to the convenience of Tribunal on **21.03.2025** to answered the claim.

2. You are directed to collect the annexure on your appearance before the Tribunal.
3. If you intended to file any documents you may file the same with a list along with the written statement.
4. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a pleader/ Advocate duly instructed.
5. Take notice that in default of your appearance on the day mentioned herein before the proceedings will be heard and determine in your absence.

Given under my hand and Seal of the Tribunal on this the **12th day of February, 2025** At Visakhapatnam.

Signature of the Officer Authorized
Debts Recovery Tribunal, Visakhapatnam.

BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL

Gr & 1st Floor, Door No.31-31-21, Sri Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

Goverment Of India

OA.No. 867 / 2024

BETWEEN:
Union Bank of India, (Erstwhile Andhra Bank), Rep by its Chief Manager, Benz Circle Branch, Vijayawada. .....Applicant
And
M/s Sri Roopa Auto Agencies, Rep By its Prop. Battula Venkateswaralu and Others ....Defendants

SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEFS PRAYED FOR SHOULD NOT BE GRANTED

To,
D1) M/s Sri Roopa Auto Agencies, Rep. by its Proprietor Battula Venkateswarlu, 27-23-152, Shop No.3, Opp Swarna Hotel, Durgaiah Street, Governorpet, Vijayawada, NTR District-520002. **D2) Mr. Battula Venkateswarlu,** S/o Venkata Swamy, Flat No.2B, 2nd Floor, Bhaskar Residency, 7th lane, Ayodya Nagar, Vijayawada, NTR District. **D3) Mrs. Battula Rama,** W/o. Battula Venkateswarlu, Flat No.2B, 2nd Floor, Bhaskar Residency, 7th lane, Ayodya Nagar, Vijayawada, NTR District.

Whereas the applicant has instituted an application under section 19 of the Recovery of debts due to banks and Financial Institutions Act, 1993 against you (Defendants 1&3) for recovery of sum of mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this Tribunal at **10.30 am** or at such time immediately thereafter according to the convenience of Tribunal on **18.03.2025** to answered the claim.

2. You are directed to collect the annexure on your appearance before the Tribunal.
3. If you intended to file any documents you may file the same with a list along with the written statement.
4. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a pleader/ Advocate duly instructed.
5. Take notice that in default of your appearance on the day mentioned herein before the proceedings will be heard and determine in your absence.

Given under my hand and Seal of the Tribunal on this the **12th day of February, 2025** At Visakhapatnam.

Signature of the Officer Authorized
Debts Recovery Tribunal, Visakhapatnam.

BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL

Gr & 1st Floor, Door No.31-31-21, Sri Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

Goverment Of India

OA.No. 196 / 2024

BETWEEN:
Union Bank of India, (Erstwhile Andhra Bank), Rep by its Chief Manager, Machvaram Branch, Vijayawada .....Applicant
And
Mr. Veeraghantala Venkata Naga Sai Surya Prakash and Others ....Defendants

SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEFS PRAYED FOR SHOULD NOT BE GRANTED

To,
D1) Mr. Veeraghantala Venkata Naga Sai Surya Prakash, S/o Veeraghantala Venkata Ramana Murthy, D.No.23-24-42, Brahmaiah Pantulu Street, Satyanarayanapuram, Vijayawada, NTR District-520011. **D2) Mr. Veeraghantala Venkata Ramana Murthy,** S/o Veeraghantala Surya Prakasam, D.No.23-24-42, Brahmaiah Pantulu Street, Satyanarayanapuram, Vijayawada, NTR District-520011.

Whereas the applicant has instituted an application under section 19 of the Recovery of debts due to banks and Financial Institutions Act, 1993 against you (Defendants 1&2) for recovery of sum of mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this Tribunal at **10.30 am** or at such time immediately thereafter according to the convenience of Tribunal on **08.04.2025** to answered the claim.

2. You are directed to collect the annexure on your appearance before the Tribunal.
3. If you intended to file any documents you may file the same with a list along with the written statement.
4. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a pleader/ Advocate duly instructed.
5. Take notice that in default of your appearance on the day mentioned herein before the proceedings will be heard and determine in your absence.

Given under my hand and Seal of the Tribunal on this the **12th day of February, 2025** At Visakhapatnam.

Signature of the Officer Authorized
Debts Recovery Tribunal, Visakhapatnam.

ఉద్యోగాల పేరుతో మోసం

- మయన్మార్, కంబోడియాలలోని కొన్ని కంపెనీల నిర్వాకం
- బలవుతున్న భారత యువత
- నివారించటంలో మోడీ సర్కారు విఫలం

భారత్‌లో డిగ్రీలు పూర్తి చేసి ఉద్యోగాలు దొరకని, తక్కువ వేతనాలు వస్తుండటంతో అసంతృప్తితో ఉన్న యువతను విదేశీ కంపెనీలు మోసగిస్తున్నాయి. భారీ జీతాలిస్తామంటూ మభ్యపెట్టి... తీరా వారు అక్కడికి వెళ్లిన తర్వాత స్కామ్‌లు చేయిస్తున్నాయి. మయన్మార్, కంబోడియా దేశాలు కేంద్రంగా ఇవి జరుగుతున్నాయి. ఇలాంటి కంపెనీల ట్రాప్‌లో పడకుండా చూడటంలో మోడీ సర్కారు విఫలమవుతున్నది. దీంతో ఇలాంటి బాధితుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండటం ఆందోళనకరం.

న్యూఢిల్లీ : ఉత్తర ప్రదేశ్‌లోని దాసోలి గ్రామంలో ఒక కూరగాయల దుకాణం వద్ద ఉన్న రామ్ జనమ్ రావ్ (35) తన ఫోన్ చూస్తున్నాడు. మయన్మార్‌లోని ఇండియన్ ఎంబసీ నుంచి వచ్చిన ఇ-మెయిల్‌ను ఆయన చదువుతున్నారు. తన అల్లుడు అజయ్ కుమార్(22) మయన్మార్‌లోని మయవాడ్డీ ప్రాంతంలో ఐదు నెలలుగా చిక్కుకుపోయాడని ఆగస్టు 6న జనమ్ రావ్.. ఎంబసీకి లేఖ రాశాడు. 'దయచేసి ఓపిక పట్టండి' అంటూ ఆ తర్వాతి రోజే ఒక ఈ-మెయిల్‌లో ఎంబసీ పేర్కొన్నది. "ఆ ప్రాంతం చేరుకోలేదని. మయన్మార్ యంత్రాంగం నియంత్రణలో లేదు. కాబట్టి ఎంబసీ సహాయక చర్యలు సవాలుగా మారాయి" అని వివరించింది. మలేషియాలోని కౌలాలంపూర్‌లో గల ఒక కాల్ సెంటర్ ఆఫీసు కుమార్‌తో పాటు వారి గ్రామానికి దగ్గరలోని మరొక ఇద్దరు సాగర్ చౌహాన్, ఆరుష్ గౌతమ్‌లకు ఉద్యోగాలు ఆఫర్ చేసింది. " ఇక్కడ (యుపి) ఉద్యోగాలు లేవు. అజయ్‌కు ఏదో ఒక ఉద్యోగం దొరికిందని సంతోషించాను. ఉద్యోగం కోసం ముగ్గురు కలిసి వెళ్తుండటంతో నేను దిగాలు పడకుండా ఉన్నాను" అని జనమ్ రావ్ తెలిపాడు. ఆ ఉద్యోగాలు 'ఫేక్' అని ఆ తర్వాత తేలింది.

మహిళల నటించి.. పురుషులను అందినకాడికి దోచుకోవాలంటూ..

ఈ ముగ్గురి లాగే ప్రపంచవ్యాప్తంగా వందలాది మందిని ఇలా తీసుకొచ్చారు. వారంతా మయవాడ్డీలోని ఒక కాంపౌండ్‌లో కంప్యూటర్ల ముందు ఉంటూ, మహిళల నటిస్తూ సంపన్నులైన పురుషులను పరిచయం చేసుకోవాలి. బలవంతపు చర్యలు అక్కడ ఉన్నాయి. థాయిలాండ్‌తో తూర్పున సరిహద్దును పంచుకునే ప్రాంతమే మయవాడ్డీ. ఇది స్కామ్ సెంటర్లుగా మారిన బాధితుల కథ. తొలుత వీరిని దక్షిణాసియాకు ఉద్యోగాల పేరిట ఆకర్షిస్తున్నారు. ఆ తర్వాత స్కామ్ కాంపౌండ్‌లకు పరిమితం చేస్తారు. అక్కడ వారిని కొత్త సైబర్ ఐడెంటిటీలు తీసుకోవాలని బలవంతం చేస్తారు. వారి ద్వారా ప్రజలను మోసం చేయించి, అందినకాడికి దోచుకుంటారు. తాము మోసపోతామని మన్ని విషయం మలేషియాకు వెళ్లే ముందు ముగ్గురిలో ఏ ఒక్కరికీ అనుమానం రాలేదు. ఈ ప్రాంతం గురించి ఎంతో కొంత అవగాహన ఉన్న ఆరుష్ గౌతమ్ 2023లో కౌలాలంపూర్‌లో కస్టమర్ సపోర్ట్ సర్వీస్ సంస్థకు నాలుగు నెలలు పని చేశాడు. ఆరోగ్య కారణాలరీత్యా అదే ఏడాది డిసెంబర్‌లో ఉద్యోగాన్ని విడిచి ఇంటికి రావాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి.

భారత్‌లో ఉద్యోగం దొరక్క..

గతేడాది ఫిబ్రవరిలో ఆరుష్ గౌతమ్.. కౌలాలంపూర్‌లోని తన మాజీ సహోద్యోగి జితేంద్ర సింగ్ (రోన్ని)ని మలేషియాలో మరో ఉద్యోగం కోసం సంప్రదించాడు. డిగ్రీ పూర్తి చేసి నిరుద్యోగులుగా ఉన్న ఆరుష్ గౌతమ్ స్నేహితులైన అజయ్ కుమార్, సాగర్ చౌహాన్‌లు కూడా తోడయ్యారు. నెలకు రూ.65 వేల జీతంతో యంగ్ కియాన్ గ్రూపు ఉద్యోగులను నియమించుకుంటున్నదని జితేంద్రసింగ్ ద్వారా తెలిసినట్టు తన ఇద్దరు స్నేహితులకు ఆరుష్ గౌతమ్ తెలిపాడు. దీంతో ఇంటర్వ్యూ కోసం సన్నద్ధమయ్యారు. వీడియో ఇంటర్వ్యూల ద్వారా వారు తమ ఆంగ్ల భాషా నైపుణ్యాలను పరీక్షించుకున్నారు. భారత్‌లో తనకు సరైన జీతం ఇచ్చే ఉద్యోగం దొరకటం కష్టంగా మారటంతోనే తాను యంగ్ కియాన్ జాబ్‌కు ఆసక్తి చూపినట్టు గౌతమ్, ఆయన మిత్రులు తెలిపారు. డిగ్రీ పూర్తి చేసినా ఉద్యోగం లేదని తల్లిదండ్రులు బాధపడటం, ఇంట్లోని పలు పరిస్థితుల కారణంగా సాగర్ జాబ్‌పై ప్రత్యేక ఆసక్తిని చూపెట్టాడని గౌతమ్ చెప్పాడు. అజయ్ కుమార్, ఆరుష్ గౌతమ్‌లు ఇద్దరూ దళితులు కాగా.. సాగర్ చౌహాన్ ఠాకూర్ సామాజిక వర్గానికి చెందినవారు.

మయన్మార్‌లోని మయవాడ్డీ కేంద్రంగా..

గౌతమ్ తొలుత మయన్మార్‌లోని యంగోన్‌కు వెళ్లారు. కుమార్ చౌహాన్‌లు ఇద్దరు మరో రూట్‌లో వెళ్లారు. యంగోన్‌లో గౌతమ్‌ను ఒక తెల్ల యూనిఫాం ధరించిన ఇద్దరు సాయుధ వ్యక్తులు తీసుకెళ్లారు. 24 గంటల ప్రయాణం తర్వాత మయవాడ్డీలోని కాంపౌండ్‌కు చేరుకున్నారు. కొన్ని రోజుల తర్వాత బ్యాంకాక్‌నుంచి గౌతమ్ స్నేహితులు చేరుకున్నారు.

పని చేయటానికి నిరాకరిస్తే భౌతిక దాడులు

క్రిప్టోకరెన్సీలో ఇన్వెస్ట్ కోసం వాట్సాప్‌లో ప్రపంచవ్యాప్తంగా పురుషులను ఆకర్షించటానికి మహిళల నటించాల్సి వచ్చిందని గౌతమ్ తెలిపాడు. అలా చేయటానికి నిరాకరించినందుకు ఓ వ్యక్తి తనను కొట్టారని చెప్పాడు. ఇక్కడి నుంచి వెళ్లాలనుకుంటే 8వేల డాలర్లయినా చెల్లించాలని, లేకుంటే ఏడాదిన్నరపాటు పని చేయాలని బెదిరించాడని వివరించాడు. ఇలాంటి మోసాలపై కేంద్రంలోని మోడీ సర్కారు యువతను అప్రమత్తం చేయలేకపోతున్నదని కొందరు విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

మరో రెండు విమానాల్లో భారతీయులు!

అమెరికా నుంచి అమృత్‌సర్‌కు రప్పిస్తుండడంపై పంజాబ్ ఆగ్రహం

వాషింగ్టన్ : సరైన పత్రాలు లేకుండా ఉంటున్న వలసదారులను స్వదేశాలకు పంపించే కార్యక్రమం చేపట్టిన అమెరికా.. మరో రెండు విమానాల్లో భారతీయులను పంపించనున్నట్టు సమాచారం. ఈ నెల 15న వచ్చే విమానంలో 170 నుంచి 180 మంది, ఆ తర్వాత మరొక దాంట్లో మరింత మందిని తీసుకువచ్చే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. సరైన పత్రాలు లేకుండా నివసిస్తున్న వలసదారులను స్వదేశాలకు పంపడంలో భాగంగా 104 మంది భారతీయులను ఈ నెల 5న భారత్‌కు తీసుకొచ్చారు. ఈ వ్యవహారంపై భారత విదేశాంగశాఖ స్పందిస్తూ.. అమెరికా బహిష్కరణ తుది జాబితాలో మరో 487 మంది భారతీయులున్నట్లు తమ వద్ద సమాచారం ఉందని తెలిపింది. వీరంతా త్వరలోనే వెనక్కి వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. గతంలోనూ వలసదారులను తిరిగి స్వదేశాలకు పంపించే ప్రక్రియ జరిగిందని భారత ప్రభుత్వం వెల్లడించింది. గత 15 ఏళ్లలో 15,756 మంది భారతీయులు వెనక్కి వచ్చారని తెలిపింది. 2009లో ఈ సంఖ్య 734గా ఉండగా, 2019లో గరిష్ఠంగా 2042 మందిని తిరిగి పంపించిందని పేర్కొంది.

పంజాబ్ ఆగ్రహం

వలసదారులను తీసుకొచ్చే విమానాలు అమృత్‌సర్‌లో దించడంపై పంజాబ్ ఆగ్రహం వ్యక్తం చేసింది. పంజాబ్ ప్రతిష్ఠను దిగజార్చాలనే ఉద్దేశంతోనే వలసదారులతో వచ్చే విమానాలను కేంద్రప్రభుత్వం అమృత్‌సర్‌లో దించుతోందని పంజాబ్ ఆర్థికశాఖ మంత్రి హర్పాల్ సింగ్ చీమా అన్నారు. హర్యాణా, గుజరాత్ రాష్ట్రాలకు ఎందుకు తరలించడం లేదని ప్రశ్నించిన ఆయన.. ఈ విమానాలను అహ్మదాబాద్‌లో ల్యాండింగ్ చేయాలని అన్నారు.

ఇద్దరు పంచాయతీరాజ్ ఎఇలు సస్పెన్షన్

ప్రజాశక్తి-పార్వతీపురం

విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించడం, పనుల్లో ప్రగతి లేకపోవడంతో ఇద్దరు పంచాయతీరాజ్ ఎఇలను సస్పెన్షన్ చేస్తున్నట్లు కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ తెలిపారు. జిల్లాలో జరుగుతున్న వివిధ ఇంజనీరింగ్ పనులపై గురువారం ఆయన సమీక్షించారు. గత మూడు నెలలుగా గుమ్మలక్ష్మీపురం, కురుపాం మండలాల్లో ఎటువంటి ప్రగతి కనిపించలేదని గమనించిన కలెక్టర్ అక్కడి సహాయ ఇంజినీర్లను సస్పెన్షన్ చేస్తున్నట్లు తెలిపారు. ప్రగతిలో జాప్యం పట్ల తీవ్రంగా పరిగణించిన ఆయన ఆయా ప్రాంతాల ఇంజనీర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని జిల్లా పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారిని ఆదేశించారు. పల్లె పండుగ కార్యక్రమం కింద 572 పనులు మంజూరు చేయగా కేవలం 19 శాతం మాత్రమే పనులు జరగడం పట్ల ఇంజినీరింగ్ అధికారుల పని తీరును కలెక్టర్ ప్రశ్నించారు. అవసరమైతే డిఇలను, ఇతర సిబ్బందిని బదిలీలు, మార్పులు చేర్పులు చేసేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

ఉసురు తీసిన ఆర్థిక ఇబ్బందులు

- పిల్లలతో సహా తల్లి ఆత్మహత్యాయత్నం
- తల్లి మృతి, పిల్లల పరిస్థితి విషమం

ప్రజాశక్తి - చాగల్లు (తూర్పుగోదావరి జిల్లా)

ఆర్థిక ఇబ్బందులు ఆ కుటుంబాన్ని చిన్నాభిన్నం చేశాయి. ఈ ఇబ్బందులు తాళలేక కుమారుడు, కుమార్తెతో కలిసి తల్లి ఆత్మహత్యాయత్నం చేశారు. ఈ ఘటనలో తల్లి మృతి చెందగా పిల్లలు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటన తూర్పుగోదావరి జిల్లా చాగల్లు మండలం కలవలపల్లిలో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు చిక్కాల గ్రామానికి చెందిన బొర్రా సురేంద్ర, బొర్రా దుర్గాభవాని భార్యాభర్తలు. వీరికి కుమార్తె, కుమారుడు ఉన్నారు. సురేంద్ర లారీ డ్రైవర్‌గా ఉంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఇటీవల సొంతంగా అప్పుచేసి లారీని కొనుగోలు చేశాడు. ఈ నేపథ్యంలో ఇంట్లో ఆర్థిక ఇబ్బందులు ఎక్కువయ్యాయి. కుటుంబ పోషణ సైతం కష్టంగా మారింది. ఆర్థిక ఇబ్బందులతో దుర్గాభవాని మానసికంగా కుంగిపోయింది. ఇదిలా ఉండగా ఎప్పటిలాగే గురువారం సురేంద్ర కిరాయి నిమిత్తం లారీపై వేరే ప్రాంతానికి వెళ్లాడు. ఈ సమయంలో దుర్గాభవాని తన కుమారుడు, కుమార్తెను తీసుకుని కలవలపల్లిలో పుట్టింటికి వెళ్లింది. అక్కడ కలుపు మందును పిల్లలతో తాగించి, అనంతరం తానూ తాగి ఆత్మహత్యాయత్నం చేసింది. గమనించి కుటుంబ సభ్యులు వెంటనే వారిని రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మార్గం మధ్యలోనే దుర్గాభవాని మృతి చెందింది. కుమారుడు, కుమార్తె రాజమండ్రిలోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం వారి పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్టు సమాచారం. దుర్గాభవాని సోదరుడు రామకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ కె.నరేంద్ర తెలిపారు.

బీహార్‌లో బిజెపి ప్రభావం ఉండదు : లాలూ ప్రసాద్

పాట్నా (బీహార్) : బీహార్‌లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలపై ఢిల్లీ ఎన్నికల ప్రభావం ఉండదని రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్‌జెడి) చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్ అన్నారు. బీహార్‌లో ఎన్‌డిఎ విజయం సాధిస్తుందని, ఢిల్లీ కంటే మెరుగైన ఫలితాలు సాధిస్తుందని జెడియు ఎంపి సంజయ్ కుమార్ ఝా చేసిన వ్యాఖ్యలపై ఆయన గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. 'ఢిల్లీలో వలె బీహార్‌లో బిజెపి ప్రభావం ఉండదు. మేము ఇక్కడ ఉండగా బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలదా? అయినా ఇప్పుడు బిజెపి ఏంటో ప్రజలు గుర్తించారు' అని ఆయన అన్నారు.

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

TATA

నమోదిత కార్యాలయం : 11వ అంతస్తు, టవర్ ఎ, పెనిన్సుల బిజినెస్ పార్క్, గణపత్రావ్ కదం మార్గ్, లోవర్ ప్యారెల్, ముంబయి 400013. CIN No. U67190MH2008PLC187552
సంప్రదించాల్సిన నెం. (022) 61827414, (002) 61827375.

స్వాధీనతా నోటీసు (స్థిరాస్తి కొరకు)
(సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8(1) ప్రకారం)

ఏదైతే, దిగువసంతకందారు టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, క్రింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీచేసి, రుణగ్రహీతలను సదరు నోటీసు తేది నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరడమైనది.
రుణగ్రహీత, మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజలకు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువసంతకందారు సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ పేర్కొన్న చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకోవడమైనది. ప్రత్యేకించి రుణగ్రహీత, మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి దిగువ పేర్కొన్న మొత్తాలను మరియు డిమాండ్ నోటీసు తేది నుండి దానిపై వడ్డీ మరియు ఫైనల్ వడ్డీ, చార్జీలు, ఖర్చులు మొ॥వాటిని చెల్లించుటకు లోబడి ఉంటుంది. రుణగ్రహీత జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యూర్డ్ అస్సెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను అహ్వానించడమైనది.

క్ర సం.	లోన్ అకౌంట్ నం.	ఆబ్లిగర్స్/చట్టబద్ధ వారసులు/ చట్టబద్ధ ప్రతినిధుల పేరు	మొత్తం మరియు డిమాండ్ నోటీసు తేది	స్వాధీనతా తేది
1.	10264983 .	1. శ్రీ చంద్ర శేఖరరావు కైతేపల్లి రుణగ్రహీత మరియు 2. శ్రీమతి పొలిమెట్ల శిరీష (సహ-రుణగ్రహీతలు)	23.11.2024 నాటికి రూ.6,98,710/- (ఆరు లక్షల తొంభై ఎనిమిది వేల ఏడు వందల పది రూపాయలు మాత్రమే) డిమాండ్ నోటీసు తేది : 23.11.2024	12 ఫిబ్రవరి, 2025

సెక్యూర్డ్ అసెట్స్/ స్థిరాస్తుల వివరణ : కృష్ణాజిల్లా-521185, నందిగామ సబ్ రిజిస్ట్రీ, చందర్లపాడు మండలం, కోనాయపాలెం గ్రామ పంచాయతీ ఏరియా, కోనాయపాలెం గ్రామంలో ఉన్న ప్లాట్ నం.106, ఆర్.ఎస్.నం.83/3 లో శ్రీ.కైతేపల్లి చంద్ర శేఖర్ పేరు మీద ఉన్న వైడ్ సెటిల్‌మెంట్ డీడ్ నం.2093/2018 స్థలం విస్తీర్ణం 165 చ.గ.లు. లేదా 137-96 చ.మీ.లు. బయట మొత్తం పరిధి ఎ.లు. 5.00 సెంట్లు. మరియు క్రింది విధమైన **హద్దులు : తూర్పు :** 40 అ.లు. వెడల్పు రోడ్డు 33.0 అ.లు., దక్షిణం : ప్లాట్ నం.105- 45.0 అ.లు., పడమర : ప్లాట్ నం.113- 33.0 అ.లు., ఉత్తరం : ప్లాట్ నం.107- 45.0 అ.లు.

ప్రదేశం : ఆంధ్రప్రదేశ్
తేది : 14.02.2025
సం/- అధీకృత అధికారి
టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

జిటి రోడ్డు మంగళగిరి బ్రాంచి (64430)
డోర్.నెం.1-643, పాత జిటి. రోడ్డు, మంగళగిరి,
ఈ-మెయిల్: ubin0564435@unionbankofindia.bank

డిమాండ్ నోటీసు

Notice under Sec.13 (2) read with Sec.13 (3) of Securitization and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act, 2002.

ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/కో-ఆబ్లిగెంట్(లు)/హామీదారు(లు): శ్రీ వంగ వెంకట సుబ్బారెడ్డి, హెచ్.నెం.7-14, మున్నంగి పోస్ట్, కొల్లిపర మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-520010.

నేచర్ ఆఫ్ లిమిట్	ఎన్.పి.ఏ తేది.18.01.2025 నాటికి బకాయి మొత్తం(రూ.)	వర్తించని వడ్డీ	బకాయి మొత్తం (రూ.)
TLU18 644306680000013	రూ. 23,58,671.93	రూ. 38,273.55	రూ.23,96,945.48

దిగువ వివరించిన స్థిరాస్తి తనఖా: గుంటూరు జిల్లా, మున్నంగి గ్రామం మరియు పంచాయితీ, డి.నెం.423/6, అసెస్మెంట్ నెం.749, బ్లాక్ నెం.7, డోర్.నెం.7-14లో 447.54 చ.గ.లలో గల ఇంటి స్థలంతో గల భవనం. సబ్-రిజిస్ట్రార్ ఫైల్ కొల్లిపర మరియు కింది హద్దుల్లోని ఆస్తి: (డాక్యుమెంట్ ప్రకారం) **తూర్పు:** పంచాయితీ బజార్, **దక్షిణం:** భీమవరపు సీతమ్మ గారి ఆస్తి, **పడమర:** గుడిబండి నాగి రెడ్డి గారి ఆస్తి, **ఉత్తరం:** సర్కార్ బజార్.

అమ్మా/ అయ్యా,
విషయం: ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము ప్రకారము నోటీసు - మీరు మా నుండి పొందిన ఋణ సౌకర్యములకు సంబంధించి-నిరర్ధక ఆస్తులుగా వర్గీకరణ.

ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా మీరు **TLU18-644306680000013** అకౌంట్ క్రింద మా **జిటి రోడ్డు మంగళగిరి బ్రాంచ్ (64430),** వద్దనున్న మీ ఋణ బకాయిలను / వడ్డీని చెల్లించుటలో విఫలమైనందున మీ ఖాతాను **ది.18-01-2025**న నిరర్ధక ఆస్తిగా **(NPA)** వర్గీకరించబడింది. ఎగువ తెలిపిన తేదిన మీ ఋణ ఖాతాల బకాయిలు **ది. 18-01-2025** నాటికి మొత్తము **రూ. 23,96,945.48 (అక్షరాలా ఇరవై మూడు లక్షల తొంభై ఆరు వేల తొమ్మిది వందల నలభై ఐదు రూపాయల నలభై ఎనిమిది పైసలు మాత్రమే).** అనేక మార్లు విన్నపములు చేసినప్పటికి, మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తములను చెల్లించలేదు/ మీ ఋణములను చెల్లించలేదు. అందువలన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 54 ఆఫ్ 2002 యొక్క సెక్షన్ 13 (2) ప్రకారము మీ యొక్క బకాయి మరియు ఋణ పత్రములో అంగీకరించబడిన నియమ నిబంధనలలో ఉన్న ఒప్పంద రేటు ప్రకారము పైన తెలుపబడిన బకాయి తదుపరి నెలవారి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా ఈ నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసి ఉంటుందని, అట్లు చేయుటలో విఫలమైనచో మీరు మా బ్యాంకుకు హామీ ఇచ్చిన ఆస్తులపై సదరు చట్టం ప్రకారం లభించు ఏవేని లేదా అన్ని హక్కులను ప్రయోగించవలసి ఉంటుందని తెలియజేయడమైనది.

1) మీరు సదరు బకాయిలను 60 రోజులలోగా తిరిగి చెల్లించుటలో విఫలమైనచో, బ్యాంకు వారు సదరు చట్టం ప్రకారం వారికి సంక్రమించిన అన్ని హక్కులను వినియోగించి హామీ ఇవ్వబడిన ఆస్తుల విక్రయ ధనముతో బకాయిలను పూర్తిగా చెల్లించబడనప్పుడు, మిగిలిన బకాయి సొమ్ము మీ నుండి రాబట్టుకొనుటకు, న్యాయస్థానము /డెట్ రికవరీ ట్రిబ్యునల్ నందు తగు న్యాయపరమైన చర్యలు తీసుకోబడునని తెలియజేయడమైనది.
2) సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (13) ప్రకారము ఈ నోటీసు పొందిన అనంతరం మీరు పైన చెప్పబడిన ఆస్తులను సాధారణ వ్యాపార కార్యకలాపాలు తప్ప బ్యాంకు వారి అనుమతి లేకుండా విక్రయించరాదు. మరియు లావాదేవీలు జరుపరాదు సదరు సెక్షన్‌లో నిబంధనలలో ఏ విధమైన అతిక్రమణ జరిగిన తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని గమనించగలరు.
3) SARFAESI చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారము ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువు లోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.

తేది : 27-01-2025 **అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

భౌతిక స్వాధీనత నోటీసు

ICICI Bank

శాఖ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10 మైత్రి టవర్, బొమ్మన్ హల్లి హోసూర్ మెయిన్ రోడ్డు, బెంగళూరు-560068

దిగువసంతకందారు అయిన ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజులలోపట దిగువ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది.
రుణగ్రహీతలు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న తేదిల ప్రకారం సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ దిగువ వివరించిన ఆస్తి దిగువసంతకందారుడు స్వాధీనపరుచుకొన్నాడు. ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరిండమేమనగా ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారి ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ చార్జ్‌కు లోబడి ఉండవలెను.

క్ర సం.	రుణగ్రహీత పేరు/ లోను ఖాతా సంఖ్య	ఆస్తి వివరణ/ భౌతికస్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో మొత్తం(రూ.)	శాఖ పేరు
1.	గుంటకల వెంకట శివ ప్రసాద్/గుంటకల లక్ష్మి/ LBVJW00005139220	కృష్ణాజిల్లా, పెనమలూరు మండలం, పటమట సబ్ రిజిస్ట్రార్ ఏరియా, తాడిగడప, తాడిగడప గ్రామ పంచాయతీ ఏరియా వద్ద ఆర్.ఎస్.నం.31/2 లో ఉన్న "శివం ఎన్‌క్లేవ్" యొక్క 4వ అంతస్తులో ఫ్లాట్ నం.504. తూర్పు : గ్రీన్ సిటీ ఆస్తి గోడ, దక్షిణం : డొంక రోడ్డు, పడమర : డొంక రోడ్డు, ఉత్తరం : నందమూరి లతారాణి ఆస్తితో ప్లింత్ ఏరియాతో పాటు సాధారణ ఏరియా మరియు కార్ పార్కింగ్ ఏరియా 1,110 చ.అ.లు. తో అవిభక్త వాటా 40 చ.గ.లు. బయట 2590.10 చ.గ.లు. మరియు హద్దులు : తూర్పు : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : కామన్ కారిడార్, ఉత్తరం : ఓపెన్ టు స్కై/ భౌతిక స్వాధీనతా తేది : 12.02.2025	22.01.2024 Rs. 34,77,060.00/-	విజయవాడ

పైన పేర్కొన్న రుణగ్రహీతలు(లు)/హామీదారులు(లు) మొత్తం తిరిగిచెల్లించుటకు ఒక 30 రోజుల నోటీసు ఇక్కడ ఇవ్వడమైనది, కావునా రూల్స్ 8 మరియు 9 ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 క్రింద నిబంధనల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల గడువు తీరినాక తనఖా ఆస్తులు అమ్మబడును.

తేది : 14 ఫిబ్రవరి, 2025
ప్రదేశం : విజయవాడ
అధీకృత సెక్రెటరీ
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరఫున

నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

nido HOME FINANCE

(గతంలో ఇడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరుగలది)
రిజిస్టర్డు ఆఫీసు : 5వ అంతస్తు, టవర్-3, వింగ్-బి, కోహినూర్ సిటీ మాల్, కోహినూర్ సిటీ, కిరోల్ రోడ్, కుర్లా (వెస్ట్), ముంబయి-400070.
బ్రాంచ్ ఆఫీసు ఆఫీసు : 4వ అంతస్తు, జానకి అవెన్యూ, నెం.1-11-220/15, బృందావన్ కాలనీ, ప్లాట్ నెం.2, బేగంపేట్, హైదరాబాద్-500016

ఇ-వేలం-చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకపు ప్రకటన

ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 క్రింద ఇ-వేలం ద్వారా అమ్మకం.

ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు హామీదారులకు ప్రకటన ఇవ్వడమేమగనా, దిగువ పేర్కొన్న ఆస్తిని రుణ బకాయిలను రికవరీచేయు వరకు పట్టికలో పేర్కొన్నట్లుగా మొత్తాలను రికవరీచేయుట కొరకు "ఏది ఎక్కడ ఎలా ఉన్నది, అది అక్కడ అలాగే ఉంటుంది" ప్రాతిపదికన విక్రయించబడుతుంది. సదరు ఆస్తిని రుణగ్రహీత(లు), సహ-రుణగ్రహీత(లు)మరియు హామీదారు (ల)చే పొందిన రుణం కొరకు నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో ఇడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరుగలది)కు సదరు ఆస్తిని తాకట్టుపెట్టుట జరిగింది. దిగువ పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్‌ను సెక్యూర్డ్ క్రెడిటర్ భౌతికంగా స్వాధీనంచేసుకున్నారు.

క్ర సం.	రుణగ్రహీత(లు)/ సహ-రుణ గ్రహీత(లు)/హామీదారు/ల)పేరు	రికవరీ మొత్తాలు	రిజర్వు ధర & ధరావత్తు	వేలం తేది & సమయం
3.	కర్నాల గోవిందరావు (రుణగ్రహీత) అప్పల నారాయణమ్మ కర్నేన (సహ రుణగ్రహీత)	లాన్ నెం. LVIJSTH0000017498 కొరకు 13.02.2025 నాటికి రూ. 21,61,121/- (రూపాయలు ఇరవైఒక లక్షల అరవైఒకవేల ఒకవంద ఇరవై ఒకటి లక్షమాత్రమే) + దానిపై తదుపరి వడ్డీ+ లీగల్ వ్యయాలు.	రూ.10,24,000/- (రూపాయలు పదిలక్షల ఇరవైనాలుగు వేలు మాత్రమే). ధరావత్తు డిపాజిట్ : రూ.1,02,400/- (రూపాయలు ఒకలక్షా రెండువేల నాలుగు వందలు మాత్రమే)	03-03-2025 ఉ॥ 11 గం.ల నుండి మ॥ 12 గం.ల మధ్య (5 నిమిషాల అపరిమిత ఆటో పొడిగింపుతో)
	28.02.2025 ఉ॥ 11.00 గం.లు నుండి మ॥ 3.00 గం.ల మధ్య		భౌతిక స్వాధీనతా తేది 04-04-2024	

సెక్యూర్డు అసెట్ వివరణ : డోర్ నెం.7-93/8, ఆర్.ఎస్.నెం.76/1, 76/2, సాయి భవానీ ఎన్‌క్లేవ్, ప్రసాదంపాడు గ్రామ పంచాయతీ, కృష్ణా, విజయవాడ-521108లోని 168.0 చ.గ.లు లేదా 140.46 చ.మీ.లకుగాను 24.0చ.గ.లు లేదా 20.06చ.మీ.ల విస్తీర్ణపు గ్రౌండ్ ఫ్లోర్, ఫ్లాట్ జి.ఎఫ్-1 కలిగిన మొత్తం భాగం. **సరిహద్దులుగా: ఉత్తరం:** జె కుటుంబ సుబ్బారావు ఆస్తి, **దక్షిణం:** జి.వి.రామరావు ఇతరులకు విక్రయించిన ఆస్తి, **తూర్పు:** ఎస్.సౌమ్య ఆస్తి, **పడమర:** 18.0అ.ల వెడల్పు రోడ్డు.

గమనిక : 1) వేలం అమ్మకం అనునది వెబ్‌సైట్: **https://sarfaesi.auctiontiger.net** ద్వారా ఆన్‌లైన్ నిర్వహించబడుతుంది మరియు అట్టి బిడ్డరుదారులు వ్యాలిడ్ ఇమెయిల్, ఐడి ప్రూఫ్ & ఫోటో ప్రూఫ్, పాన్ కార్డు మరియు డిమాండ్ డ్రాఫ్ట/ఎన్ఇఎఫ్‌టి/ఆర్‌టిజిఎస్ ద్వారా ధరావత్తు చెల్లించుట ద్వారా ఈ "ఆన్‌లైన్ ఇ-వేలం"లో పాల్గొనవలెను.
2) ఆసక్తిగల బిడ్డరుదారులు వారి ధరావత్తును డిమాండ్ డ్రాఫ్ట్/ఎన్ఇఎఫ్‌టి/ఆర్‌టిజిఎస్ రూపేనా దాఖలుచేయవలెను:
3) లబ్ధిదారు పేరు : నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఖాతా నెం.65226845199, SARFAESI-ఆక్షన్, నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఐఎఫ్ఎస్‌సి కోడ్: **SBIN0001593.**
4) ధరావత్తుతోపాటు ఆన్‌లైన్ దరఖాస్తు బిడ్ ఫారం దాఖలుచేయుట కొరకు చివరి తేది: 27-02-2025
5) అమ్మకం యొక్క వివరణాత్మక నియమాలు & షరతుల కొరకు, దయచేసి దర్శించండి: వెబ్‌సైట్: **https://sarfaesi.auctiontiger.net** లేదా దయచేసి సంప్రదించండి: శ్రీ మౌలిక్ శ్రీమాలి, ఫోన్:+91-6351896643/ 9173528727, హెల్ప్‌లైన్ ఇమెయిల్ ఐడి: **Support@ auctiontiger.net**

మొబైల్ నెం.7207645328/ 8885161710/ 8885462308
తేది : 14-02-2025
సం/- అధీకృత అధికారి,
నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో ఇడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరుగలది)

చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

Chola
Enter a better life

కార్పొరేట్ ఆఫీసు చిరునామా: చోల క్రెస్ట్, సూపర్-బి, సి54 & సి55,4, తిరు వి క ఇండస్ట్రీయల్ ఎస్టేట్, గ్యూండీ, చెన్నై-600 032.

స్వాధీనతా ప్రకటన ((అనుబంధం-4)(రూల్ 8(1) క్రింద))

ఏదైతే, క్రింది సంతకందారు **మెసర్స్ చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, దిగువ పేర్కొన్న తేదీనాటి డిమాండ్ నోటీసు జారీచేసి, రుణగ్రహీతలు **(పేర్లు& చిరునామాలు దిగువ పేర్కొనబడినవి)** లను, సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా సదరు నోటీసులో పేర్కొనబడిన మొత్తాలు మరియు దానిపై వడ్డీని తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది. ఇందు దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందు దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలకు మరియు సర్వజనులకు ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8 తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద నాకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు దిగువ ఆస్తిని క్రింది సంతకందారు **స్వాధీనంచేసుకున్నారు.**
ప్రత్యేకించి ఇందు పై పేర్కొన్న రుణగ్రహీతలు మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఇందు దిగువ పేర్కొన్న మొత్తాలును దానిపై వడ్డీతోసహా **మెసర్స్ చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**కు చార్జ్‌చేయుట ప్రాతిపదికన ఆస్తితో లావాదేవీలు జరుపరాదు. రుణగ్రహీతలు సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలపై శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది.

క్ర సం.	రుణగ్రహీతలు పేరు& చిరునామా & రుణఖాతా నంబరు	డిమాండ్ నోటీసు తేది	బకాయి మొత్తాలు	స్వాధీనంచేసుకున్న ఆస్తి వివరణ	స్వాధీనతా తేది
1.	**లోన్ ఖాతా నం.: HL03GUT000011513, శ్రీ/శ్రీమతి ఒజ్జి జ్యోతిర్మయి, శ్రీ/శ్రీమతి భీమ రాజు, ఇరువురి నివాసం:** ఫ్లాట్ నం.3, 4వ అంతస్తు, సాయి ఆరాధన అపార్ట్‌మెంట్, యలమంచలి రోడ్, విజయవాడ, రేషన్ షాపు దగ్గర, విజయవాడ (అర్బన్)-520010. **మరియు:** డోర్ నం.19-832, ఫ్లాట్ నం.3, 4వ అంతస్తు, శ్రీసాయి ఆరాధన రెసిడెన్సి, ఆర్.ఎస్.నం.22/3ఎ, యలమంచిల్లి లక్ష్మణ రావు వీధి, కాలిదిండి వారి వీధి, మురళి నగర్, కానూరు గ్రామం, పనమలూరు మండలం, కృష్ణా జిల్లా, రేషన్ డిపో దగ్గర, విజయవాడ (రూరల్)-520007.	25-11-2024	15.11.2024 నాటికి రూ. **26,67,006/-** (రూపాయలు ఇరువై ఆరు లక్షల అరవై ఏడు వేల ఆరు మాత్రమే)	**ఐటెం నం.1:** కృష్ణా జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రీ, పటమట సబ్-డిస్ట్రిక్ట్, కానూరు గ్రామపంచాయతీ బోర్డు ఏరియా, కానూరు, రీ సర్వే నం.22/3ఎ, విస్తీర్ణం 629-8చ.గ.లు. **సరిహద్దులు: తూర్పు:** 33అ.ల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** బోజెపల్లి మోసెస్ ఆస్తి, **పడమర:** రమినేని సుబ్బారావుచేత ఇతరులకు విక్రయించబడిన ఆస్తి & కొంత విస్తీర్ణంతో ఉమ్మడి సైటు, **ఉత్తరం:** 10అ.ల వెడల్పు రోడ్డు. పై విస్తీర్ణంలో పూర్తి విస్తీర్ణం 629-8చ.గ.లు లేదా 526.57చ.మీ.లలో 40చ.గ.లు లేదా 33-44చ.మీ.ల విడదీయలేని మరియు సూచించజాలని భాగం. **ఐటెం నం.2:** పై సదరు ఐటెం నం.1 లో, ఆమోదిత ప్లాన్‌తో నిర్మించిన శ్రీసాయి ఆరాధన రెసిడెన్సీ అపార్ట్‌మెంట్ యొక్క నాల్గవ అంతస్తు వద్ద ఫ్లాట్ నం.3. **సరిహద్దులు: తూర్పు:** ఒపెన్ టు స్కై, **దక్షిణం:** ఒపెన్ టు స్కై, **పడమర:** ఉమ్మడి కారిడార్ & లిఫ్టు, **ఉత్తరం:** ఒపెన్ టు స్కై. పై సరిహద్దుల్లో అన్ని ఉమ్మడి ఈజిమెంటరీ హక్కులతో దాని యొక్క అన్ని ఫిక్స్చర్స్& ఫిటింగ్స్‌తో 100చ.అ.ల విస్తీర్ణంతో కార్ పార్కింగ్, 267చ.అ.ల ఉమ్మడి ఏరియా మరియు నాల్గవ అంతస్తులో ఫ్లాట్ నం.3తో 803చ.అ.ల ప్లింత్ ఏరియా.	స్వాధీనత ప్రకటన 10.02.2025

ప్రదేశం: విజయవాడ
తేది: 10.02.2025
మెసర్స్ చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరఫున,
అధీకృత అధికారి.

కిరణ్‌రాయల్‌పై చీటింగ్‌ కేసు

ప్రజాశక్తి - ఎస్‌వియు క్యాంపస్‌

జనసేన నాయకులు కిరణ్‌రాయల్‌పై ఎస్‌వి యూనివర్సిటీ పోలీసు స్టేషన్‌లో ఎఫ్‌ఐఆర్‌ నమోదయ్యింది. నమ్మించి మాయమాటలు చెప్పి మోసం చేయడమే గాకుండా, చంపేస్తానంటూ బెదిరించాడని బాధితురాలు లక్ష్మిరెడ్డి ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో కిరణ్‌రాయల్‌పై 22/2025, 420, 417, 506 ఐపిసి సెక్షన్లతోపాటు బిఎన్‌ఎస్‌ యాక్ట్‌ కింద కేసు నమోదు చేశారు.

మోకాళ్లపై ఇంజినీరింగ్‌ కార్మికుల నిరసన

ప్రజాశక్తి-కడప అర్బన్‌

సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్‌ ఇంజినీరింగ్‌ కార్మికులు మోకాళ్లపై కూర్చుని నిరసన తెలిపారు. గురువారం రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్‌ ఇంజినీరింగ్‌ కార్మికులు ఆందోళన బాట పట్టారు. కడప కార్పొరేషన్‌ వద్ద మోకాళ్లపై చేపట్టిన నిరసన సందర్భంగా సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్‌ మాట్లాడుతూ మున్సిపల్‌ ఇంజినీరింగ్‌ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్‌ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా జీతాలు ఇవ్వాలని డిమాండ్‌ చేశారు. సంక్షేమ పథకాలు అమలు కూడా కావడం లేదని తెలిపారు. ఆర్థిక శాఖలో పెండింగ్‌ వున్నా జిఒలను విడుదల చేసి కార్మికులను ఆదుకోవాలని చెప్పారు. కొత్తగా తీసుకున్న కార్మికులను అవుట్‌ సోర్సింగ్‌లోకి తీసుకోవాలని, ఆప్కాస్‌ కార్మికులకు మినిమం టైం స్కేల్‌ అమలు చెయాలని పేర్కొన్నారు. కార్మికులను పర్మినెంట్‌ చెయాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు నగర అధ్యక్షులు చంద్రారెడ్డి, ఫెడరేషన్‌ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్‌ భాస్కర్‌, కోశాధికారి గోపి, సహాయ కార్యదర్శి ఆనందరావు, మున్సిపల్‌ నగర అధ్యక్షులు సుంకర రవి, ఉపాధ్యక్షులు ఇత్తడి ప్రకాష్‌, డ్రైవర్స్‌ నాయకులు సుంకర కిరణ్‌, నారాయణ, ఆంజనేయులు, మహేశ్వరరెడ్డి, శ్రీకాంత్‌, శ్రీధర్‌, బుజ్జిబాబు, రమణ, సోమిరెడ్డి బాల గంగయ్య, వీరన్నారాయణ, ఈశ్వర్‌ రెడ్డి, రామాంజనేయులు, అంజి,రాజ, చాపయ్య, రాంమోహన్‌ రెడ్డి, శ్రీధర్‌, మురళీకృష్ణ, సుబ్బయ్య, కార్మికులు పాల్గొన్నారు.

ఠాగూర్‌ సినిమాను తలపించేలా..

ప్రయివేట్‌ వైద్యుల నిర్వాకం

- చనిపోయిన బిడ్డకు వైద్యం అందించినట్టు నటిస్తూ దోపిడీ
- కేసు నమోదు చేసిన పోలీసులు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్‌ (కడప)

తెలుగులో సినీ హీరో చిరంజీవి నటించిన ఠాగూర్‌ సినిమా తరహా వైద్యం మదనపల్లెలో వెలుగు చూసింది. డబ్బు కోసం ఓ ప్రయివేట్‌ ఆస్పత్రి ఆడిన భాగోతం బట్ట బయలైంది. బాధితులు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదయింది. బాధితులు తెలిపిన వివరాల మేరకు.. వైఎస్‌ఆర్‌ జిల్లా మదనపల్లె మండలం, వేంపల్లి దళితవాడకు చెందిన వెంకటేష్‌, స్వాతి దంపతులకు రెండేళ్ల క్రితం వివాహమైంది. జనవరి 30 తేదీన స్వాతి స్థానిక పిహెచ్‌సిలో మగ బిడ్డకు జన్మనిచ్చింది. బిడ్డ బరువు తక్కువగా ఉండడంతో ఇంక్యు బెటర్‌లో పెట్టాలని వైద్యులు సూచించడంతో పట్టణంలోని అమ్మినేని వీధిలో ఉన్న ప్రయివేట్‌ ఆస్పత్రిని సందర్శించారు. పరీక్షించిన వైద్యులు ఇంక్యుబెటర్‌లో బిడ్డను పెట్టారు. వారం రోజులుగా బిడ్డకు వైద్యం ఇస్తున్నట్లు నటిస్తూ రూ.40 వేలకుపైగా దోపిడీ చేశారు. బుధవారం రాత్రి బిడ్డ పరిస్థితి విషమంగా ఉందని బయటకు తీసుకెళ్లాలని సూచించారు. ఆగ్రహించిన కుటుంబ సభ్యులు ఆస్పత్రి ఎదుటే బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. తమ బిడ్డ ఎప్పుడో చంపేసి, వైద్యం పేరుతో తమను దోపిడీ చేశారని ఆరోపించారు. డబ్బు మీద పెట్టిన శ్రద్ధ బిడ్డ ప్రాణాలు కాపాడడంలో పెట్టలేదని వాపోయారు. వైద్యం అందించడంలో నిర్లక్ష్యం చేసి తమ బిడ్డను చంపేశారని ఆరోపించారు. అనంతరం మదనపల్లి ఒకటో పట్టణ పోలీస్‌ స్టేషన్‌ చేరుకొని హాస్పిటల్‌ పైన, వైద్యుడు, వైద్య సిబ్బంది పైన ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ ఎరిషావల్లి తెలిపారు.

అలిపిరి నడక మార్గంలో చిరుత సంచారం

ప్రజాశక్తి - యంత్రాంగం

తిరుమల అలిపిరి నడక మార్గంలో చిరుత సంచారం కలకలం రేపింది. ఏడవ మలుపు వద్ద చిరుత కనిపించడంతో భయంతో యాత్రికులు పరుగులు తీశారు. టిటిడి సెక్యూరిటీకి చిరుత సమాచారం అందజేశారు. దీంతో టిటిడి అప్రమత్తమైంది. అటవీశాఖ అధికారులు సంఘటనాస్థలానికి చేరుకుని చిరుత ఆనవాళ్లకు గుర్తించే పనిలో పడ్డారు. యాత్రికులు గుంపులుగుంపులుగా వెళ్లాలని టిటిడి విజ్ఞప్తి చేసింది.

మడకశిర సిఐపై సస్పెన్షన్‌ వేటు

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్‌ (సత్యసాయి)

మడకశిర అప్‌గ్రేడ్‌ పోలీస్‌స్టేషన్‌లో సిఐగా పని చేస్తున్న రాగిరి రామయ్యను సస్పెండ్‌ చేస్తూ గురువారం ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈయన జిల్లాలోని కొత్తచెరువు, పుట్టపర్తి రూరల్‌ సిఐగా పని చేస్తూ పలు ఆరోపణలు ఎదుర్కొన్నారు. ఇటీవలే మడకశిర అప్‌గ్రేడ్‌ పోలీస్‌ స్టేషన్‌లో సిఐగా నియమితులయ్యారు. ఈయనకు సంబంధించి పుట్టపర్తి, మడకశిర ప్రాంతాల్లో జరిగిన కొన్ని సమస్యాత్మక సంఘటనలను జిల్లా ఎస్‌పి దృష్టికి తీసుకొచ్చారు. వాటిని పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపిన ఎస్‌పి.. సిఐను వారం రోజుల క్రితమే విఆర్‌లో ఉంచారు. అలాగే సిఐపై వచ్చిన ఆరోపణలపై విచారణ చేపట్టి నిజానిజాలను పరిశీలించి సిఐని సస్పెండ్‌ చేస్తూ ఉన్నతాధికారులు గురువారం ఆదేశాలు జారీ చేశారు.

పన్నుల శాఖలో పైసా వసూల్‌!

- ముడుపులు ఇస్తే జీరో బిజినెస్‌కు ఓకే
- పరిశ్రమలు, మిల్లులు, దుకాణాల నుంచి మామూళ్లు
- జిఎస్‌టి ఎగవేతకు సంపూర్ణ సహకారం

కర్ణాటక నుంచి బిల్లులు లేకుండా తీసుకొచ్చిన వస్తువులను అన్‌లోడ్‌ చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-హిందూపురం

వాణిజ్య పన్నుల శాఖ... వసూళ్ల శాఖగా మారిపోయిందన్న ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. సరిహద్దుల్లో ఉన్న తనిఖీ కేంద్రంలో ఎత్తివేయడం, జిఎస్‌టి అమలు వీరికి బాగా కలిసి వచ్చిందన్న వాదనలున్నాయి. హిందూపురం వాణిజ్య పరంగా అభివద్ధి చెందడం, సరిహద్దులో ఉండడంతో వాణిజ్య పన్నుల అధికారుల వసూళ్ల పర్వం కొనసాగిస్తున్నారన్న చర్చ సాగుతుంది. గతంలో ఎసిబి అధికారులకు ఒక అసిస్టెంట్‌ కమిషనర్‌, ఇద్దరు సీనియర్‌ అసిస్టెంట్లు, ఒక అటెండర్‌ మొత్తం నలగురు పట్టుబడమే దీనికి నిదర్శనం. దీంతో పాటు అసిస్టెంట్‌ కమిషనర్‌ భాధ్యతలను స్వీకరించిన అనంతరం పెద్ద ఎత్తున పట్టణంతో పాటు హిందూపురం సర్కిల్‌ పరిధిలో పెద్ద ఎత్తున వసూళ్ల చేపట్టారు. డీలర్లు ఉన్నాతాధికారులకు ఫిర్యాదు చేయడంతో డిప్యూటీ కమిషనర్‌ను విచారణ కోసం అధికారులు ఆదేశించారు. ఆయన సైతం తూతూ మంత్రంగా విచారణ చేసి మూసి వూయాలని చూస్తున్నారు అంటే ఎంత పెద్ద మొత్తంలో అవినీతి జరిగిందో అర్థం చేసుకోవచ్చు

వాణిజ్య పన్నుల శాఖలో కొందరు అధికారులు బంపర్‌ ఆఫర్‌ ఇస్తున్నారు. ముడుపులు ఇస్తే చాలు.. ఎంతైనా జీరో బిజినెస్‌ చేసుకోవచ్చు. హిందూపురం పట్టణంలో కొన్ని రంగాల వ్యాపారులతో వీరు కుమ్మక్కయ్యారనే ఆరోపణలు ఉన్నాయి. వ్యాపారులు వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) ఎగవేసి పన్నుల శాఖ ఆదాయానికి గండి కొడుతున్నారు. ఆ శాఖ హిందూపురం వాణిజ్య కార్యాలయ పరిధిలో అక్రమాలకు అంతులేకుండా పోతోంది. ఇక్కడ కొంత మంది ఎసిటిఒలు చక్రం తిప్పుతున్నారు. వారి చూపంతా జీరో బిజినెస్‌ చేసే వ్యాపారులపైనే ఉంటోంది. కొబ్బరి, చక్కర వ్యాపారులు మొదలుకొని బంగారు దుకాణాల వరకు, పారిశ్రామిక వాడలోని స్టీల్‌ పరిశ్రమ నిర్వహకులు పెద్ద ఎత్తున ముడుపులు ఇస్తున్నారని సమాచారం. హిందూపురం పట్టణంలో ఒక్క ముదిరెడ్డి పల్లిలోనే పట్టు చీరల వ్యాపారం రోజుకు సుమారు రూ. 5కోట్ల వరకు జరుగుతుంది. దీంతో పాటు పట్టణం లోని మెయిన్‌ బజారులో ఉన్న బంగారు దుకాణాలతో పాటు వివిధ బట్టలు ఇతర దుకాణాల్లో సుమారు కోటి రూపాయల వరకు వ్యాపారాలు జరుగుతాయి. వాటితో పట్టణంలో ఇతర ప్రాంతాల్లో ఉండే జనరల్‌ స్టోర్స్‌, ఫర్టిలైజర్‌ షాపులు, బంగారు దుకాణాలు, నూనె వ్యాపారులు, ముక్కడి పేటలో ఉన్న బట్టల దుకాణాలు, తూమకుంట, గోళాపురం పారిశ్రామిక వాడలో ఉన్నా పరిశ్రమలతో పాటు ఇతర వ్యాపార రంగాల నుంచి రోజుకు కోట్లల్లో వ్యాపారాలు జరుగుతున్నాయి. ఇవన్ని జీరో బిజినెస్‌ భారీగా సాగుతోందని ఆరోపణలు ఉన్నాయి.

చీకటి పడితే దిగుమతులే.....

హిందూపురం పట్టణం సరిహద్దులో ఉండడంతో చీకటి పడితే చాలు దిగుమతులు జోరందుకుంటాయి. ప్రతి రోజు కర్ణాటక రాష్ట్ర రాజధాని బెంగళూరు నుంచి కోట్లాది రూపాయాల సరుకులు ఎటువంటి బిల్లులు లేకుండా వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయం పక్కనే అన్‌లోడ్‌ చేస్తుంటారు. దీనిపై పాత్రికేయులు ఆధారాలతో సహ ఫిర్యాదు చేసినప్పటికి వారిపై కనీస చర్యలు తీసుకోదు. ఇతర రాష్ట్రాలకు చెందిన కొంత మంది బెంగళూరు నుంచి కల్తీ ఆహార పదార్థాలను దిగుమతి చేసుకుని, బ్రాండెడ్‌ పేరుతో విక్రయిస్తున్నారు. ఇతర రాష్ట్రలకు చెందిన ఏ దుకాణాదారుడు ఏ ఒక్కరికీ బిల్లులు ఇవ్వరు. ఇలాంటి దుకాణాలు పట్టణంలో వందల్లో ఉన్నాయి. ఒక దుకాణానికి రోజుకు కనీసం ఒక లక్ష రూపాయల వ్యాపారం జరిగిన సుమారు రోజుకు ఒక కోటి రపాయల వరకు జీరో వ్యాపారం జరుగుతుంది. ఇదందా వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయానికి అతి సమీపంలోనే జరుగుతున్నా చర్యలు శూన్యం. జిఎస్‌టి అమలులోకి వస్తే అక్రమాలకు చెక్‌ పడుతుందని ప్రభుత్వం భావించింది. అయితే జిఎస్‌టి అధికారుల పాలిట కల్పవృక్షంగా మారింది. హిందూపురంలో జీరో వ్యాపారం జోరుగా సాగుతున్నా నియంత్రణ కరువైంది. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు దీనిపై నిఘా ఉంచితే అసలు వాస్తవాలు బహిర్గతం అవుతాయని పలువురు పేర్కొంటున్నారు.

జొన్నలు సైతం కల్తీ

- తెల్ల జొన్నలను పచ్చగా మారుస్తున్న వ్యాపారులు
- మార్కెట్‌ యార్డ్‌లో పసుపు పేడ రంగు, కెమికల్‌ కలుపుతున్న వైనం
- ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న వ్యాపారులు

ప్రజాశక్తి - బనగానపల్లె

స్వచ్ఛమైన జొన్నలను సైతంగా కల్తీ చేస్తున్నారు వ్యాపారులు. తెల్ల జొన్నలను తక్కువ ధరకు రైతుల వద్దకు కొని పసుపు పేడ రంగు, కెమికల్‌ నీటితో పచ్చ జొన్నలుగా మార్చి అధిక ధరలకు ప్రజలకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ తతంగమంతా బనగానపల్లె పట్టణంలోని ప్రభుత్వ మార్కెట్‌ యార్డులో జరుగుతున్న మార్కెట్‌ అధికారులు, వ్యవసాయ అధికారులు ఫుడ్‌ ఇన్‌స్పెక్టర్‌ ఏమీ పట్టనట్లు వ్యవహరించడం శోచనీయం.

పచ్చ జొన్నలు తింటే షుగర్‌ తగ్గుతుందని, ఆరోగ్యంగా ఉంటామని ప్రజలు ఎక్కువగా పచ్చజొన్నలను కొనుగోలు చేస్తున్నారు. వ్యాపారులు దీనిని ఆసరాగా చేసుకుని తెల్ల జొన్నలను కెమికల్‌ నీటితో పచ్చగా మారుస్తున్నారు. రైతులు పండించిన పంటలను సైతం వ్యాపారులు కల్తీ చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. జిల్లాలోని ఆయా మండలాల్లో రైతులు పండించిన మహేంద్ర, హైటెక్‌ రకం జొన్నలను వ్యాపారులు క్వింటా రెండు వేల రూపాయల ప్రకారం కొనుగోలు చేస్తున్నారు. రైతుల వద్ద లారీల కొద్ది జొన్నలను కొనుగోలు చేసి వాటిని బనగానపల్లె మార్కెట్‌ యార్డుకు తీసుకొస్తున్నారు. తెల్లజొన్నలను కుప్పలుగా పోస్తున్నారు.

ఆ తర్వాత కూలీలతో డ్రమ్ములో కలిపిన పేడ రంగు, కెమికల్‌ నీటితో జొన్నలను తడిపి పచ్చ రంగు వచ్చేంత వరకు ఆరబెడుతున్నారు. జొన్నలు ఆరిన తర్వాత సంచుల్లో ఎత్తి లారీలతో ఇతర ప్రాంతాలకు తరలించి అధిక రేటుకు అమ్మి వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. పచ్చగా మార్చిన జొన్నలను కర్ణాటక, హైదరాబాద్‌, చెన్నై, బెంగళూరు తదితర పట్టణాలకు తరలించి క్వింటా 3,500 రూపాయలకు విక్రయిస్తున్నారు. పసుపు పేడ రంగులో కెమికల్‌ ఉంటుందని డాక్టర్లు చెబుతున్నారు. పేడ రంగును తాగితే ప్రాణాలు పోతాయని, కడుపులో ఉన్న ఆవయాలన్నీ కాలిపోతాయని హెచ్చరిస్తున్నారు. అయితే అలాంటి పేడ రంగును జొన్నల్లో కలిపి ప్రజల ఆరోగ్యాలతో వ్యాపారులు చెలగాటమాడుతున్నారు. మార్కెట్‌ యార్డులో పట్టపగలు తెల్లజొన్నల్లో పేడ రంగు, కెమికల్‌ కలిపి పచ్చ జొన్నలుగా మారుస్తున్నా అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహ రిస్తున్నారు

17న ప్రాజెక్ట్‌ ఆఫీసుల వద్ద ధర్నాలు

- అంగన్‌వాడీ వర్కర్స్‌ అండ్‌ హెల్పర్స్‌ యూనియన్‌ రాష్ట్ర అధ్యక్షులు జి.బేబీరాణి

ప్రజాశక్తి - కాకినాడ

అంగన్‌వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కారానికి ఈ నెల 17వ తేదీన ప్రాజెక్ట్‌ ఆఫీసుల వద్ద చేపట్టిన ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అంగన్‌వాడీ వర్కర్స్‌ అండ్‌ హెల్పర్స్‌ యూనియన్‌ రాష్ట్ర అధ్యక్షులు జి.బేబీరాణి పిలుపునిచ్చారు. కాకినాడ అర్బన్‌ ఐసిడిఎస్‌ ప్రాజెక్ట్‌ పరిధిలో ఉన్న అంగన్‌వాడీ వర్కర్లకు సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చి 8 నెలల కాలం అవుతున్న నేటికీ అంగన్‌వాడీల సమస్యలను పట్టించుకోలేదని అన్నారు. అంగన్‌వాడీ వర్కర్ల సమస్యలు రోజురోజుకు పెరుగుతూనే ఉన్నాయన్నారు. ఆయా సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు దృష్టి పెట్టాలని కోరారు. సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకే ఈ నెల 17న రాష్ట్రంలోని అన్ని ఐసిడిఎస్‌ ప్రాజెక్టు కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అప్పటికీ ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళనలు ఉదతం చేసేందుకు కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కోశాధికారి మలకా వెంకటరమణ, అంగన్‌వాడీ యూనియన్‌ కాకినాడ ప్రాజెక్ట్‌ కార్యదర్శి జ్యోతి, యూనియన్‌ జిల్లా కోశాధికారి రమణమ్మ, రమ, సరోజ, విజయ, మున్ని తదితరులు పాల్గొన్నారు.

కగార్‌ ఆపరేషన్‌ నిలిపివేయండి

- వామపక్షాలు, హక్కుల సంఘాల డిమాండ్‌

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ(ఎంఎల్‌) న్యూ డెమోక్రసీ అధికార ప్రతినిధి పి ప్రసాద్‌

ఆదివాసీలపై మారణకాండను ఆపడంతో పాటు, ఆపరేషన్‌ కగార్‌ను తక్షణమే నిలిపివేయాలని వామపక్ష పార్టీలు, హక్కుల సంఘాలు డిమాండ్‌ చేశాయి. గురువారం ఉదయం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో మారణకాండపై జరిగిన నిరసన సభ లో ఈ మేరకు తీర్మానం చేశారు. సిపిఐ(ఎంఎల్‌) న్యూ డెమోక్రసీ అధికార ప్రతినిధి పి ప్రసాద్‌ అధ్యక్షతన జరిగిన ఈ సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ మావోయిస్టుల అంశాన్ని రాజకీయ, ఆర్థిక, సామాజిక సమస్యగా చూడాలన్నారు. దీనికి భిన్నంగా శాంతిభద్రతల అంశంగా చూస్తే మరో వందేళ్లకు కూడా ఈ సమస్యకు పరిష్కారం లభించదన్నారు. అదాని, అంబాని వంటి కార్పొరేట్లకు అడవుల్లోని ఖనిజ సంపద అప్పగించే లక్ష్యంతో, ఆపరేషన్‌ కగార్‌ పేరుతో ఆదివాసీలపై, మావోయిస్టులపై కేంద్ర ప్రభుత్వం మారణకాండకు దిగుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వ ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. మాజీ మంత్రి, సంయుక్త కిసాన్‌మోర్చా రాష్ట్ర కన్వీనర్‌ వడ్డే శోభనాదీశ్వరరావు మాట్లాడుతూ కగార్‌ మారణకాండకు అదానీ, అంబాని వంటి కార్పొరేట్లే కారణమని, వారి ఆజ్ఞలను మోడీ ప్రభుత్వం అమలుచేస్తోందన్నారు. విశాల ప్రజాస్వామిక ఉద్యమంతోనే ఈ మారణకాండను నిలువరించగలమని చెప్పారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శ వర్గ సభ్యులు ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ ఆదివాసీలపై మోడీ ప్రభుత్వం సాగిస్తున్న మారణకాండను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. ఉపా పేరుతో ప్రజాతంత్ర శక్తుల అణచివేత, బెయిల్‌ లేకుండా నిర్బంధం వంటి మోడీ ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా జరిగే ఆందోళనలకు సిపిఎం సంఘీభావం తెలుపుతుందన్నారు. ఈ సభలో రైతు నాయకులు డాక్టర్‌ కొల్లా రాజమోహన్‌రావు, ప్రముఖ పాత్రికేయులు డానీ, సిపిఐ (ఎంఎల్‌) లిబరేషన్‌ నాయకులు హరినాద్‌, సిపిఐ ఎంఎల్‌ న్యూ డెమోక్రసి రాష్ట్ర అధికార ప్రతినిధి చిట్టిపాటి వెంకటేశ్వర్లు, ఎంసిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎం. వెంకటరెడ్డి, ఎంసిపిఐ (యు) రాష్ట్ర నాయకులు ఖాదర్‌బాషా, సిపిఐఎంఎల్‌ రెడ్‌ ఫ్లాగ్‌ నాయకులు మరీదు ప్రసాద్‌, సిఎల్‌సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకా చంద్రశేఖర్‌ . ఒపిడిఆర్‌ రాష్ట్ర అధ్యక్షులు హన్యంతరావు, నాయకులు సి.భాస్కరరావు, విరసం రాష్ట్ర నాయకులు రివేరా, మానవహక్కుల సంఘం రాష్ట్ర నాయకులు రోహిత్‌, తెలంగాణ నిర్బంధ వ్యతిరేక వేదిక నాయకులు రవిచంద్ర, సిపిఐ(ఎంఎల్‌) న్యూ డెమోక్రసీ రాష్ట్ర నేత పోలారి తదితరులు ప్రసంగించారు.

మత్స్యకారుల కష్టాలే తండేల్‌కు స్ఫూర్తి

- థాంక్యూ మీట్‌లో నాగచైతన్య

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

శ్రీకాకుళం జిల్లా డి.మత్స్యలేశం మత్స్యకారులు పడిన కష్టాలే తండేల్‌ సినిమా కథకు స్ఫూర్తి అని హీరో నాగచైతన్య అన్నారు. శ్రీకాకుళం నగరంలోని కోడి రామ్మూర్తి స్టేడియంలో తండేల్‌ థాంక్యూ మీట్‌ను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడి మత్స్యకారుల నుంచే ఈ సినిమా కథ పుట్టిందన్నారు. ఈ సినిమా కథ విన్నాక మత్స్యలేశం గ్రామంలో పర్యటించి మత్స్యకారుల జీవనశైలి, చేపల వేట వంటివి నేర్చుకున్నానని, వారు జైల్లో పడ్డ కష్టాలను తెలుసుకున్నానని చెప్పారు. నటి సాయి పల్లవి మాట్లాడుతూ.. తండేల్‌లో నటించడం గొప్ప అనుభూతిని మిగిల్చిందన్నారు. మత్స్యకారుల వాస్తవ కథను తెరకెక్కించడం అంత సులువు కాదన్నారు. తాము అనుకున్నట్లే సినిమా అందరికీ కనెక్ట్‌ అయిందని చెప్పారు. శ్రీకాకుళం రావడం సంతోషంగా ఉందన్నారు. డైరెక్టర్‌ చందూ మొండేటి, నిర్మాత బన్నీ వాసు మాట్లాడుతూ.. ఉత్తరాంధ్ర నేపథ్యంలో తీసిన కథ అన్నివైపులా దద్దరిల్లిపోతోందని చెప్పారు. తండేల్‌ సినిమా పెను సంచలనం సృష్టిస్తోందన్నారు. ఆదరిస్తున్న ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్‌ మాట్లాడుతూ నాగార్జునతో త్వరలో సినిమా చేసేందుకు ప్లాన్‌ చేస్తున్నామని వెల్లడించారు. ఈ సందర్భంగా చిత్రంలోని రెండు పాటలకు నాగ చైతన్య, సాయిపల్లవి స్టెప్పులు వేసి అలరించారు. కార్యక్రమంలో కథా రచయిత కార్తీక్‌, చిత్ర యూనిట్‌ సభ్యులు పాల్గొన్నారు.

బిఇడి సెమిస్టర్‌ ప్రశ్నాపత్రంలో తప్పిదం

ప్రజాశక్తి - ఎచ్చెర్ల (శ్రీకాకుళం జిల్లా)

డాక్టర్‌ బి.ఆర్‌ అంబేద్కర్‌ విశ్వవిద్యాలయంలో గురువారం నిర్వహించిన బిఇడి సెమిస్టర్‌ ప్రశ్నాపత్రంలో మార్కుల విషయంలో తప్పిదం చోటుచేసుకుంది. 40 మార్కులకు గానూ ప్రశ్నాపత్రం ఉండాల్సి ఉండగా, 80 మార్కులకు ఇవ్వడంతో అభ్యర్థులు షాక్‌ అయ్యారు. ఉదయం పది నుంచి 11.30 గంటల వరకు గంటన్నర పరీక్షా సమయం కాగా, 80 మార్కులకు అదే సమయం ఇవ్వడంతో తప్పిదాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. తప్పిదాన్ని గుర్తించిన అధికారులు సరిచేసేందుకు అవకాశం లేకపోవడంతో నిర్దేశిత సమయంలోనే పరీక్షను రాయించారు. ఈ విషయంపై వర్సిటీ పరీక్షల విభాగం డీన్‌ ఎస్‌.ఉదయ్‌ భాస్కర్‌ వివరణ కోరగా, బిఇఎస్‌ చైర్మన్‌ దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు.

సైబర్‌ సేఫ్‌ అనంతపురమే లక్ష్యం

- "సైబర్‌ సురక్ష" ప్రారంభ కార్యక్రమంలో ఎస్పీ పి.జగదీష్‌

ప్రజాశక్తి -అనంతపురం క్రైం

సైబర్‌ సేఫ్‌ అనంతపురమే లక్ష్యంగా పలు అవగాహన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు ఎస్‌పి పి.జగదీష్‌ పేర్కొన్నారు. గురువారం స్థానిక జెఎన్‌టియు ఆడిటోరియంలో "సైబర్‌ సురక్ష" (మన భద్రత-మన బాధ్యత) కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ ఈ నెల 13 నుంచి 26వ తేదీ వరకు సైబర్‌ మోసాలపై పోలీసు శాఖ ఆధ్వర్యంలో వివిధ రూపాల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సైబర్‌ నేరాలు వేగంగా విస్తరిస్తూ ప్రజలను విపత్తులోకి నెట్టేస్తున్నాయన్నారు. మోసపూరిత ఫోన్‌ కాల్స్‌, ఈమెయిల్‌, సోషల్‌ మీడియా, బ్యాంకింగ్‌ డేటా దొంగిలించడం, ఆన్‌లైన్‌ షాపింగ్‌, ఫేక్‌ సైట్లు, సోషల్‌ మీడియాలో భయపెట్టే సందేశాలు పంపడం వంటి మోసాలతో చాలా మందిని వలలో వేసుకుని మోసం చేస్తున్నారన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు పంపే లింక్‌లను తెరవరాదన్నారు. సైబర్‌ మోసాలను నియంత్రించేందుకు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో "సైబర్‌ సురక్ష" (మన భద్రత- మన బాధ్యత) కార్యక్రమాన్ని తీసుకొచ్చామన్నారు. మూడు డిజిటల్‌ వ్యాన్లను జిల్లా వ్యాప్తంగా 15 రోజుల పాటు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. సైబర్‌ మోసగాళ్ళ బారిన పడిన వెంటనే మౌనం వీడి సైబర్‌ క్రైమ్‌ టోల్‌ ఫ్రీ నెంబర్‌ 1930కు సైబర్‌ క్రైమ్‌ పోర్టల్‌ www.cybercrime.gov.in ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జెఎన్‌టియు వైస్‌ ఛాన్సలర్‌ సుదర్శనరావు, రిజిస్ట్రార్‌ కృష్ణయ్య, ప్రిన్సిపల్‌ చెన్నారెడ్డి, ఎస్‌బిఐ రీజినల్‌ మేనేజర్‌ రమేష్‌, లీడ్‌ బ్యాంక్‌ మేనేజర్‌ నరసింగరావు, అనంతపురం అర్బన్‌ డీఎస్పీ వి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విశాఖ 'నారాయణ'లో విద్యార్థి ఆత్మహత్య

- నిరసన తెలుపుతున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకుల అరెస్టు, విడుదల

ప్రజాశక్తి-మధురవాడ (విశాఖపట్నం)

కోన చంద్రవంశీ (ఫైల్‌)

విశాఖపట్నం మధురవాడ సమీపంలోని పరదేశిపాలెంలో ఉన్న నారాయణ కళాశాలలో ఇంటర్‌ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి కోన చంద్రవంశీ (17) బుధవారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఒడిశా రాష్ట్రం భారఘటి జిల్లా బ్రహ్మంటుకూరుకు చెందిన కోన చంద్రవంశీ గత కొద్దిరోజుల క్రితం ఇంటికి వెళ్లి తిరిగి కళాశాలకు వచ్చాడని, చదువులో వెనుకపడడంతో కళాశాల లెక్చరర్లు మందలించడంతో మనస్థాపం చెంది బుధవారం రాత్రి కళాశాల ఐదవ అంతస్తు నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు పిఎం.పాలెం పోలీసు తెలిపారు. విద్యార్థి తల్లి కె.తేజబాటి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని, పోస్టుమార్టం నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని సిఐ బాలకృష్ణ తెలిపారు.

కాలేజీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి : ఎస్‌ఎఫ్‌ఐ

కాలేజీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్‌ చేస్తూ ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు ఆ కాలేజీ వద్ద ధర్నా చేశారు. యాజమాన్యంపై క్రిమినల్‌ కేసు నమోదు చేయాలని డిమాండ్‌ చేశారు. ధర్నా చేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ, సిఐటియు నాయకులను పోలీసులు అరెస్టు చేసి ఆనందపురం పోలీసు స్టేషన్‌కు తరలించారు. సాయంత్రం పూచీకత్తుపై వారిని విడుదల చేశారు. నిరసన తెలుపుతున్న విద్యార్థి నాయకులను అరెస్టు చేయడం దుర్మార్గం అని ఎస్‌ఎఫ్‌ఐ విశాఖ జిల్లా కార్యదర్శి ఎల్‌జె.నాయుడు విమర్శించారు. అందరి ముందు చంద్రవంశీని ఇష్టానుసారంగా తిట్టడంతో ఆత్మహత్య చేసుకున్నాడని విద్యార్థులు చెబుతున్నా పోలీసులు కేసు నమోదుచేయకపోవడాన్ని ఎస్‌ఎఫ్‌ఐ ఖండిస్తోందన్నారు.

దస్తగిరి కేసులో నిందితులకు నోటీసులు ఇవ్వండి

- పోలీసులకు హైకోర్టు ఆదేశం

ప్రజాశక్తి, అమరావతి

మాజీ మంత్రి వైఎస్‌ వివేకానందరెడ్డి హత్య కేసులో అప్రూవర్‌ షేక్‌ దస్తగరి చేసిన ఫిర్యాదు మేరకు నమోదైన కేసులో నిందితులకు బిఎన్‌ఎస్‌ఎస్‌ సెక్షన్‌ 35(3) కింద నోటీసులు జారీ చేసి వారి వివరణ తీసుకోవాలని రిమ్స్‌ పోలీసులను హైకోర్టు ఆదేశించింది. అర్నేష్‌ కుమార్‌ కేసులో సుప్రీం కోర్టు మార్గదర్శకాలను అమలు చేయాలని పోలీసులను ఆదేశించింది. డాక్టర్‌ దేవిరెడ్డి చైతన్యరెడ్డి, జమ్మలమడుగు అప్పటి డిఎస్‌పి ఎన్‌.నాగరాజు, యరగ్రుంట్ల సీఐ ఈశ్వరయ్యలకు నోటీసులు జారీ చేయాలని, వారంతా పోలీసుల దర్యాప్తునకు సహకరించాలని హైకోర్టు పేర్కొంది. అదే విధంగా కౌంటర్‌ దాఖలు చేయాలని దస్తగిరిని ఆదేశిస్తూ నోటీసులు జారీ చేసింది. విచారణను ఈ నెల 18కి వాయిదా వేస్తూ జస్టిస్‌ బీవీఎల్‌ఎన్‌ చక్రవర్తి ఉత్తర్వులు జారీ చేశారు. దస్తగిరి ఫిర్యాదు మేరకు రిమ్స్‌ పోలీసులు పెట్టిన కేసును కొట్టేయాలంటూ ఆ ముగ్గురూ దాఖలు చేసిన పిటిషన్‌ విచారణ సమయంలో ఈ మేరకు ఉత్తర్వులు వెలువడ్డాయి.

విడదల రజని కేసులో పోలీసులకు నోటీసులు

ప్రజాశక్తి, అమరావతి

చిలకలూరిపేట టౌన్‌ పోలీసులు పెట్టిన కేసును కొట్టేయాలంటూ మాజీ మంత్రి విడదల రజని, ఆమె పీఏలు ఎన్‌. జయ ఫణీంద్ర, రామకష్ణ వేసిన పిటిషన్‌లో పోలీసులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. కౌంటర్‌ దాఖలు చేయాలని పోలీసులను ఆదేశించింది. విచారణను ఈనెల 17కి వాయిదా వేస్తూ జస్టిస్‌ కె. శ్రీనివాసరెడ్డి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. చిలకలూరిపేట టీడీపీ సోషల్‌ మీడియా ఇన్‌చార్జి పిల్లి కోటి చేసిన ఫిర్యాదు మేరకు వాళ్లపై పోలీసులు పలు సెక్షన్లతోపాటు ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసు నమోదు చేశారు. కేసు నమోదుకు ముందు పోలీసులు ప్రాథమిక విచారణ చేయలేదని, అందుకే ఎస్‌హెచ్‌ఓ పాలవలస రమేష్‌ను వ్యక్తిగత ప్రతివాదిగా చేయాల్సివచ్చిందని రజని తరుపున న్యాయవాది తెలిపారు.

కాకినాడ సి పోర్టు కేసు

- ఈ నెల 18కి వాయిదా

ప్రజాశక్తి, అమరావతి

కాకినాడ సీ పోర్టు వాటాల బదిలీ వెనుక బాగోతం ఉందంటూ దాఖలైన కేసులో తనకు ముందస్తు బెయిల్‌ మంజూరు చేయలని కోరుతూ వైవీ విక్రాంత్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ ఈ నెల 18కి వాయిదా పడింది. పోలీసుల తరఫున అడ్వొకేట్‌జనరల్‌ వాదిస్తారని అసిస్టెంట్‌ పబ్లిక్‌ ప్రాసిక్యూటర్‌ సాయిరోహిత్‌ చెప్పారు. దీంతో విచారణను వాయిదా వేస్తూ జస్టిస్‌ కె. శ్రీనివాసరెడ్డి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటికే సీఐడీ పలు వాయిదా కోరిందని, వచ్చే వాయిదాలో వాదనలు వినిపించకపోతే తగిన ఉత్తర్వులు జారీ చేస్తామని న్యాయమూర్తి తేల్చి చెప్పారు. కాకినాడ డీప్‌ సీ వాటర్‌ పోర్టు వాటాల బదిలీ వ్యవహారంలో విక్రాంత్‌ రెడ్డి తనను బెదిరించారని కేవీ రావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐడీ కేసు నమోదు చేసింది.

బర్డ్‌ఫ్లూ నియంత్రణ చర్యలను పరిశీలిస్తున్న ప్రొఫెసర్ల బృందం

కోళ్ల ఫారాలను పరిశీలించిన నిపుణులు బృందం

ప్రజాశక్తి - తణుకు రూరల్‌ (పశ్చిమగోదావరి జిల్లా)

బర్డ్‌ ఫ్లూతో మనుషులకు ఎలాంటి హానీ ఉండదని, అందరూ మామూలుగానే మాంసం గుడ్లు తినొచ్చని శ్రీ వెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం మైక్రో బయాలజీ ప్రొఫెసర్‌ డాక్టర్‌ కెవి.సుబ్రహ్మణ్యం తెలిపారు. జిల్లాలో బర్డ్‌ ఫ్లూ నిర్ధారణ అయిన వేల్పూరులోని కోళ్ల ఫారాల్లో చేపట్టిన నియంత్రణా చర్యలను ప్రొఫెసర్ల బృందం గురువారం పరిశీలించింది. చేపట్టిన నియంత్రణ చర్యల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. మొత్తం రెండు కోళ్ల ఫారాల్లో 20 వేల కోళ్లను శాస్త్రీయ పద్ధతిలో సంహరించి ఖననం చేసే కార్యక్రమం చేపట్టారు. ఆపై షెడ్లను కెమికల్స్‌తో క్రిమి రహితం చేస్తామన్నారు. సీజ్‌ చేసిన షెడ్లను మూడు నెలల తర్వాత తెరవడానికి అనుమతి ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్‌ సుధారాణి, డాక్టర్‌ ధూళిపాళ నరేంద్ర, డాక్టర్‌ చైతన్య, తణుకు మండల పశు వైద్యాధికారి కె.శంకరం భావన్నారాయణ పాల్గొన్నారు.

కేశవరెడ్డి స్కూల్‌ సీజ్‌

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం నగర శివారుల్లోని వడియంపేట గ్రామం వద్ద ఉన్న కేశవరెడ్డి స్కూలును విద్యాశాఖ అధికారులు సీజ్‌ చేశారు. కేశవరెడ్డి స్కూల్‌లో జరుగుతున్న అవకతవలను నిరసిస్తూ ఐక్యవిద్యార్థి సంఘాల నేతలు గురువారం సంబంధిత కేశవరెడ్డి స్కూల్‌ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి నేతలు అమర్‌యాదవ్‌, చక్రధర్‌, సతీష్‌చౌదరి మాట్లాడుతూ ముందస్తుగా 9వ తరగతి విద్యార్థులకు 10వ తరగతి పాఠాలు చెప్పడంతోపాటు విద్యాసంస్థలోనే పాఠ్యపుస్తకాలను అమ్ముతున్నారన్నారు. అంతేగాకుండా 9వ తరగతి విద్యార్థులకు పదో తరగతికి వెళ్లాలంటే తక్షణం 50 శాతం ఫీజు చెల్లించాలని తల్లిదండ్రులను పీడిస్తున్నారన్నారు అనంతరం ఆయా విషయాలను ఫోన్‌ ద్వారా ఆర్‌జెడి, డిఇఒకు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన విద్యాశాఖ అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని కేశవరెడ్డి స్కూల్‌ను సీజ్‌ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌ఎస్‌ఎఫ్‌ ఓబుల్‌రెడ్డి, జెఎసి నేతలు రాజేష్‌, విజయ్‌, అభిరామ్‌, నరేష్‌ పార్థు, రమణ, చరణ్‌, తదితర విద్యార్థి నేతలు పాల్గొన్నారు.

స్కాలర్లకు షోకాజ్ నోటీసులపై జామియా విద్యార్థుల ఆందోళన

- 10 మంది అరెస్టు
- భారీగా పోలీసుల మోహరింపు

న్యూఢిల్లీ : ఇద్దరు పిహెచ్‌డి స్కాలర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేయడాన్ని వ్యతిరేకిస్తూ జామియా మిలియా ఇస్లామియా విశ్వవిద్యాలయం విద్యార్థులు ఆందోళన నిర్వహించారు. షోకాజ్ నోటీసులను రద్దు చేయాలని, విద్యార్థులపై 'అణిచివేత చర్యలు' విరమించుకోవాలని డిమాండ్ చేశారు. గురువారం తెల్లవారుజామున 4 గంటలకు వర్సిటీకి చేరుకున్న పోలీసులు విద్యార్థులను చెదరగొట్టి, 10 మంది విద్యార్థులను అరెస్టు చేశారు. క్యాంపస్‌లో భారీగా భద్రతను ఏర్పాటు చేశారు. ఒక కంపెనీ పారామిలటరీ సిబ్బందితోపాటు, వంద మందికి పైగా ఢిల్లీ పోలీసులు మోహరించారు. విద్యార్థులు తమ ఆందోళన కొనసాగిస్తున్నారు. కల్కాజీ పోలీస్ స్టేషన్ వద్ద కూడా విద్యార్థులు బైఠాయించారు. 10 మందిని అరెస్టు చేశామని పోలీసులు చెబుతున్నా.. పోలీసు చర్య తరువాత 20 మంది కనిపించకుండా పోయారని విద్యార్థులు విమర్శిస్తున్నారు. అరెస్టు చేసిన వారి వివరాలను కూడా పోలీసులు వెల్లడించడం లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2019లో పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ) వ్యతిరేక ఆందోళనలను గుర్తు చేస్తూ గతేడాది డిసెంబరు 15న 'జామియా రెసిస్టెన్స్ డే'ను విద్యార్థులు నిర్వహించారు. ఈ కార్య క్రమం నిర్వహణకు బాధ్యులుగా పేర్కొంటూ ఇద్దరు పిహెచ్‌డి స్కాలర్లకు విశ్వవిద్యాలయం పరిపాలన విభాగం అధికారులు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఈ నెల 25న జరిగే క్రమశిక్షణా కమిటీ విచారణకు హాజరు కావాలని, వివరణ ఇవ్వాలని ఆదేశించారు. ఈ షోకాజ్ నోటీసు వ్యతిరేకిస్తూ విద్యార్థులు ఆందోళన నిర్వహించారు. దీంతో అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆందోళన చేస్తున్న విద్యార్థులు విశ్వవిద్యాలయ ఆస్తులను ధ్వంసం చేశారంటూ తప్పుడు ఆరోపణలు చేశారు. అధికారుల ఫిర్యాదుతో క్యాంపస్‌లో ప్రవేశించిన పోలీసులు విద్యార్థులను చెదరగొట్టారు. 10 మందిని అరెస్టు చేశారు.

దరఖాస్తుతోనే డాక్యుమెంట్లు

- సివిల్స్ నూతన రిజిస్ట్రేషన్ విధానంపై కేంద్ర మంత్రి

న్యూఢిల్లీ : ఇక సివిల్ సర్వీసెస్ పరీక్ష దరఖాస్తుకు కేంద్రం కొత్త విధానం తీసుకొచ్చింది. ఈ విధానంలో దరఖాస్తు సమయంలోనే అవసరమైన సమాచారం, తగిన డాక్యుమెంట్లను సమర్పించాల్సి ఉంటుంది. లేకపోతే దరఖాస్తును రద్దుచేస్తారని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ వెల్లడించారు. సివిల్ సర్వీసెస్ పరీక్ష 2025 కోసం రిజిస్ట్రేషన్, ఆన్‌లైన్ అప్లికేషన్ కోసం నూతన మాడ్యూల్‌ను యుపిఎస్‌సి ప్రవేశపెట్టిందని కేంద్ర సిబ్బంది శాఖ సహాయ మంత్రి జితేంద్ర సింగ్ గురువారం రాజ్యసభలో ఒక ప్రశ్నకు లిఖిత పూర్వక సమాధానంలో తెలిపారు. డిటైల్డ్ అప్లికేషన్ ఫారం (డిఎఎఫ్)-1, డిఎఎఫ్-2 స్థానంలో ఈ నూతన మాడ్యూల్‌ను తీసుకొచ్చినట్లు మంత్రి తెలిపారు. దీని ప్రకారం ఆన్‌లైన్ దరఖాస్తు ఫారంతోపాటు దరఖాస్తుదారులు పుట్టినతేదీ, రిజర్వేషన్ కేటగిరి, విద్యార్హతలు వంటి అంశాల్లో అవసరమైన సమాచారాన్ని, సహాయక పత్రాలను సమర్పించడం తప్పనిసరి చేసినట్లు పేర్కొన్నారు.

అంగన్‌వాడీల దేశవ్యాప్త ఆందోళన

- మే మొదటివారంలో సార్వత్రిక సమ్మె
- ఎఐఎఫ్‌ఎడబ్ల్యుహెచ్ జాతీయ కన్వెన్షన్ పిలుపు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

అంగన్‌వాడీ వర్కర్లు, సహాయకుల క్రమబద్ధీకరించాలని దేశవ్యాప్త ఆందోళనకు సిద్ధమయ్యాయి. అందుకోసం దేశవ్యాప్తంగా మూడు కోట్ల సంతకాలను సేకరించనున్నారు. బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు మే మొదటి వారంలో జరిగే సార్వత్రిక సమ్మెకు ప్రచారం చేయనున్నారు. "ఐసిడిఎస్ పిల్లలు, కార్మికులకు చట్టపరమైన హక్కు. దాన్ని మరింత నాణ్యతతో పటిష్టం చేయాలి" అని కన్వెన్షన్ పిలుపు నిచ్చింది. గురువారం నాడిక్కడ తల్కటోరా స్టేడియంలో ఆలిండియా ఫెడరేషన్ ఆఫ్ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ (ఎఐఎఫ్‌ఎడబ్ల్యుహెచ్) అంగన్‌వాడీ వర్కర్లు, సహాయకుల జాతీయ కన్వెన్షన్ జరిగింది. ఈ కన్వెన్షన్‌లో అండమాన్ నికోబార్, ఆంధ్రప్రదేశ్, గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్, హర్యానా, జమ్ముకాశ్మీర్, జార్ఖండ్, కేరళ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, పంజాబ్, రాజస్థాన్, తమిళనాడు, తెలంగాణ, త్రిపుర, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, పశ్చిమ బెంగాల్ తదితర 18 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుండి దాదాపు మూడు వేల మంది అంగన్వాడీ వర్కర్లు, సహాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సిఐటియు ప్రధాన కార్యదర్శి తపన్ సేన్ మాట్లాడుతూ కార్పొరేట్ల దోపిడీ కోసం అన్ని ప్రజాస్వామ్య హక్కులను అణగదొక్కే ప్రభుత్వ నిరంకుశ విధానాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్పొరేట్ కంపెనీలకు స్కీమ్‌లను అప్పగించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. దీనివల్ల ప్రజలతోపాటు స్కీమ్ వర్కర్లకు నష్టం జరుగుతుందని తెలిపారు.

ప్రొఫెసర్ ఉత్సా పట్నాయక్ మాట్లాడుతూ దేశ ఆహార భద్రతను పాలక వర్గాలు ఎలా రాజీ పడ్డాయో వివరించారు. ప్రస్తుతం భారతదేశ తలసరి ఆహార ధాన్యాల లభ్యత బ్రిటిష్ పాలన కంటే తక్కువగా ఉందని వివరించారు. ప్రభుత్వ వాదనలకు విరుద్ధంగా దేశంలో పిల్లల్లో పోషకాహార లోపం, మహిళల్లో రక్తహీనత పెరిగిందని అన్నారు. ఐసిడిఎస్ వంటి పథకాలను బలోపేతం చేయడం చాలా ముఖ్యమని ఆమె అన్నారు.

ఎఐకెఎస్ ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణన్, ఎఐఎడబ్ల్యుయు ప్రధాన కార్యదర్శి బి.వెంకట్, డివైఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి హిమఘ్నరాజ్ భట్టాచార్య, ఐలు జనరల్ సెక్రటరీ అడ్వైజర్ పివి సురేంద్రంత్, రైట్ టు ఫుడ్ క్యాంపెయిన్ నుండి ప్రొఫెసర్ దీపా సిన్హా, పార్లమెంటు సభ్యులు వి శివదాసన్, ఎఎ రహీమ్, జాన్ బ్రిట్టాస్ ప్రసంగించారు. ఎఐఎఫ్‌ఎడబ్ల్యుహెచ్ అధ్యక్షురాలు ఉషారాణి సమావేశానికి అధ్యక్షత వహించారు. ఉపాధ్యక్షురాలు డాక్టర్ వీణా గుప్తా ప్రతినిధులకు స్వాగతం పలికారు. డిమాండ్ల చార్టర్, భవిష్యత్తు కార్యాచరణపై ప్రధాన కార్యదర్శి ఎఆర్ సింధు తీర్మానం చేశారు. ఆయా రాష్ట్రాల నాయకులు కైలాష్ రోహిత్ (గుజరాత్), కె.కె ప్రసన్నకుమారి (కేరళ), చంద్రావతి (ఆంధ్రప్రదేశ్), గీతా దేవి (అండమాన్), ఊర్మిళ రవత్ (హర్యానా), వీణా శర్మ (హిమాచల్‌ప్రదేశ్), హనీఫా (జమ్ముకాశ్మీర్), సత్యభామ సింగ్ (మధ్యప్రదేశ్), సంగీత (మహారాష్ట్ర), అమృత్ పాల్ అకూర్ (పంజాబ్), డైసీ (తమిళనాడు), జయలక్ష్మి (తెలంగాణ), జయ బర్మన్ (త్రిపుర), సల్మా (ఉత్తరప్రదేశ్), చిత్రకళ (ఉత్తరాఖండ్), షీలా మండల్ (పశ్చిమ బెంగాల్) ఈ సమావేశంలో ప్రసంగించారు. సిఐటియు అధ్యక్షురాలు కె హేమలత ఈ సదస్సుకు హాజరయ్యారు.

డిమాండ్లు

- గ్రాట్యుటీపై సుప్రీంకోర్టు ఉత్తర్వులను, క్రమబద్ధీకరణపై గుజరాత్ హైకోర్టు ఉత్తర్వులను తక్షణమే అమలు చేయాలి. క్రమబద్ధీకరణ పెండింగ్‌లో ఉన్న కనీస వేతనాలు సహాయకులకు రూ. 26,000, వర్కర్లకు రూ. 32,000 చెల్లించాలి. 45, 46వ ఐఎల్‌సి సిఫార్సుల ప్రకారం పెన్షన్, ఈఎస్ఐ, పిఎఫ్ మొదలైనవి అందించాలి.
- ఆరేళ్ల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రారంభ బాల్య సంరక్షణ విద్య, .అభివృద్ధి హక్కు (ఈసిసిడి)ని నిర్ధారించడానికి ఒక చట్టాన్ని రూపొందించాలి. ఎన్ఇపిని ఉపసంహరించుకోవాలి. ఇసిసిఇని అధికారిక విద్యా వ్యవస్థకు అనుసంధానించకూడదు.
- ఇసిసిఇ చట్టం ప్రకారం ఐసిడిఎస్ (సాక్షమ్ అంగన్‌వాడీ అండ్ పోషన్ 2.0)ను అంగన్‌వాడీ కమ్ క్రెచ్‌లుగా పటిష్టం చేయడానికి సరైన మౌలిక సదుపాయాలు, అవసరమైన మానవ వనరులతో స్థానిక అవసరాలను తీర్చడానికి తగిన నిధులు కేటాయించాలి.
- ఏ రూపంలోనూ ప్రైవేటీకరణ ఉండకూడదు. సిఎస్ఆర్ పేరుతో ఐసిడిఎస్‌లో కార్పొరేట్ ప్రమేయం ఉండకూడదు. ఐసిడిఎస్‌లో నగదు బదిలీలు ఉండకూడదు. ఐసిడిఎస్‌ను బలహీనపరిచే అన్ని చర్యలను ఉపసంహరించుకోవాలి. లబ్ధిదారులకు ప్రత్యక్ష నగదు బదిలీ, పథకాల డిజిటలైజేషన్ పేరుతో లక్ష్యాలను నిర్దేశించడం, నిఘా, కేంద్రీకృత వంటగదిని ప్రవేశపెట్టడం వంటి ప్రైవేటీకరణ చర్యలు ఆపాలి.
- నాలుగు కార్మిక కోడ్‌లను వెంటనే ఉపసంహరించుకోవాలి.

భవిష్యత్ కార్యాచరణ

- కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు మే మొదటి వారంలో దేశవ్యాప్తంగా సమ్మె, భారీ ప్రచారం.
- అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్లను క్రమబద్ధీకరించడం, ఐసిడిఎస్‌ను పటిష్టం చేయడం వంటి డిమాండ్లపై అంగన్‌వాడీ కార్మికులు, సహాయకుల ఐదు లక్షల సంతకాలతో ఏప్రిల్‌లో రాష్ట్రపతికి వినతి సమర్పించాలి.
- ఎఐఎఫ్‌ఎడబ్ల్యుహెచ్ డిమాండ్ల దినోత్సవం జూలై 10న భారీ సమీకరణ.
- మే నుండి నవంబర్ వరకు డిమాండ్లపై ప్రజల నుండి రెండు కోట్ల సంతకాలను సేకరించాలి. వివిధ ఆందోళనలు, పార్లమెంట్ మార్చ్‌తో ఈ దేశవ్యాప్త ప్రచారం ముగుస్తుంది.

కేరళలో ఆరోగ్య విప్లవం

కార్పొరేట్ల దురాశ, అసమానతలపై విజయం
కేన్సర్‌కు రోబొటిక్ సర్జరీ సహా అత్యాధునిక వైద్యం

2021లో ఇకేరళ అనే కార్యక్రమం ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి పినరయి విజయన్, అప్పటి ఆరోగ్య మంత్రి శైలజా టీచర్

వర్కుక్కడ్‌లో అత్యాధునికంగా నిర్మించిన ఫ్యామిలీ హెల్త్ కేర్ సెంటర్

తిరువనంతపురం : కేరళలో ప్రైవేటు ఆస్పత్రులు వరుసగా మూతపడుతున్నాయని, 2011 నుండి ఇప్పటివరకు 99 ఆస్పత్రులను మూసివేశారని న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 10న తన వార్తా కథనంలో పేర్కొంది. కేరళ ప్రైవేట్ ఆస్పత్రుల సమాఖ్య (కెపిహెచ్ఎ) అందజేసిన డేటాను ఈ సందర్భంగా ఉటంకించింది. వాస్తవానికి ఈ సంఖ్య ఇంకా ఎక్కువే వుండొచ్చునని భావిస్తున్నారు. ఈ సమాచారం వినగానే కేరళలో ప్రైవేటు ఆరోగ్య సంరక్షణ రంగం సంక్షోభంలో వుందని, కుప్పకూలిపోతోందని భావిస్తే పొరపాటుపడినట్టే. ప్రభుత్వ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ మరింత పటిష్టంగా తయారవుతుండడమే అసలు కారణం. రోజురోజుకు బలోపేతమవుతున్న ప్రభుత్వ ఆరోగ్య రంగంతో పోటీపడలేక ప్రైవేటు రంగం కుదేలవుతోంది. అత్యంత తక్కువ వ్యయంతోనే అత్యంత నాణ్యమైన వైద్య సేవలు ప్రభుత్వ ఆస్పత్రుల్లో అందడం, ఎలాంటి దోపిడీ వ్యవస్థ లేకపోవడం, పెట్టుబడిదారీ విధానంలో వుండే మోసపూరిత విధానాలు లేకపోవడం కారణాలుగా వున్నాయి. ఇటీవలి సంవత్సరాల్లో కేరళలో ప్రభుత్వ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ అద్భుతమైన రీతిలో ముందుకు దూసుకుపోతోంది. ప్రాణాధారమైన మందులు, అత్యంత కీలకమైన వైద్య సేవలు, చికిత్సలు మరింతమందికి అందుబాటులోకి వచ్చాయి. ఆక్సిజన్ విషయంలో స్వావలంబన సాధించే దిశగా ముందడుగు పడడం పేర్కొనదగ్గ విజయాల్లో ఒకటిగా వుంది. 2,095.63 మెట్రిక్ టన్నుల ద్రవ్య ఆక్సిజన్ నిల్వ సామర్ధ్యంగా వుంది. దీంతో సకాలంలో, సమర్ధవంతమైన చికిత్స రోగులకు అందుతోంది. కొత్తగా 709 కుటుంబ ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయడం ద్వారా ప్రాధమిక ఆరోగ్య సంరక్షణంలో గణనీయమైన విజయం సాధించింది. మొత్తం గా 885 ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల్లో 709 కేంద్రాలను అభివృద్ధిపరిచారు. కీలకమైన ఆరోగ్య సేవలు అందరికీ అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకున్నారు. మూడున్న రేళ్లలో 25.17లక్షల మంది ప్రజలు లబ్ది పొందారు.

విస్తరించిన ఆరోగ్య సంరక్షణా నెట్‌వర్క్

ఇక మౌలిక వసతులకు వస్తే, ఆరోగ్య సంరక్షణా నెట్‌వర్క్‌ను బాగా విస్తరించింది. 5,415 కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు పనిచేస్తున్నాయి. 380 పట్టణ ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలు వున్నాయి. న్యూరో కేథ్ ల్యాబ్‌తో సమగ్రమైన రీతిలో స్ట్రోక్ యూనిట్‌ను ఏర్పాటు చేయడం ద్వారా తిరువనంత పురంలోని మెడికల్ కాలేజీ దేశంలోనే మొదటి కాలేజీగా గుర్తింపు పొంది జాతీయ బెంచ్‌మార్క్‌ను సృష్టించింది.

ప్రైవేటు ఆస్పత్రులకంటే మెరుగ్గా కేన్సర్ చికిత్స

కేన్సర్ విషయంలో కూడా ప్రైవేటు ఆస్పత్రులతో పోల్చుకుంటే కేరళ ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యం మెరుగైన రీతిలో అందుతోంది. ఆదిలోనే వ్యాధిని గుర్తించేలా చర్యలు తీసుకోవడం, తర్వాత రోగులకు అందే సంరక్షణ వంటి విషయాలపై ప్రభుత్వం బాగా దృష్టి సారించింది. దీనికితోడు రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లా, తాలుకా కేంద్రాల్లో వివిధ కేన్సర్ల నిర్ధారణా కేంద్రాలను నెలకొల్పింది. దేశంలో ప్రభుత్వ రంగంలోనే మొదటిసారిగా, కేన్సర్‌కు రోబొటిక్ సర్జరీని రీజనల్ కేన్సర్ సెంటర్ (ఆర్‌సిసి), మలబార్ కేన్సర్ సెంటర్ (ఎంసిసి)ల్లో ప్రవేశపెట్టారు. కేరళ మౌలిక వసతుల పెట్టుబడుల నిధి నుండి అందిన రూ.562.25కోట్ల నిధులతో ఎంసిసి కేన్సర్ పరిశోధనలో పోస్టు గ్రాడ్యుయేట్ సంస్థగా ఎదిగింది. అరుదైన వ్యాధుల పరిష్కారంపై కూడా ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. తిరువనంతపురం జనరల్ ఆస్పత్రిలో అడ్వాన్స్‌డ్ ఎఐ నిర్దేశిత సాంకేతిక పరిజ్ఞానమైన జి-గెయిటర్‌ను నెలకొల్పడం ద్వారా దేశంలో మొదటి జిల్లాస్థాయి ఆస్పత్రిగా మారింది.

సాధారంగా కార్పొరేట్ ప్రైవేటు ఆస్పత్రుల్లోనే దొరికే ఇటువంటి అత్యాధునికి వైద్య సేవలను సాధారణ ప్రభుత్వ ఆస్పత్రుల్లో కూడా పొందగలగడం ప్రభుత్వం సాధించిన మరో ఘనత. ప్రైవేటు రంగం కుప్పకూలుతోందంటే అదేమీ విచారకరమైన విషయంగా చూడరాదు, దాన్ని ప్రజల విజయంగా భావించాలి. లాభార్జనే ధ్యేయంగా పనిచేసే ప్రైవేటు ఆస్పత్రులు సాధారణంగా సామాన్యులు, సమాజంలో వెనుకబడిన వర్గాల ప్రజల అవసరాల పట్ల చిన్నచూపు చూస్తాయి. ఆరోగ్య సంరక్షణను కూడా ఒక లాభం సంపాదించే వస్తువుగా చూడడమే వారి లోపం. అటువంటి నేపథ్యంలో కేరళలో ప్రభుత్వ ఆరోగ్య సంరక్షణ ఆధిపత్యం వహించే స్థాయికి చేరడమంటే సమాన అవకాశాలు కలిగిన సమాజం దిశగా ఒక అడుగు ముందుకేసినట్లే.

ప్రైవేటు ఆరోగ్య సంరక్షణ రంగం వైఫల్యమంటే ఆ సంస్థల ఆర్థిక అసమర్ధత అని మాత్రమే కాదు, పెట్టుబడిదారీవాదం నైతికంగా, రాజకీయంగా కూడా విఫలమవడం కూడా ఒక లక్షణమే. ప్రభుత్వ రంగాన్ని విస్తరించడం ద్వారా, అందులో పెట్టుబడులు మరింతగా పెట్టడం ద్వారా మరిన్ని మంచి ఫలితాలు రాబట్టవచ్చని కేరళ ప్రభుత్వం నిరూపించింది. కేరళలో ప్రభుత్వ ఆరోగ్య సంరక్షణా రంగం అభివృద్ధి చెందుతూ ముందుకు పరుగులు తీస్తోందంటే అది కార్పొరేట్ల దురాశపై ప్రజలు సాధించిన విజయంగా చూడాలి.

వక్ఫ్ బిల్లు ఏకపక్షం

(మొదటి పేజీ తరువాయి)

లోక్‌సభను మార్చి 10కి వాయిదా వేశారు.

రాజ్యసభలో ప్రతిపక్ష సభ్యుల వాకౌట్

రాజ్యసభ ప్రారంభం కాగానే బిల్లుపై నివేదికను రాజ్యసభ సభ్యుడు మేధా విశ్రామ్ కులకర్ణి సభలో ప్రవేశపెట్టగా, గందరగోళం నెలకొంది. నివేదికపై ప్రతిపక్ష పార్టీల ఎంపిలు నిరసన తెలిపారు. తాము సమర్పించిన అసమ్మతి నోట్‌ను తొలగించారంటూ నిరసనకు దిగారు. సభలో పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సభను చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ 20 నిమిషాల పాటు వాయిదా వేశారు. అనంతరం సభ కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి. ప్రతిపక్షాలు తమ నిరసనను కొనసాగించాయి. ప్రతిపక్షాల నిరసనల మధ్యే ఈ నివేదికకు రాజ్యసభ ఆమోదం తెలిపింది. ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ప్రతిపక్షాలు వాకౌట్ చేశాయి. రాజ్యసభలో జెపిసి నివేదికపై ప్రతిపక్షాల ప్రశ్నలకు కిరణ్ రిజిజు సమాధానం ఇచ్చారు. తన మంత్రిత్వ శాఖ సభ్యులు జెపిసి సమావేశాలకు క్రమం తప్పకుండా హాజరయ్యారని, ప్రతిపక్షాలు నివేదికను చదివి, ఆపై స్పందించాలని ఆయన కోరారు.

తరువాత ఇతర మతాల ఆస్తులను లక్ష్యంగా చేసుకుంటారు : ప్రతిపక్షాల విమర్శ

డిఎంకె ఎంపి, వక్ఫ్ జెపిసి సభ్యుడు మహ్మద్ అబ్దుల్లా మాట్లాడుతూ "విధానాలను సరిగ్గా పాటించలేదు. అన్ని సమావేశాలను హడావిడిగా నిర్వహించి, అన్ని నిబంధనలను తోసిపుచ్చారు. ప్రతిపక్షం నుండి ఒక్క సవరణ కూడా ఆమోదించబడలేదు. మా అసమ్మతి నోట్స్‌లోని భాగాన్ని తొలగించారు. త్వరలో ఇతర మతపరమైన ప్రదేశాల భూములకు వెళతారు" అని అన్నారు. జెఎంఎం ఎంపి మహువా మాంఝీ మాట్లాడుతూ "వక్ఫ్ సవరణ బిల్లుపై జెపిసి నివేదికకు వ్యతిరేకంగా ఇండియా బ్లాక్ వాకౌట్ చేసింది. జెపిసి పక్షపాతంతో వ్యవహరించింది" అని అన్నారు. ఎస్‌పి ఎంపి డింపుల్ యాదవ్ మాట్లాడుతూ ఈ నివేదికకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలన్నీ ఐక్యంగా ఉన్నాయని అన్నారు.

నివేదికను ప్రతిపక్షం అంగీకరించదు : ఖర్గే

వక్ఫ్ బిల్లుపై సభలో ప్రవేశపెట్టిన జెపిసి నివేదికను ప్రతిపక్షం అంగీకరించబోదని రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే అన్నారు. దానిని చర్చ కోసం వెనక్కి పంపాలని ఆయన చైర్మన్‌ను అభ్యర్థించారు. వక్ఫ్ బిల్లుపై ఏ పార్టీ అభిప్రాయాన్నీ పరిగణలోకి తీసుకోలేదని ఖర్గే అన్నారు. సభ్యుల అసమ్మతి నివేదిక లేకుండానే జెపిసి వక్ఫ్ (సవరణ) బిల్లు తుది నివేదికను సమర్పించారని పేర్కొన్నారు. "వక్ఫ్ బోర్డుపై జెపిసి నివేదికలో చాలా మంది సభ్యులు అసమ్మతి తెలిపారు. ఆ నోట్లను తొలగించి మా అభిప్రాయాలను బుల్డోజ్ చేయడం సరైంది కాదు. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధం. మేము ఇలాంటి నకిలీ నివేదికలను ఎప్పటికీ అంగీకరించం" అని ఖర్గే అన్నారు.

అమెరికా వాణిజ్య భాగస్వాములపై 'పరస్పర సుంకాలు'!

- నేడు ఆదేశాలు జారీ చేయనున్న ట్రంప్

వాషింగ్టన్ : అమెరికా వాణిజ్య భాగస్వాములపై పరస్పర సుంకాలను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ శుక్రవారం ప్రకటించనున్నారు. ఈ మేరకు ప్రభుత్వ ఉత్తర్వులపై సంతకాలు చేయనున్నట్లు సోషల్ మీడియా పోస్టులో తెలిపారు. దిగుమతులపై ఇతర దేశాలు వసూలు చేసే ధరలకు అనుగుణంగా అమెరికా టారిఫ్‌ల పెంపు వుంటుందని పేర్కొన్నారు. టారిఫ్‌ల పెంపుతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో పలు మార్పులు చోటు చేసుకునే ప్రమాదముంది. వృద్ధిరేటు తగ్గడం, ద్రవ్యోల్బణం విపరీతంగా పెరగడం వంటి అనేక ముప్పులు పొంచి వున్నాయి. ఇటువంటి టారిఫ్‌లు దేశీయంగా ఉద్యోగాల కల్పనకు సాయపడతాయని ట్రంప్ వ్యాఖ్యానిస్తున్నారు. అమెరికా వినిమయదారులపై పన్ను పెంపు భారం పడుతుందని ఆర్థికవేత్తలు హెచ్చరిస్తున్నారు. ద్రవ్యోల్బణ ఒత్తిళ్లకు ఇది అదనమవుతుందని చెబుతున్నారు. గత కొద్ది వారాలుగా పలు వాణిజ్య భాగస్వామ్య దేశాలపై ట్రంప్ చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో ఆయా దేశాలు కూడా దీటుగా ప్రతిస్పందించాయి. కెనడా, మెక్సికో, చైనా వంటి దేశాల దిగుమతులపై అదనపు సుంకాలు విధించారు. 2018 నుండి ఉక్కు, అల్యూమినియం టారిఫ్‌లపై ఇస్తున్న మినహాయింపులను ట్రంప్ తొలగిస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. కంప్యూటర్ చిప్‌లపై, ఔషధ రంగంపై కూడా కొత్త టారిఫ్‌లు విధించాలని యోచిస్తున్నట్లు తెలిపారు.

తమిళనాడు గవర్నర్ చర్యలకు 'బిజెపి మాస్టర్ల' ప్రోత్సాహం : స్టాలిన్

చెన్నై : తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి చర్యలను ఢిల్లీలోని 'బిజెపి మాస్టర్లు' ప్రోత్సహించడం, రక్షించడం చేస్తున్నారని ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ విమర్శించారు. 'ఉద్దేశపూర్వక ఉల్లంఘన: తమిళనాడు గవర్నర్ ప్రవర్తన' అనే పేరుతో ది హిందూలో ప్రచురితమైన ఎడిటోరియల్‌ను స్టాలిన్ తన ఎక్స్ ఖాతాలో గురువారం పోస్టు చేశారు. దేశంలోని యావత్తు ప్రముఖ వార్తాపత్రికలు, రాజ్యాంగ నిపుణులు పదేపదే చేస్తున్న విమర్శలు నుంచి గవర్నర్ ఆర్ఎన్ రవి ఏమీ నేర్చుకోకపోవడం 'భయంకరమైనది' అని స్టాలిన్ పేర్కొన్నారు. 'బాధ కలిగించే విషయం ఏమిటంటే.. ప్రతిపక్ష పార్టీల పాలిత రాష్ట్రాల్లోని గవర్నర్ల అసహ్యకరమైన, రాజ్యాంగ విరుద్ధమైన చర్యలను సరిదిద్దాల్సిన కేంద్రం ఆయా పార్టీలపై రాజకీయంగా పగ తీర్చుకోవడం కోసం ప్రోత్సహిస్తోంది. బిజెపి పాలనలో భారతదేశ సమాఖ్యవాదం ప్రమాదంలో ఉంది' అని విమర్శించారు. తమిళనాడు గవర్నర్ 'రాజ్యాంగ విరుద్ధ చర్య'ను, దీనికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ 'నీచమైన ఆమోదం'ను హిందూ తన ఎడిటోరియల్‌లో సరిగ్గా ప్రస్తావించిందని స్టాలిన్ తెలిపారు. గవర్నర్ ఏకపక్షంగా అసెంబ్లీని అణగదొక్కడాన్ని ఎడిటోరియల్ తీవ్రమైన పదజాలంతో సంగ్రహంగా వివరించిందని, పదవిలో కొనసాగడానికి రవికి నైతిక అర్హత లేదని పునరుద్ఘాటించిందని స్టాలిన్ తన పోస్టులో వివరించారు.

ఎల్‌ఒసి వద్ద 'కాల్పుల విరమణ' ఉల్లంఘనలేవీ లేవు

- భారత్ ఆర్మీ

శ్రీనగర్ : జమ్ముకాశ్మీర్‌లోని వాస్తవాధీన రేఖ (ఎల్‌ఒసి) వద్ద 'కాల్పుల విరమణ ఒప్పందం' ఉల్లంఘనలేవీ జరగలేదని భారత సైన్యం స్పష్టం చేసింది. భారత్, పాకిస్తాన్ మధ్య కుదిరిన అవగాహన ప్రకారం ఈ ఒప్పందం చెక్కుచెదరకుండా ఉందని పేర్కొంది. ఇటీవల ఎల్‌ఒసి వద్ద జరిగిన వరుస కాల్పుల ఘటనలు, ఐఇడి పేలుడు కారణంగా ఏర్పడిన ఉద్రిక్తతలను నివారించడానికి యాంత్రాంగాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపింది. ఇటీవల కాలంలో ఎల్‌ఒసి వద్ద భారీ ఆయుధాలతో ఎలాంటి కాల్పుల ఘటనలు జరగలేదని ఆర్మీ స్పష్టం చేసింది. ఎల్‌ఒసి వద్ద పరిస్థితి స్థిరంగా ఉందని, నిశిత పరిశీలనలో ఉందని తెలిపింది. ఎల్‌ఒసి వద్ద భారీ స్థాయిలో, అత్యాధునిక ఆయుధాలతో కాల్పుల ఘటనలు చోటు చేసుకున్నాయని, భారీ సంఖ్యలో పాకిస్తాన్ సైనికులు మరణించారని ఇటీవల కొన్ని మీడియా సంస్థల్లో వార్తలు వచ్చిన సమయంలో భారత ఆర్మీ ఇలాంటి ప్రకటన విడుదల చేయడం విశేషం.

జమ్ములో అత్యున్నతస్థాయి భద్రతా సమీక్ష

జమ్ములో గురువారం జమ్మూకాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా నేతృత్వంలో అత్యున్నత స్థాయి భద్రతా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పోలీసులు, సైన్యం, సిఆర్‌పిఎఫ్ అధికారులతో పాటు, ఇతర విభాగాల ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. గత రెండు రోజుల్లో సిన్హా ఇలాంటి సమావేశం నిర్వహించడం ఇది రెండోసారి. బుధవారం శ్రీనగర్‌లో భద్రతా సమీక్షా సమావేశం నిర్వహించారు.

అనుకున్న ప్రకారమే బందీల విడుదల

- ప్రకటించిన హమాస్
- ఒప్పందంలోని ప్రతి అంశమూ అమలు కావాలని స్పష్టీకరణ
- మధ్యవర్తులతో చర్చలు
- గాజాలోకి మొబైల్స్, భారీ పరికరాలపై ఇజ్రాయిల్ అభ్యంతరం

బందీల విడుదల కోసం ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు నివాసం వద్ద బాధిత కుటుంబాల ఆందోళన

గాజా : కాల్పుల విరమణ ఒప్పందంలో ముందుగా అనుకున్న ప్రకారమే బందీల విడుదల జరుగుతుందని హమాస్ ప్రకటించింది. కాల్పుల విరమణ ఒప్పందంలోని నిబంధనలు, షరతుల అమలుపై ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించి, కైరోలో ఈజిప్ట్, ఖతార్ మధ్యవర్తులతో తమ ప్రతినిధి బృందం చర్చలు జరిపినట్లు హమాస్ తెలిపింది. గాజాకు తిరిగి వచ్చిన తమవారికి ఇళ్లు కల్పించడం, అత్యవసరంగా శిబిరాలు (కారవాన్) తెప్పించడం, భారీ పరికరాలు, వైద్య సరఫరాలు, ఇంధనం, ఆహారం, ఇతర సహాయ సదుపాయాలకు సంబంధించిన ప్రతీదీ ఒప్పందంలో పేర్కొన్న విధంగానే అమలు కావడంపై చర్చించామని తెలిపింది. చర్చలు సానుకూల వాతావరణంలోనే సాగాయని, ఇవన్నీ అమలు కావడంలో ఎదురయ్యే అడ్డంకులు, అభ్యంతరాలను తొలగించేందుకు కృషి చేస్తామని మధ్యవర్తులు హామీ ఇచ్చారని తెలిపింది. ఈ మేరకు ఒక ప్రకటన జారీ చేసింది. ఇంతకుముందు నిర్దేశించిన టైమ్ టేబుల్ ప్రకారమే బందీల విడుదలతో సహా అన్నీ జరుగుతాయని పేర్కొంది.

మొబైల్ ఫోన్లు, భారీ యంత్రాల ప్రవేశానికి వీల్లేదు : ఇజ్రాయిల్ హుకుం

గాజాలోకి మొబైల్ ఫోన్లు, లేదా భారీ యంత్రాలు, పరికరాలు ప్రవేశించడానికి వీల్లేదని ఇజ్రాయిల్ ప్రధాని బెంజామిన్ నెతన్యాహు ప్రతినిధి ఒమర్ దోస్త్రి అన్నారు. ఇందుకోసం తమ మధ్య ఎలాంటి సమన్వయం లేదని చెప్పారు. పైగా ఒప్పందం ప్రకారం రాఫా క్రాసింగ్ ద్వారా ఎలాంటి వస్తువులు కూడా గాజాలోకి ప్రవేశించరాదని దోస్త్రి చెప్పారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఈ ప్రకటన నేపథ్యంలోనే హమాస్, కైరోలో మధ్యవర్తులతో చర్చలు జరపాల్సి వచ్చింది. శనివారం విడుదల చేయాల్సిన ముగ్గురు ఇజ్రాయిల్ బందీలను విడిచిపెట్టడంలో ప్రతిష్టంభన నెలకొంటే గాజాలో మళ్లీ దాడులు మొదలవుతాయని ఇజ్రాయిల్ రక్షణ మంత్రి ఇజ్రాయిల్ కట్జ్ కూడా హెచ్చరించారు. ఇజ్రాయిల్ ఆర్థిక మంత్రి బెజలెల్ మాట్లాడుతూ, గాజాను మొత్తంగా ఆక్రమించి అక్కడ బాధ్యత తీసుకుని చర్యలు చేపడతామని తెలిపారు. ట్రంప్ ప్రతిపాదనను ప్రస్తావిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

61,709 మంది మృతి : ప్రభుత్వ మీడియా కార్యాలయం ప్రకటన

గత 16మాసాలుగా జరుగుతున్న దాడుల్లో గాజాలో మరణించిన వారి సంఖ్య 48,239 కాగా, గాయపడిన వారి సంఖ్య 1,11,676గా గాజా ఆరోగ్య శాఖ ధ్రువీకరించింది. ప్రభుత్వ మీడియా కార్యాలయం మృతుల సంఖ్యను సవరించింది. మరణించిన వారి సంఖ్యను 61,709గా పేర్కొంది. శిధిలాల కింద చిక్కుకుపోయి అదృశ్యమైన వారుగా లెక్కిస్తూ వచ్చిన వేలాదిమందిని ఇక మృతులుగా లెక్కగట్టినట్లు మీడియా కార్యాలయం పేర్కొంది. 24 గంటల్లో గాజాలో ముగ్గురు పాలస్తీనియన్లు మరణించగా, 14 మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు.

ఒకరు చనిపోతేనే మరొకరికి..

(మొదటి పేజీ తరువాయి)

చనిపోతేకానీ, కొత్తవారికి బెడ్‌లు కేటాయించలేని దుస్థితి ఏర్పడింది. దీంతో కొందరు ప్రయివేట్ ఆస్పత్రులను ఆశ్రయిస్తుండగా, ఆర్థిక స్థోమత లేని వారు ప్రజాప్రతినిధులను కాళ్లావేళ్లా పడి బతిమిలాడుతున్నారు. ప్రజాశక్తి చేసిన క్షేత్రస్థాయి పరిశీలనలో ఇటువంటి సంఘటనలు ఎన్నో కనిపించాయి.

పెరుగుతున్న బాధితులు

ఉద్దానం ప్రాంతంలో కిడ్నీ వ్యాధి బాధితులు సంఖ్య పెరుగుతూనే ఉంది. 2017 మే నుంచి గతేడాది అక్టోబరు వరకు ఉద్దానం ప్రాంతంలోని 18 పిహెచ్‌సిలు, ఐదు యుపిహెచ్‌సిలు, ఆరు సిహెచ్‌సిల పరిధిలో పరీక్షలు కొనసాగిస్తూనే ఉన్నారు. ఇప్పటివరకు మొత్తం 3,41,207 మందికి పరీక్షలు నిర్వహించారు. వారిలో సికెడితో బాధపడుతున్న వారు 23,086 మందిగా తేలింది. కిడ్నీ వ్యాధిగ్రస్తుల సంఖ్యతో పాటు డయాలసిస్‌కు చేరుకుంటున్న వారి సంఖ్య కూడా పెరుగుతోంది. దీంతో బెడ్‌లు ఖాళీ లేని పరిస్థితి నెలకొంది. టెక్కలి జిల్లా కేంద్రాస్పత్రితో పాటు ఉద్దానం ప్రాంతంలోని అన్ని సిహెచ్‌సిల్లో కలుపుకొని మొత్తం 400 బెడ్లు ఉన్నాయి. డయాలసిస్‌కు చేరుకుంటున్న వారి సంఖ్య క్రమేణా పెరుగుతుండడంతో బెడ్లు సరిపోవడం లేదు. ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లే స్థోమత లేక సిఫార్సుల కోసం ఎమ్మెల్యేలు, మంత్రుల క్యాంపు కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్నారు. మరోవైపు మృత్యువాత పడుతున్న వారి సంఖ్య కూడా క్రమేణా పెరుగుతోంది. సోంపేట సిహెచ్‌సి రికార్డుల ప్రకారం 2023లో 19 మంది డయాలసిస్ రోగులు చేరగా 19 మంది మరణించారు. 2024లో 71 మంది చేరగా 41 మంది మృత్యువాత పడ్డారు. కవిటి సిహెచ్‌సి రికార్డుల ప్రకారం 2023లో 24 మంది చేరగా 21 మంది మృతి చెందారు. 2024లో 32 మంది చేరగా 36 మంది మృత్యువాత పడ్డారు.

పిహెచ్‌సిలకు మందుల కోత

ఉద్దానం కిడ్నీ బాధితులను ఆదుకోవాల్సింది పోయి ఇప్పటివరకు పిహెచ్‌సిలకు సరఫరా చేస్తున్న మందులను కూడా ప్రభుత్వం ఆపేసింది. గత ప్రభుత్వం ఉద్దానం ప్రాంతంలోని డయాలసిస్ యూనిట్లు ఉన్న ఆస్పత్రులతో పాటు అన్ని పిహెచ్‌సిలకు 12 రకాల మందులను సరఫరా చేసేది. బడ్జెట్ లేదనే పేరుతో పిహెచ్‌సిలకు కోత పెట్టి డయాలసిస్ యూనిట్లు ఉన్న ఆసుపత్రులకు మాత్రమే అందిస్తోంది. దీంతో పిహెచ్‌సిలకు రోగులు రావడం మానేశారు. తాజాగా పలాస కిడ్నీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రితో పాటు పలు సిహెచ్‌సిలకు తాజాగా సోడియం బైకార్బొనేట్ 500 ఎంజి మాత్రల సరఫరా నిలిచిపోయింది.

అరకొరగానే శుద్ధ జలాల పంపిణీ

కిడ్నీ వ్యాధులకు తాగు నీరు కూడా ఒక కారణమని రీసెర్చ్‌లో తేలిన తర్వాత గత ప్రభుత్వం ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాల్లోని ఏడు మండలాల పరిధిలో 807 గ్రామాలను నీరందించేందుకు వంశధార రిజర్వాయర్ నుంచి పైపులైన్ల ద్వారా నీరందించాలని నిర్ణయించారు. ఇందుకోసం రూ.770 కోట్ల ఖర్చు చేసి పైపులైన్లు వేశారు. ఇప్పుడు 220 గ్రామాలకే ఇంటింటికీ కుళాయిల ద్వారా నీరిందిస్తున్నారు. డబ్బులు లేకపోవడంతో జల జీవన్ మిషన్ ద్వారా మిగిలిన 507 గ్రామాలకు ఇంటింటికీ శుద్ధ జలాల పంపిణీకి ట్యాప్ కనెక్షన్లు ఇస్తామని అధికారులు చెప్తున్నారు.

పరిశోధకులు, వైద్యులూ లేరు

పలాసలో నిర్మించిన కిడ్నీ సూపర్ స్పెషాలిటీ, రీసెర్చ్ ఆస్పత్రి నామమాత్రపు సేవలకే పరిమితమైంది. రీసెర్చ్ సెంటర్ ప్రారంభం నుంచి ఇప్పటివరకు ఎనిమిది రీసెర్చ్ పోస్టులు ఖాళీగానే ఉన్నాయి. కనీసం ఫార్మాసిస్టులనూ ఇవ్వలేదు. శ్రీకాకుళం జిల్లా కేంద్రం నుంచి ఒక ఫార్మాసిస్టును డెప్యుటేషన్‌పై నియమించారు. ఆస్పత్రికి అన్నిరకాల పోస్టులు కలిపి 200 మందిని గత ప్రభుత్వం కేటాయించగా, అందులో 85 పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

బంధాలు

అమ్మ అమ్మ అమ్మమ్మ
చక్కగ చూసే చిలకమ్మ
నాన్న అమ్మ నాన్నమ్మ
ముద్దుగ చూసే మురిపెమ్మ

అమ్మ అక్క పెద్దమ్మ
తన బిడ్డలానే చూచునమ్మ
నాన్న అక్క అత్తమ్మ
ప్రేమకు తను మరో రూపమమ్మ

అమ్మ నాన్న తాతయ్య
కథలెన్నో విప్పి చెప్పేనయ్యా
అమ్మ అన్న మామయ్య
ఊరంత ఎత్తుకు తిప్పేనయ్యా

నాన్న నాన్న తాతయ్య
తినుబండారాలెన్నో తెచ్చేనయ్యా
నాన్న అన్న పెద్దయ్య
ముద్దుముద్దుగ చూసేనయ్యా

- తిప్పాన హరి రెడ్డి,
విజయవాడ,
94938 32412.



చుక్కలు కలపండి

పిల్లలూ, ఇక్కడ కనిపిస్తున్న అంకెలను వరుసగా చుక్కల వెంబడి కలపండి. ఏ బొమ్మ వచ్చిందో చూడండి.

నేను గీసిన బొమ్మ



- పి.ధనుంజయ్ రాజు,
6వ తరగతి,
ఎ.పి మోడల్ స్కూలు,
వి.పి.రెడ్డి పాలెం, పల్నాడు.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

JEEVANA జీవన the family

సముద్రమంత ప్రేమ కథ ..!

వాళ్ల ప్రేమ కథ సముద్రంలా అల్లకల్లోలాల కన్నీటి కథ. వాళ్ల బతుకు కథ ఎన్నో ఎదురుచూపుల ఉత్కంఠ గాథ. 'బుజ్జితల్లి.. ఓ బుజ్జితల్లి.. నీ కోసం.. ' అంటూ 'తండేల్' చిత్రంలో పాట వస్తున్నప్పుడు ప్రేక్షకులంతా రాజు - బుజ్జితల్లి ప్రేమలోకంలో విహరిస్తారు. ఆ పాటలో రాజు తన ప్రేయసి కబురు కోసం ఎంతో ఎదురుచూస్తాడు. ఒకపక్క అందమైన ప్రేమకథ.. మరోపక్క పరిస్థితులు తీసుకొచ్చిన వేదనతో ఆ జంట పడుతున్న యాతన, సినిమా చూస్తున్న ప్రేక్షకుల గుండెలను బరువెక్కిస్తాయి. సినిమాలో లీనమైన ప్రేక్షకులు ఆ ప్రేమికులు పడుతున్న బాధకి ఎక్కడో ఓ చోట కన్నీరు పెట్టే వుంటారు. పాటలో 'ఉప్పునీటి ముప్పును కూడా గొప్పగ దాటే గట్టోన్నే.. నీ కంటి నీటికి మాత్రం కొట్టుకుపోతానే..' అన్న చరణం వచ్చినప్పుడు ప్రేక్షకుల్లో ఓ యువతి వెక్కివెక్కి ఏడుస్తోంది. పక్కనే ఉన్న వ్యక్తి తనని గట్టిగా పొదువుకొని ఓదార్చుతున్నాడు. ఆ క్షణం.. అతని కళ్లు కూడా వర్షిస్తున్నాయి. వాళ్లు ఇంతలా బాధపడడానికి కారణం ఉంది. ఆ ఇద్దరూ కేవలం సినిమా చూడడానికి వచ్చిన ప్రేమజంట కాదు; 'తండేల్' రియల్ ప్రేమజంట.. రాజు - బుజ్జితల్లి అలియాస్ రామారావు - నూకమ్మ.

శ్రీకాకుళం డి.మత్స్యలేశం గ్రామం పేరు ఇప్పుడు ప్రతి ఒక్కరికీ పరిచయమైపోయింది. ఆ ఊరుని వెతుక్కుంటూ ఎక్కడెక్కడి నుండో వెళు_న్నారు. 'తండేల్' రామారావు ఇల్లు ఎక్కడ? అని అడుగుతూ ఆ ఇంటి దారి పడుతున్నారు. సినిమాలో చూపించిన ప్రేమకథ వారిని అక్కడిదాకా నడిపిస్తోంది. అంతలా ఆ ప్రేమకథలో ఏం ఉంది?

బుజ్జితల్లి.. ప్రతి ఒక్కరి జీవితంలో ఉంటుంది..

రామారావుని తన ప్రేమ కథ గురించి చెప్పమన్నప్పుడు 'బుజ్జితల్లి.. ప్రతి ఒక్కరి జీవితంలో ఉంటుంది. పెళ్లికి ముందు ప్రియురాలిగానే కాదు, పెళ్లి అయ్యాక తనని అమితంగా ప్రేమించే భార్యగా కూడా ఆమె ఉంటుంది' అన్నాడు. ఆ మాటలు అతని పెదవులపై నుంచి వచ్చినవి కాదు.. అతని గుండెలోతుల్లో ఉన్న ప్రేమ ఆ మాటలు పలికించింది. రామారావు నూకమ్మని అంతలా ఇష్టపడ్డాడు. ప్రేమించాడు.

పదో తరగతితో చదువు ఆపేసిన రామారావు, కాలేజీకి వెళ్లి వచ్చే నూకమ్మ కోసం గేటు బయట ఎదురుచూసిన రోజులను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నాడు. 'మా గ్రామం నుంచి తన గ్రామం (కె.మత్స్యలేశం) అర కిలోమీటరు దూరంలో ఉండేది. రోజూ తనని చూసేందుకు వెళ్లేవాడిని. కాలేజీకి వెళితే తను వచ్చేవరకు గేటు బయటే కాపలా కాసేవాడిని. ఆ రోజులు ఇప్పటికీ నాకు బాగా గుర్తు' అంటున్నాడు.

అందరి ప్రేమ కథల్లో కులం, మతం, హోదా అడ్డువస్తే.. రామారావు ప్రేమ కథలో పరిస్థితులు వాళ్లకి ఎదురునిలిచాయి. అయితే 'ఆ పరిస్థితులు అలా రాబట్టే.. మా ప్రేమ ఎంత శక్తివంతమైనదో ఈ ప్రపంచానికి తెలిసింది' అంటున్నాడు రామారావు.

సముద్రం... చాలామందికి ఒక విహారప్రదేశం అయితే సముద్రాన్నే నమ్ముకున్న మత్స్యకార కుటుంబాలకు అది ఓ ఆత్మీయ బంధం. అది ఒక్కోసారి చేదు గుర్తులను మోసుకొస్తుంది. ఇంకోసారి మధుర స్మృతులను నెమరువేస్తుంది. వేట ఆ కుటుంబాల ప్రధాన ఆదాయ వనరు. కానీ ఉన్నచోట వసతుల్లేక, పొరుగు రాష్ట్రంలో బతుకుతెరువు వెతుక్కుంటూ వలసపోయిన మత్స్యకారులు ఎందరో. అలా శ్రీకాకుళం తీరం నుంచి సముద్రం వెంట గుజరాత్ దాకా ఈ గ్రామస్తులు ప్రయాణం చేస్తారు. అక్కడే వేట చేస్తారు. అయితే ఈ ప్రయాణం అంత సులభం కాదు.. దారి పొడుగునా ఆటుపోటులు ఎదుర్కోవాలి. అనుకోని ప్రమాదాలను తట్టుకోవాలి. ఎంతటి వారినైనా కదిలించే కన్నీటికథలు ఆ మత్స్యకార గ్రామాల్లో కనిపిస్తాయి. ఆ ప్రయాణం గురించి బుజ్జితల్లి అలియాస్ నూకమ్మ చెబుతూ ఇప్పుడు కూడా కన్నీళ్లు పెట్టుకుంది.

'వేటకి బయల్దేరిన దగ్గర నుంచి జట్టీకి చేరుకోవడానికి ఇన్ని రోజులు పడుతుందని ముందే అనుకుంటాం. ఆ రోజు వరకు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతుకుతాం. జట్టీకి చేరుకునే వరకు ప్రతి రోజూ దినదిన గండంలా గడుస్తుంది. ఎలా వెళ్లారో? అని ఒకటే ఆతృత ఉంటుంది. ఒక్కోసారి వీళ్లు బయల్దేరిన కొన్ని రోజులకు సముద్రంలో తుపాను అని వార్తలు వస్తాయి. అప్పుడు మేం భయంతో వణికిపోతాం. వేటగాళ్లు క్షేమంగా చేరుకున్నారో లేదో తెలియదు. ఒక్క రోజు ఆలస్యమైనా నిద్రలేని రాత్రుళ్లు గడుపుతాం. ఫోన్లు చేయాలంటే సిగ్నల్స్ పనిచేయవు. రామారావు జట్టీకి చేరుకునే ముందే, సిగ్నల్ రాగానే ఫోను చేసేవాడు. తను ఫోను చేస్తాడని పక్కనే పెట్టుకుని ఉండేదాన్ని. ఫోను ఎప్పుడు మోగుతుందా? అని దానివైపే ఎదురుచూస్తూ కూర్చొనేదాన్ని. రామారావు ఫోను వచ్చిన తరువాతే ఊపిరి తీసుకునేదాన్ని' అని రియల్ బుజ్జితల్లి నూకమ్మ తన ప్రేమ గురించి చెప్పింది.

మాకు జరిగినట్లు ఎవరికీ జరగకూడదు

వేట కోసం వెళ్లిన రామారావు 2018 నవంబరులో గ్రామానికి తిరిగి బయల్దేరాడు. అప్పుడు జరిగిన ఘటనే ఇప్పుడు వీళ్ల ప్రేమకథని సినిమాగా తెరకెక్కించే వరకు తీసుకెళ్లింది. ఆ రోజులను బుజ్జితల్లి గుర్తుచేసుకుంది. 'రెండు రోజుల్లో రామారావు వచ్చేస్తాడని అనుకున్నాను. అప్పుడు నేను ఏడు నెలల గర్భవతిని. డెలివరీకి నా పక్కనే ఉంటానని చెప్పాడు. మా ప్రేమకి గుర్తుగా రామారావుకి నా బిడ్డని బహుమతిగా ఇవ్వాలని కలలు కన్నాను. కానీ ఎప్పటిలా రామారావు రాలేదు. పాకిస్తాన్ జలాల్లోకి అక్రమంగా ప్రవేశించారని చెప్పి, వాళ్లని జైలుకు తీసుకెళ్లారని తెలిసింది. మరుసటి రోజు ఫోను వచ్చేవరకు మాకెవ్వరికీ తెలియదు. రామారావుతో పాటు 22 మంది వాళ్లకి చిక్కారు. అప్పుడు మా గుండెలు ఆగిపోయినంత పనైంది. పాకిస్తాన్ గురించి చిన్నప్పటి నుంచి మేం విన్న కథలు మాకు భయాన్ని కలిగించాయి. మా వాళ్లని చంపేస్తారేమో అని వణికిపోయాం. ఉరి వేసేస్తారో.. కాల్చి పారేస్తారో.. అని గగ్గోలు పెట్టి ఏడ్చాం. మాకు వచ్చిన పరిస్థితి ఏ కుటుంబాలకి రాకూడదు' అంటున్న బుజ్జితల్లి గొంతు ఇప్పుడు కూడా వణికింది.

పాకిస్తాన్ జైల్లో ఎలా గడిపాం అంటే..

పాకిస్తాన్ నేవీ పోలీసులకు చిక్కిన రామారావు బృందం జైల్లోకి వెళ్లాక ఎదుర్కొన్న పరిస్థితుల గురించి రామారావు ఇలా చెప్పాడు : 'పాకిస్తాన్ దేశం గురించి నా చిన్నప్పటి నుండి చాలా విన్నాం. వాళ్లకి చిక్కడిపోయాం, చంపేస్తారేమో అని భయపడ్డాం. వాళ్లు పెట్టిన భోజనం తినడానికి కూడా భయపడేవాళ్లం. అందులో ఏమైనా విషం కలిపారేమోనని సందేహించే వాళ్లం. అయితే 13 నెలలు జైలులో గడిపిన మాకు అలాంటి పరిస్థితి ఎప్పుడూ ఎదురవ్వలేదు. పుల్వామా దాడి జరిగినప్పుడు కూడా పాకిస్తాన్ ఖైదీల నుంచి మాకు హాని కలగకుండా రక్షణ కల్పించారు. అప్పుడు మమ్మల్ని అందరినీ ఒకే గదిలోకి పంపించారు. 'బాంబు వేసి చంపేస్తారా?' అని భయపడ్డాం. కానీ 'అలాంటిదేమీ లేదు. భయపడొద్దు అని జైలు సిబ్బంది చెప్పారు' అని నాటి రోజులను గుర్తు చేసుకున్న రామారావు, పాకిస్తాన్ జైల్లో పెన్నులు తయారు చేసి వచ్చిన సంపాదనతో తోటి వేటగాళ్లకి కావాల్సిన వస్తువులు సమకూర్చినట్లు చెప్పారు. అలాగే అప్పుడు తను పడ్డ మానసిన బాధ గురించి కూడా పంచుకున్నారు. 'నన్ను నమ్ముకుని ఇంటి దగ్గర బుజ్జితల్లి ఉంది. తను ఒట్టిమనిషి కూడా కాదు. పైగా నాతో పాటు వీళ్లందరూ పాకిస్తాన్ వాళ్లకి చిక్కడిపోయారు. ఆ ఇళ్లల్లోని ఆడాళ్లు నా బుజ్జితల్లిని ఏమైనా అంటారా? నన్ను ఏమైనా చెడ్డగా అనుకుంటున్నారా? అని ఒకటే దిగులుగా ఉండేది' అని రామారావు చెబుతున్నప్పుడు తను ఏ పరిస్థితుల్లో ఉన్నా బుజ్జితల్లి చుట్టూనే తన ఆలోచనలు తిరిగాయని అర్థమౌతోంది. ప్రేమ గొప్పదనం అదే!

రామారావు ఇలా ఉంటే బుజ్జితల్లి ప్రేమ ఇంకాస్త గట్టిది. అందుకే పరాయి దేశంలో బందీగా ఉన్న తనని కాపాడుకోవాడానికి ఢిల్లీ దాకా వెళ్లింది. కడుపులో బిడ్డ ఉన్నా, పోరాటం చేసింది. 'ఎక్కడ ఏ రాజకీయ కార్యక్రమం ఉన్నా అక్కడికి వెళ్లిపోయేవాళ్లం. మంత్రులు, ఎమ్మెల్యేలను కలిశాం. మేం చేస్తున్న పోరాటాలు, మా యోగక్షేమాల గురించి పాకిస్తాన్‌లో ఉన్న మా వాళ్లకి ఉత్తరాలు రాసేవాళ్లం. మేం ఎలా ఉన్నా, వాళ్లు భయపడకుండా ఉంటారని అలా చేశాం. నా బిడ్డ పుట్టినప్పుడు రామారావు ఇక్కడ లేడు. బిడ్డ ఫొటో తీసి పంపించాను. నా కోసం తను స్వయంగా తయారుచేసిన పెన్ను పంపించాడు. అది నాకెంతో గొప్ప బహుమతిగా అనిపించింది' అని ఇప్పుడూ ఎంతో మురిపెంగా చెబుతోంది బుజ్జితల్లి.

ఆమె, ఆమెలాంటి ఇతర మహిళలు అలుపెరగకకుండా చేసిన పోరాటం రాష్ట్ర, కేంద్ర రాజకీయ నాయకులను కదిలించి, రామారావుని, మిగతా 21 మందినీ చెర నుంచి విడిపించటానికి దోహదపడింది. రామారావు – నూకమ్మ ప్రేమకథ, బతుకు పోరాట కథ ఇప్పుడు అందరినీ కదిలిస్తోంది. 'తండేల్' సినిమాగా తెరకెక్కి ప్రేమ ఎంత శక్తివంతమైనదో కళ్లకు కడుతోంది.

- జ్యోతిర్మయి

'కన్నప్ప' కోసం ఏడేళ్లుగా శ్రమిస్తున్నాం

మంచు విష్ణు

'కన్నప్ప' సినిమా కోసం ఏడేళ్లుగా పనిచేస్తున్నాం. దాదాపు రూ.140 కోట్ల బడ్జెట్‌తో ఈ సినిమాను తెరకెక్కించాం. నటీనటుల పారితోషికాలతో కలిపి చూస్తే ఈ సినిమా బడ్జెట్ భారీగా పెరగాల్సివుంది. కానీ చాలామంది నటులు డబ్బులు తీసుకోకుండానే నటించారు. మోహన్‌లాల్, ప్రభాస్ ఒక్క రూపాయి కూడా తీసుకోలేదు. వాళ్లిద్దరూ పోషించిన పాత్రలు చాలా కీలకం. నాన్న (మోహన్‌బాబు)పై ఉన్న అభిమానంతో వారు నటించారు. అక్షయ్‌కుమార్ శివుని పాత్రలో చాలా అద్భుతంగా నటించారు' అని కథానాయకుడు మంచు విష్ణు అన్నారు. మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తున్న సినిమా 'కన్నప్ప'. ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఏప్రిల్ 25న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. తాజాగా ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పై విషయాలను ప్రస్తావించారు. అవా ఎంటర్‌టైన్‌మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై డాక్టర్ మంచు మోహన్‌బాబు నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో రుద్రగా ప్రభాస్, పార్వతీదేవిగా కాజల్ నటిస్తున్నారు. శివరాజ్‌కుమార్, ఆర్.శరత్‌కుమార్, బ్రహ్మానందం కీలక పాత్రలు పోషిస్తున్నారు.

నా కూతురి చివరి కోరిక నెరవేరుస్తా..

ఇళయరాజా

ఇళయరాజా కుమార్తె భవతారిణి సింగర్‌గా రాణించారు. తమిళంతో పాటు తెలుగు చిత్రాలకు సైతం ఆమె తన గాత్రం అందించారు. గతేడాదిలో ఆమె క్యాన్సర్‌తో కన్నుమూశారు. ఈ ఏడాది భవతారిణి జయంతి సందర్భంగా ఆమె తండ్రి ఇళయరాజా మాట్లాడుతూ, ఆల్–గర్ల్స్ ఆర్కెస్ట్రా పేరుతో ఈవెంట్‌ను నిర్వహించాలన్నది తన కుమార్తె చివరి కోరిక అని వెల్లడించారు. ఈ సందర్భంగా తాను మరణించే ముందు తనను చివరి కోరిక కోరిందని చెబుతూ, ఇళయరాజా భావోద్వేగానికి గురయ్యారు. ఈ కార్యక్రమానికి ఇళయరాజాతో పాటు ఆయన కుటుంబ సభ్యులు, కుమారుడు కార్తీక్ రాజా, సోదరుడు గంగై అమరెన్, దర్శకుడు వెంకట్ ప్రభు కూడా హాజరయ్యారు. 'బాలికలతో ఒక పెద్ద ఆర్కెస్ట్రాను ప్రారంభించాలనుకుంటున్నానని భవతారిణి నాకు చెప్పింది. అదే ఆమె చివరి కోరిక కూడా. తన పేరుతో ఒక ఆర్కెస్ట్రాను ప్రారంభించబోతున్నా. 15 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న బాలికలు ఈ ఆర్కెస్ట్రాలో భాగమవుతారు. ప్రపంచవ్యాప్తంగా ప్రదర్శన ఇచ్చేలా ప్లాన్ చేస్తున్నాం. సరైన సమయంలో ప్రకటన చేస్తాను. యువతులు ఆర్కెస్ట్రాలో భాగం కావడానికి నమోదు చేసుకుని ఆడిషన్ ఇవ్వవచ్చు. భవతారిణి జయంతి రోజు ఫిబ్రవరి 12న స్మరించుకోవడానికి ఒక ప్రత్యేక సంగీత కార్యక్రమం ప్రతి ఏటా నిర్వహిస్తాం.' అని అన్నారు. క్యాన్సర్‌తో పోరాడిన భవతారిణి జనవరి 25, 2024న 47 ఏళ్ల వయసులో మరణించారు.

14 నుంచి 'ఘంటసాల ..' ప్రదర్శన



చాలా ఏళ్ళ క్రితం రూపుదిద్దుకున్న 'ఘంటసాల ది గ్రేట్' సినిమా రకరకాల కారణాలతో రిలీజ్ వాయిదా పడుతూ వచ్చింది. తాజాగా ఆ చిత్ర విడుదల తేదీని దర్శక నిర్మాత సిహెచ్ రామారావు ప్రకటించారు. ఈ చిత్రం ఒకే రోజున అన్ని కేంద్రాల్లో కాకుండా... ఒక్కో జిల్లాలో ఒక్కో తేదీలో విడుదల కాబోతోంది. ఫిబ్రవరి 14న శ్రీకాకుళం జిల్లాతో ఈ చిత్ర ప్రదర్శన మొదలై... ఆగస్టు 8న తిరుపతితో ముగుస్తుంది. అయితే... తెలంగాణాలోని జిల్లాల్లో ప్రదర్శనల తేదీ వెల్లడించలేదు.

'స్పిరిట్' కోసం నటుల ఎంపిక

ప్రభాస్ కథానాయకుడిగా తెరకెక్కనున్న సినిమా 'స్పిరిట్'. సందీప్‌రెడ్డి వంగా దర్శకుడు. ప్రస్తుతం ప్రీ పొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయి. రెగ్యులర్ షూటింగ్ మార్చి నుంచి ప్రారంభించాలని చిత్ర యూనిట్ ప్రణాళిక రూపొందించింది. నిర్మాణ సంస్థ భద్రకాళి పిక్చర్స్ ఈ సినిమాలో నటించే క్యారెక్టర్ ఆర్టిస్టుల కోసం ఓ ప్రకటన విడుదల చేసింది. వయస్సుతో సంబంధం లేకుండా ఆసక్తి ఉన్న పురుషులు, స్త్రీలు తమ ప్రొఫైల్ పంపించాల్సిందిగా కోరింది. అయితే ఓ చిన్న కండీషన్ కూడా పెట్టింది. గతంలో ఫిలిం లేదా థియేటర్ బ్యాక్‌గ్రౌండ్ ఉన్న వారు మాత్రమే అర్హులని పేర్కొంది. దీనికోసం రెండు ఫొటోలు, రెండు నిముషాల వీడియో రికార్డ్ చేసి ంజూఒతీట్.ఎష్ఞునతీఖుఞ్ఞశ్రీఆజూఒఎష్త్రిబతీవంఎస్త్ర ఎఞుశ్రీ.ఙశీఎకు పంపించాలని కోరారు. ఈ మేరకు కాస్టింగ్ కాల్ అంటూ సోషల్‌మీడియాలో పోస్ట్ షేర్ చేశారు. ప్రభాస్ ప్రస్తుతం ఫౌజీ సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఈ సినిమా పూర్తయిన తర్వాత 'స్పిరిట్' షూటింగ్ ప్రారంభమయ్యే అవకాశం ఉంది.

నేడు పలు సినిమాలు విడుదల



ప్రేమికుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం నాడు తెలుగు సినిమా పరిశ్రమ నుంచి పలు సినిమాలు విడుదల కానున్నాయి. నటుడు బ్రహ్మానందం, ఆయన తనయుడు రాజా గౌతమ్ ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'బ్రహ్మ ఆనందం' విడుదల కానుంది.



రాగిన్‌రాజ్, రాజా గౌతమ్, అంకిత సస్కర్, రోహిత్, ఎస్తర్ నోరోన్హా ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'తల' కూడా శుక్రవారం విడుదల అవుతుంది.. అమ్మ రాజశేఖర్ దర్శకత్వం వహించగా, పి.శ్రీనివాసగౌడ్ నిర్మించారు. విశ్వక్‌సేన్ కథానాయకుడిగా నటించిన 'లైలా'కు రామ్‌నారాయణ్ దర్శకత్వం వహించారు. సాహూ గారపాటి నిర్మించారు. ఆకాంక్షశర్మ కథానాయిక. లియోన్‌జేమ్స్ సంగీతాన్ని అందించారు. ఇది కూడా 14నే విడుదల. కెప్టెన్ అమెరికా : బ్రేవ్ న్యూ వరల్డ్ చిత్రం కూడా విడుదల కానుంది. మార్వెల్ సినిమాటిక్ యూనివర్స్ (ఎంసియు) సిరీస్ ద్వారా వస్తున్న ఆరో భాగం ఇది. నటుడు హారిసన్‌ఫోర్డ్ ఇందులో రెడ్‌హల్క్ పాత్రలో నటిస్తున్నారు.

డబ్ల్యుపిఎల్‌కు వేళాయే..

- గుజరాత్ × బెంగళూరు మ్యాచ్‌తో ప్రారంభం
- ఆశా శోభన, పూజ వస్త్రాకర్ దూరం
- రాత్రి 7.30గం॥ల నుంచి

ముంబయి: 'వుమెన్స్ ప్రిమియర్ లీగ్'(డబ్ల్యుపిఎల్) సంగ్రామం గురువారం నుంచి ప్రారంభం కానుంది. 2025 డబ్ల్యుపిఎల్ సీజన్‌లో ఈసారి ఐదు ఫ్రాంచైజీలు టైటిల్‌కోసం పోటీపడనున్నాయి. మొత్తం 20 గ్రూప్ లీగ్ మ్యాచ్‌లు జరగనున్నాయి. లీగ్ దశలో భాగంగా ఒక్కో జట్టు మిగిలిన నాలుగు జట్లతో రెండేసిసార్లు ముఖాముఖి తలపడనుంది. లీగ్ దశ ముగిసిన తర్వాత టాప్–3లో నిలిచిన జట్లలో టాప్‌లో నిలిచిన జట్టు నేరుగా ఫైనల్‌కు చేరుతుంది. 2, 3 స్థానాల్లో నిలిచి రెండుజట్ల మధ్య ప్లే–ఆఫ్ మ్యాచ్ జరగనుంది. ఆ మ్యాచ్‌లో గెలిచిన జట్టు ఫైనల్‌కు చేరి టైటిల్‌కోసం టాప్‌లో నిలిచిన జట్టుతో పోటీపడనుంది. గ్రూప్ దశ పోటీలు ముగిసిన తర్వాత 3, 4 స్థానాల్లో నిలిచిన రెండు జట్లు టోర్నీ నుంచి నిష్క్రమిస్తాయి. ఫిబ్రవరి 14న గుజరాత్–బెంగళూరు జట్ల మధ్య జరిగే తొలి మ్యాచ్‌తో ప్రారంభమై.. మార్చి 15న జరిగే ఫైనల్‌తో 2025 డబ్ల్యుపిఎల్ సీజన్ పోటీలు ముగియనున్నాయి. ప్రతి మ్యాచ్ రాత్రి 7.30గంటలకు ప్రారంభం కానుంది.

శోభన, పూజ దూరం...

2025 డబ్ల్యుపిఎల్ సీజన్‌కు ఆశా శోభన, పూజ వస్త్రాకర్ దూరమయ్యారు. ఆశా శోభన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు, పూజ వస్త్రాకర్ ముంబయి ఇండియన్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. దీంతో ఆశా శోభన స్థానంలో రైల్వేస్‌కు చెందిన వికెట్ కీపర్, బ్యాటర్ పర్వీన్‌ను రూ.30లక్షల బేస్ ధరకు బెంగళూరు జట్టు కొనుగోలు చేసింది. ఇక డబ్ల్యుపిఎల్ తొలి సీజన్‌లో ఆడిన పరుణికను ముంబయి జట్టు రీప్లేస్ చేసుకుంది. ఆమెను కనీస ధర రూ.10లక్షలకు ముంబయి చేజిక్కించుకుంది. వడోధర, బెంగళూరు, లక్నో, ముంబయి వేదికలుగా ఈసారి డబ్ల్యుపిఎల్ లీగ్ మ్యాచ్‌లు జరగనున్నాయి.

ఫ్రాంచైజీలు, కెప్టెన్లు...

1. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు : స్మృతి మంధాన(భారత్)
2. గుజరాత్ జెయింట్స్ : అష్లే గార్డినర్(ఆస్ట్రేలియా)
3. ఢిల్లీ క్యాపిటల్స్ : మెగ్ లానింగ్(ఆస్ట్రేలియా)
4. యుపి వారియర్స్ : దీప్తి శర్మ(భారత్)
5. ముంబయి ఇండియన్స్ : హర్మన్‌ప్రీత్ కౌర్(భారత్)

మహిళల ప్రిమియర్ లీగ్ షెడ్యూల్...

తేదీ	మ్యాచ్‌లు	వేదిక
ఫిబ్రవరి		
14(శుక్ర)	గుజరాత్ జెయింట్స్ × రాయల్ ఛాలెంజర్స్	వడోధర
15(శని)	ముంబయి ఇండియన్స్ × ఢిల్లీ క్యాపిటల్స్	వడోధర
16(ఆది)	గుజరాత్ జెయింట్స్ × యుపి వారియర్స్	వడోధర
17(సోమ)	ఢిల్లీ క్యాపిటల్స్ × రాయల్ ఛాలెంజర్స్	వడోధర
18(మంగళ)	గుజరాత్ జెయింట్స్ × ముంబయి ఇండియన్స్	వడోధర
19(బుధ)	యుపి వారియర్స్ × ఢిల్లీ క్యాపిటల్స్	వడోధర
21(శుక్ర)	రాయల్ ఛాలెంజర్స్ × ముంబయి ఇండియన్స్	బెంగళూరు
22(శని)	ఢిల్లీ క్యాపిటల్స్ × యుపి వారియర్స్	బెంగళూరు
24(సోమ)	రాయల్ ఛాలెంజర్స్ × యుపి వారియర్స్	బెంగళూరు
25(మంగళ)	ఢిల్లీ క్యాపిటల్స్ × గుజరాత్ జెయింట్స్	బెంగళూరు
26(బుధ)	ముంబయి ఇండియన్స్ × యుపి వారియర్స్	బెంగళూరు
27(గురు)	రాయల్ ఛాలెంజర్స్ × గుజరాత్ జెయింట్స్	బెంగళూరు
28(శుక్ర)	ఢిల్లీ క్యాపిటల్స్ × ముంబయి ఇండియన్స్	బెంగళూరు
మార్చి1(శని)	రాయల్ ఛాలెంజర్స్ × ఢిల్లీ క్యాపిటల్స్	బెంగళూరు
3(సోమ)	ఢిల్లీ వారియర్స్ × గుజరాత్ జెయింట్స్	లక్నో
6(గురు)	యుపి వారియర్స్ × ముంబయి ఇండియన్స్	లక్నో
7(శుక్ర)	గుజరాత్ జెయింట్స్ × ఢిల్లీ క్యాపిటల్స్	లక్నో
8(శని)	ఢిల్లీ వారియర్స్ × రాయల్ ఛాలెంజర్స్	లక్నో
10(సోమ)	ముంబయి ఇండియన్స్ × గుజరాత్ జెయింట్స్	ముంబయి
11(మంగళ)	ముంబయి ఇండియన్స్ × రాయల్ ఛాలెంజర్స్	ముంబయి
13(గురు)	ప్లే–ఆఫ్	ముంబయి
15(శని)	ఫైనల్	ముంబయి

నోట్: రాత్రి 7.30గం॥లకు ప్రారంభం

ఆర్సీబీ కొత్త కెప్టెన్‌గా రజత్ పటీదార్

బెంగుళూరు: రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు(ఆర్సీబీ) జట్టుకు కొత్త కెప్టెన్‌ను నియమించింది. రజత్ పటీదార్‌ను నూతన సారథిగా నియమిస్తూ ఆర్సీబీ కీలక ప్రకటన చేసింది. నూతన కెప్టెన్‌కు ఆ ఫ్రాంచైజీ సీనియర్ ఆటగాడు విరాట్ కోహ్లి ట్విటర్(ఎక్స్)లో శుభాకాంక్షలు తెలిపాడు.

సౌత్‌జోన్ క్రికెట్ చాంపియన్ కర్ణాటక

- అర్జున్ హోయసాల రికార్డు
- బెస్ట్ బౌలర్‌గా అంకిత్ మిశ్రా

ప్రజాశక్తి - మంగళగిరి (గుంటూరు జిల్లా)

గుంటూరు జిల్లా మంగళగిరిలోని ఎసిఎ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో గురువారం జరిగిన ఐఎ అండ్ ఎడి సౌత్ జోన్ టోర్నమెంట్‌లో కర్ణాటక సత్తా చాటింది. ఈ టోర్నీలో అన్ని విభాగాల్లో రాణించి టైటిల్‌ను కైవసం చేసుకుంది. విజయవాడలోని ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ కార్యాలయం నేతృత్వంలో ఇండియన్ ఆడిట్స్ అండ్ అకౌంట్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 10 నుండి 13వ తేదీ వరకు జరిగిన టోర్నీలో కర్ణాటక, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్–తెలంగాణ రాష్ట్రాల జట్ల మధ్య క్రికెట్ పోటీలు పోటాపోటీగా జరిగాయి. కర్ణాటక, కేరళ జట్ల మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో కర్ణాటక జట్టు విజయం సాధించగా, కేరళ జట్టు రన్నర్‌గా నిలిచింది. టోర్నీలో విజేతగా నిలిచిన కర్ణాటక జట్టుకు మాజీ ఎంపి గోకరాజు గంగరాజు ఛాంపియన్ ట్రోఫీని అందజేశారు. టోర్నమెంట్‌లో 9 వికెట్లు తీసి బెస్ట్ బౌలర్‌గా కేరళకు చెందిన అంకిత్ మిశ్రా నిలవగా.. తమిళనాడుకు చెందిన వేదాంత్ భరద్వాజ్ బెస్ట్ బ్యాట్స్‌మెన్‌గా, కర్ణాటక జట్టు కెప్టెన్ జె.సుచిత్ బెస్ట్ ప్లేయర్‌గా నిలిచారు.

మొదటిగా బ్యాటింగ్ చేసిన కర్ణాటక జట్టు నిర్దేశిత 20 ఓవర్లలో 190 పరుగులు చేసింది. కర్ణాటక బ్యాట్స్‌మెన్ అర్జున్ హెుయసాల కేవలం 49 బంతుల్లో 10 ఫోర్లు, 5 సిక్స్‌లు కొట్టి 99 పరుగులు చేసి అందరినీ ఆకట్టుకున్నారు. శరత్ 12 బంతుల్లో 31 పరుగులు వేగంగా చేసి జట్టు స్కోర్ పెరిగేందుకు కృషి చేశారు. కేరళ బౌలర్లలో అంకిత్ మిశ్రా 3 వికెట్లు, ఎస్. మిథున్ 4 ఓవర్లలో 35 పరుగులు ఇచ్చి 2 వికెట్లు పడగొట్టారు. 191 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన కేరళ జట్టు నిర్దేశిత 20 ఓవర్లలో 162 పరుగులు చేసి 10 వికెట్లు కోల్పోయింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ (ఎ అండ్ ఇ) శాంతి ప్రియ తదితరులు పాల్గొన్నారు.

విజేతగా నిలిచిన కర్ణాటక టీం సభ్యులతో గంగరాజు, ఇతర సభ్యులు

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68